నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
1
వరంగల్
బుధవారం | జనవరి 29, 2025 | www.navatelangana.com



సీపీఐ (ఎం) రాష్ట్ర మహాసభలు విజయవంతం

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి సీహెచ్.రంగయ్య

నవతెలంగాణ-వరంగల్

భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్ట్ తెలంగాణ రాష్ట్ర మహాసభలు జనవరి 25 నుండి 28 వరకు సంగారెడ్డి జిల్లాలో అత్యంత విజయ వంతంగా జరిగాయి. ఈ రాష్ట్ర మహాసభలకు వరంగల్ జిల్లా నుండి హాజరైన ప్రతినిధి బృందం జిల్లా కార్యదర్శి సీహెచ్.రంగయ్య మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర మహాసభలలో రాష్ట్ర కమిటీ అత్యంత ముఖ్యమైన నిర్ణయాలు చేసిందన్నారు. మొత్తం పార్టీ శ్రేణులు కేంద్ర ప్రభుత్వం తీసుకొస్తున్న సరళీకృత నూతన ఆర్థిక విధానాలపై, మతోన్మాదంపై అలాగే సామాజిక న్యాయం కోసం, కార్పొరేట్ శక్తులపై పెద్ద ఎత్తున పోరాటాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఈ ప్రతినిధి బృందంలో వరంగల్ జిల్లా కమిటీ సభ్యులు నళిగంటి రత్నమాల, సింగారపు బాబు, స్వామి, ఆరూరి కుమార్, మహమ్మద్ బషీర్, ఎం.శారద, ఈసం పెళ్లి బాబు, కుమారస్వామి, సమ్మయ్య, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు. ఈతెలంగాణ రాష్ట్ర మహాసభలలో నూతన రాష్ట్ర కార్యదర్శిగా కామ్రేడ్ జాన్‌వెస్లీ ఎన్నికయ్యారు. వారికి వరంగల్ జిల్లా కమిటీ వైపు నుంచి శుభాకాంక్షలు తెలిపారు.

'పెద్ది' పదేండ్ల అధికారంలో ఎన్ని ఇండ్లు ఇచ్చావు..?

- అసత్య ప్రచారాలు మానుకోవాలి
- టీపీసీసీ సభ్యులు రామానంద్

నవతెలంగాణ-నర్సంపేట



పదేండ్ల బీఆర్ఎస్ పాలనలో ఎంత మందికి ఇండ్లు ఇచ్చావో చెప్పాలని టీపీసీసీ సభ్యులు పెండెం రామానంద్ అన్నారు. మంగళవారం విలేకరులతో మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వంలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇస్తామని చెప్పి మోసగించారన్నారు. నాటి కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడు మాత్రమే ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసింది మరిచిపోవద్దన్నారు. తిరిగి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వంలో ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సహకారంతో ఇండ్ల నిర్మాణాలకు పట్టాలు అందిస్తున్నామని తెలిపారు. మొదటి ప్రాధన్యతగా స్థలాలు ఉన్న వారికి ఇండ్లు మంజూరు చేస్తున్నామన్నారు. గతంలో నీవు ఇచ్చిన హామలు ఎంత వరకు నెరవేర్చావో చెప్పాలన్నారు. గిర్నిబావి నుంచి నర్సంపేట వరకు ఇండస్ట్రీయల్ కారిడార్ తీసుకొస్తానని వ్యాపారులతో పాలాభిషేకం చేసుకొని సంబురపడ్డావని, మిర్చి పరిశోధన కేంద్రం తీసుకొస్తున్నానని, ఇరిగేషన్ సర్క్యూట్ చేస్తానని అనేక హామీలు ఇచ్చి ఏఒక్కటి అమలు చేసిందిలేదని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై, ఎమ్మెల్యేపై అవాకులు, చెవాకులు మాట్లాడితే సహించేది లేదని హెచ్చరించారు. నియోజకవర్గ అభివృద్ధికి ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి కృషి చేస్తున్నారని తెలిపారు. కిందటి బీఆర్ఎస్ ప్రభుత్వ తప్పిదాల వల్ల ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కోవడాన్ని మరిచిపోవద్దన్నారు. ఇప్పటికైనా తప్పుడు మాటలు మానుకోకపోతే ప్రజల చేతిలో గుణపాఠం తప్పదని హితవు పలికారు.

బాలికల సాధికారితే దేశాభివృద్ధికి పునాది

నవతెలంగాణ-నర్సంపేట



బాలికల సాధికారితే దేశాభివృద్ధికి పునాది అని జిల్లా మహిళా శిశుసంక్షేమ శాఖ జెండర్ స్పెషలిస్టు రమాదేవి అన్నారు. మంగళవారం మండలంలోని గురిజాల గ్రామంలోని జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలో బేటి బచావో, బేటి బడావో పథకం అవగాహన కార్యక్రమం ప్రధానోపాధ్యాయురాలు పీఆర్.పీత అధ్యక్షతన నిర్వహించారు. ఈసందర్భంగా రమాదేవి మాట్లాడుతూ ఆడపిల్లలు పట్టుదలతో చదివితే సాధించలేనిది లేదన్నారు. చదువు జీవితానికి వెలుగు నిస్తుందనని, చదువు ద్వారా సమాన అవకాశాలు అందిపుచ్చుకోవచ్చున్నారు. మొబైల్ ఫోన్‌లు, సోషల్ మీడియా దుష్ప్రభావాలకు లోనుకాకుండా లౌకిక పరిజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని సూచించారు. సమాజంలో ఎదురయ్యే సమస్యలను పరిష్కరించుకోవడానికి ఆత్మస్థైర్యాన్ని ప్రదర్శించాలన్నారు. బాల్య వివాహాల నేషేద చట్టం, బాలల అక్రమ రవాణా, ఆడపిల్లల హక్కులపై అవగాహన కల్పించారు. తగు సహాయానికై హెల్ప్‌లైన్ నెంబర్‌లు 100, 1098, 181,112,14567, 155326, 193 లకు కాల్ చేయాలన్నారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు ఈ.చంద్రశేఖర్, ఏ.చంద్రకళ, ఎం.నాగరాణి, ఎండీ.రాయబోస్, వి.రవికుమార్, బీ.రవీందర్, బి.రమేష్, ఎం.రాజేష్, సీహెచ్.సంతోష్, డి.రమేష్ తదితతర విద్యార్థులు పాల్గొన్నారు.

సామాజిక బాధ్యతతో పనిచేయడం అభినందనీయం

- మాజీ ఎంపీపీ కందగట్ల కళావతి

నవతెలంగాణ-సంగెం



సామాజిక బాధ్యతతో స్వచ్ఛంద సంస్థలు మహిళలను మేల్కొల్పడం అభినందనీయమని మాజీ ఎంపీపీ కందగట్ల కళావతి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని పద్మశాలి భవన్‌లో సర్వోదయ యూత్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో కమ్యూనిటీ ఆధారిత సంఘాల నాయకులకు లింగాధారిత హింస నివారణ, పరిష్కారాలపై శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై ఆమె మాట్లాడుతూ సామాజిక చైతన్యంలో ముఖ్య పాత్ర వహిస్తూ, గ్రామంలోని సమస్యలను పరిష్కరిస్తూ, అభివృద్ధికి సహకరిస్తూ, మహిళా సమస్యలను, కుటుంబ సమస్యలను గుర్తించి నివారించాలన్నారు. మహిళలు కుటుంబ అభివృద్ధిలోనే కాకుండా సమాజంలో గౌరవస్థితి లో ఉన్నారన్నారు. అలాగే మహిళ పైన, ఆడపిల్లలు పైన జరుగుతున్న దాడులు, హింసను ప్రతి ఒక్కరు వ్యతిరేకించాలని, ప్రశ్నించాలని, ప్రతిఘటించాలన్నారు. గ్రామాలలో కుటుంబ హింసకు కారణాలను, సహకరించే వ్యవస్థలను అందరికి తెలియజేయాలన్నారు. సంస్థ సమస్యలలో ఉన్న మహిళలకు వృత్తి నైపుణ్య కార్యక్రమాలు, అవసరమైన కుటుంబాలకు కౌన్సిలింగ్, హక్కులు కల్పించడానికి న్యాయ సహాయం, అందిస్తున్నారన్నారు. ట్రైనింగ్ కో-ఆర్డినేటర్ ఇందిర మాట్లాడుతూ మహిళా సమస్యలపై అందరు మాట్లాడాలని, పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. మహిళలకు సహకారం అందించి, రక్షణ కల్పించే వ్యవస్థల సమన్వయంతో సమస్యలతో, హింసకు గురైన మహిళలకు గ్రామస్థాయి మహిళా సహాయత కమిటీలు అండగా నిలబడాలని కోరారు. ఈకార్యక్రమంలో మండలం కమ్యూనిటీ లీడర్స్, సంస్థ క్లస్టర్ కో-ఆర్డినేటర్ వనిత, ఉమాదేవి, రాధిక, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

ఇందిరమ్మకాలనీ అభివృద్ధికి నిధులు మంజూరు

నవతెలంగాణ-కాశిబుగ్గ

14వ డివిజన్ పరిధిలోని ఇందిరమ్మ కాలనీ-1 అభివృద్ధికి వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు రూ.50లక్షల నిధులు కేటాయించేందుకు హామీ ఇచ్చినట్లు కాంగ్రెస్ పార్టీ 14వ డివిజన్ అధ్యక్షుడు సయ్యద్ ఇంతియాజ్ తెలిపారు. మంగళవారం ఇందిరమ్మ కాలనీలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఇంతియాజ్ మాట్లాడుతూ కాలనీలోని ట్రాన్స్‌ఫార్మర్ తరచూ పాడైపోతున్న విషయాన్ని ఎమ్మెల్యే నాగరాజు దృష్టికి తీసుకెళ్లగా దానికి శాశ్వత పరిష్కారం చూపిస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చినట్లు తెలిపారు. అదేవిధంగా ఇందిరమ్మ కాలనీ లోని సీసీ రోడ్లు, డ్రైనేజీ నిర్మాణానికి రూ. 50లక్షల నిధులతో అభివృద్ధి పనులు ప్రారంభిస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో కాలనీ అభివృద్ధి కమిటీ అధ్యక్ష కార్యదర్శులు కాశెట్టి కమలాకర్, బండ్ల సురేందర్ నాయకులు పైసా మహేష్, మచ్చర్ల స్టాలిన్, వరంగల్ బాషా స్థానికులు ఏకామ్రాచారి, తిరుపతి, దస్రు నాయక్, కుమారస్వామి, మొగిలి, సందీప్, సుధాకర్, రమేష్, వెంకటేష్, రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి పోలీస్ టోర్నమెంట్ క్రీడాకారులకు జెర్సీలు అందజేత

నవతెలంగాణ-నర్సంపేట



కరీంనగర్‌లో నిర్వహిస్తున్న రాష్ట్ర స్థాయి పోలీస్ టోర్నమెంట్‌లో పాల్గొంటున్న క్రీడాకారులకు జెర్సీలు అందజేశారు. వరంగల్ జిల్లా ఫుట్ బాల్ పోలీసు టీంకు వరంగల్ జిల్లా కబడ్డీ అసోసియేషన్ చైర్మన్, వాకర్స్ ఇంటర్నేషనల్ 303 గవర్నర్, డాక్టర్ పుల్లూరి శ్రీనివాస్ గౌడ్ అందజేశారు. రాష్ట్ర స్థాయి పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనపరిచి వరంగల్ జిల్లా జట్టు ప్రథమ స్థానంలో గెలవాలని శ్రీనివాస్ ఆకాంక్ష వ్యక్తం చేశారు. ఈసందర్భంగా వాకర్స్ ఇంటర్నేషనల్ ఏపీపీ తడక కుమారస్వామి, ఎంజీఎఫ్ అధ్యక్షులు బాల్నె శరత్‌బాబు, ప్రధాన కార్యదర్శి బూర రాంచందర్, సహాయ కార్యదర్శి శోభలు పాల్గొన్నారు.

వరంగల్‌ను రెండో రాజధానిగా అభివృద్ధి చేసేందుకు వడివడిగా అడుగులు

- రాష్ట్ర దేవాదాయ, అటవీ పర్యావరణ శాఖామంత్రి కొండా సురేఖ
- రూ.1.50 కోట్లతో అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు

నవతెలంగాణ-వరంగల్



రాష్ట్రంలో హైదరాబాద్ తరువాత అంతటి ప్రాధాన్యం ఉన్న వరంగల్‌ను రెండో రాజధానిగా అభివృద్ధి చేసేందుకు సీఎం రేవంత్ రెడ్డి సారధ్యంలో రాష్ట్ర ప్రభుత్వం వడివడిగా అడుగులు వేస్తోందని రాష్ట్ర దేవాదాయ అటవీ పర్యావరణ శాఖామంత్రి కొండా సురేఖ తెలిపారు. మంగళవారం వరంగల్ తూర్పు నియోజక వర్గ బల్దియా పరిధిలోని 12, 21, 24, 32, 41 వ డివిజన్లలో రూ.కోటి 50 లక్షల తో బల్దియా సాధారణ నిధులతో సీసీరోడ్ లు డ్రైనేజీ, కమ్యూనిటీ హల్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. నగర మేయర్ గుండు సుధారాణి, జిడబ్ల్యూఎంసీ కమిషనర్ డాక్టర్ అశ్విని వాకడే, అదనపు కలెక్టర్ సంధ్యారాణి కార్పొరేటర్లు కావేటి కవిత, ముహమ్మద్ పురాన్, పోశాల పద్మ, పల్లం పద్మ, రామా తేజేశ్వీశిరీష్, ఆర్డీఓ సత్యపాల్‌రెడ్డి, బల్దియా ఈఈ శ్రీనివాస్, తహసీల్దార్ ఇక్బాల్, డీఈరాజ్ కుమార్, ఏఈ హరికుమార్ స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు. ఈసంద ర్భంగా మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూఐదు సంవత్సరాల్లో తెలంగాణ రూపురేఖలు మార్చే విధంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలో ప్రణాళికలు రూపొందించి ముందుకు వెళుతున్నట్లు తెలిపారు. ముఖ్యంగా వరంగల్‌ను రెండో రాజధానిగా అభివృద్ధి చేసేందుకు ఇటీవల సీఎం రేవంత్ రెడ్డి నిధుల వరద కురిపించారని మంత్రి కొండ సురేఖ తెలిపారు. ఒక వైపు మామునూరు విమానాశ్రయం ఏర్పాటుకు యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకోవడంతో పాటు మరోవైపు ప్రజల చిరకాల స్వప్నమైన భూగర్భ, మురుగు కాలువల వ్యవస్థను సహకారం చేసేందుకు సర్వే చేయడం జరుగుతుందన్నారు. అర్హులైన నిరుపేదలకు దశలవారీగా సంక్షేమ కార్యక్రమాలను అందిస్తామని ఈ సందర్భంగా మంత్రి తెలిపారు. అనంతరం శాకరాశి కుంట నుండి కీర్తి బార్ వరకు గల నాలాను పరిశీలించి నాలకు ఆనుకొని ఉన్న స్థలం ఆక్రమణకు గురికాకుండా ఇరిగేషన్, రెవెన్యూ అధికారులు వెంటనే సర్వే నిర్వహించాలని, బల్దియా అధికారులను, నాలను శుభ్రం చేయాలని మంత్రి ఆదేశించారు.

సీఎం రేవంత్‌రెడ్డిని కలిసిన ఎమ్మెల్యేల బృందం



- జిల్లా అభివృద్ధిపై చర్చించిన ఎమ్మెల్యేలు..

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి:

వరంగల్ జిల్లా అభివృద్ధిపై హైదరాబాద్‌లో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి, ఎమ్మెల్యేలు రేవూరి ప్రకాష్‌రెడ్డి, గండ్ర సత్యనారాయణరావు, కేఆర్ నాగరాజు, విప్ రాంచంద్రు నాయక్, మామిడాల యశస్వినీరెడ్డి, పీసీసీ ఉపాధ్యక్షులు దొమ్మాటి సాంబయ్యలు కలిసి జిల్లా అభివృద్ధి పై చర్చించారు. వరంగల్ నగరంలో నిర్మాణంలో ఉన్న సూపర్ స్పెషాలిటీ హాస్పటల్ పనులను వేగవంతం చేసి వీలైనంత తొందరలో హాస్పిటల్‌ను ప్రారంభించి జిల్లా ప్రజలకు మెరుగైన వైద్యసేవలను అందుబాటులోకి తీసుకురావాలని విజ్ఞప్తి చేశారు. అలాగే రాంపూర్, మడికొండ గ్రామాల మధ్యలో ఉన్న డంపింగ్ యార్డ్ ద్వారా గాలి, తాగునీరు కలుషితం అవుతుందని విపరీతమైన పొగ ద్వారా చుట్టుపక్కల గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, కావున తక్షణమే డంపింగ్ యార్డ్‌ను అక్కడినుండి తరలించాలని కోరారు. గ్రేటర్ వరంగల్ నగరానికి మంజూరైన అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులకు సంబంధించి డీపీఆర్ తయారుచేసి త్వరితగతిన పనులు చేపట్టే విధంగా అధికారులకు ఆదేశాలు ఇవ్వాలని అభ్యర్థించారు. వరంగల్ ఔటర్ రింగ్‌రోడ్ కు సంబంధించిన ఎస్టిమేషన్స్ తొందరగా తయారుచేసి పనులు ప్రారంభించాలని కోరారు. వీటన్నింటిపై సానుకూలంగా స్పందించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంబంధిత అధికారులకు ఫోన్ చేసి స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు. అలాగే జనవరి 31 నాడు సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ పనులపై సమీక్ష సమావేశం నిర్వహించడానికి నిర్ణయం తీసుకున్నారు. అడిగిన వెంటనే వరంగల్ అభివృద్ధిపై సానుకూలంగా స్పందించి సంబంధిత అధికారులకు ఆదేశాలు ఇచ్చిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికిజిల్లా ఎమ్మెల్యేలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం స్టేషన్‌ఘన్‌పూర్ గ్రామ పంచాయితీని మున్సిపాలిటీగా ప్రకటించినందుకు అభినందనలు తెలుపుతూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని ఎమ్మెల్యే కడియం శ్రీహరి పుష్ప గుచ్ఛం అందజేసి శాలువాతో సత్కరించారు.



ఇచ్చిన హామీ మేరకు పెన్షన్లు పెంచి అందించాలి..

- ప్లకార్డులతో నిరసనలు
- మద్దతు తెలిపిన మాజీ ఎంపీపీ ప్రకాష్ రావు

నవతెలంగాణ-ఖానాపురం

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే లబ్ధిదారులకు పెన్షన్లు పెంచి అందిస్తామన్న ప్రభుత్వం, అధికారంలోకి వచ్చి 13 నెలలు గడుస్తున్నా పెన్షన్ లబ్ధిదారులకు పెంచిన పెన్షన్లు ఇవ్వడంలేదని పెన్షన్ దారులు మంగళవారం మండల కేంద్రంలో ప్లకార్డులతో నిరసనలు చేపట్టారు. వారికి మాజీ ఎంపీపీ వేములపల్లి ప్రకాష్ రావు మద్దతు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ.. గెలుపే ధ్యేయంగా ఓట్ల కోసం బూటకపు హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం పెన్షన్ దారులను విస్మరించిందని మండిపడ్డారు. అధికారంలోకి రాగానే ఉన్న పెన్షన్ లను పెంచి ఇస్తామని, హామీ ఇచ్చిన ప్రభుత్వం హామీని పక్కకు పెట్టి గత పెన్షన్ విధానాన్ని సర్దుబాటు చేస్తుందని వాపోయారు. జీవనశైలిలో నిత్యావసర సరుకుల ధరలు భారీగా పెరగడంతో వికలాంగులు, ఇచ్చిన హామీని వెంటనే నిలబెట్టుకొని ప్రభుత్వం పెన్షన్ లబ్ధిదారులకు అండగా ఉండాలని ప్రభుత్వాన్ని నిరసనకారుల తరపున కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు రాగం సతీష్, గంగాపురం రాజు, వడ్డే రాజశేఖర్, బరిగెల వీరన్న, కడుదూరి ఐలయ్య లతోపాటు తదితర పెన్షన్ లబ్ధిదారులు పాల్గొన్నారు.

పైలట్ గ్రామానికి రైతు భరోసా

- మిగతా గ్రామ రైతులలో మొదలైన ఆందోళన



నవతెలంగాణ-ఖానాపురం

తెలంగాణ రాష్ట్రంలో నాలుగు సంక్షేమ పథకాలను రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదివారం రిపబ్లిక్ డే దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రారంభించిన విషయం అందరికీ విధితమే. కాగా మండలంలో 20 గ్రామపంచాయతీలు ఉండగా రాగంపేట గ్రామపంచాయతీని పైలట్ గ్రామంగా ఎన్నుకొని స్థానిక ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి చేతుల మీదగా ఆదివారం రిపబ్లిక్ డేని పురస్కరించుకొని సంక్షేమ పథకాలను ప్రారంభించారు. రాగంపేట గ్రామంలో గ్రామసభల ద్వారా రైతు భరోసా పథకం కింద 324 మంది రైతులను లబ్ధిదారులు గా ఎన్నుకోబడ్డారు. లబ్ధిదారులకు సోమవారం ఎకరాకు రూ.6000 చొప్పున 3496805 రూపాయలు రైతుల ఖాతాలలో జమ చేయబడ్డట్టు వ్యవసాయ శాఖ అధికారులు తెలిపారు. కాగా ఒక గ్రామానికి రైతు భరోసా రావడంతో మిగిలిన గ్రామానికి చెందిన రైతులు అసహనం వ్యక్తం చేయడంతో పాటు.. ఆందోళన చెందుతున్నారు. మిగతా గ్రామాల రైతులకు రైతు భరోసా అందేనా? లేదా? అనే కోణంలో అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ఓవైపు యాసంగి పంట సాగు మొదలు కావడంతో రైతు భరోసా కోసం మిగతా గ్రామాల రైతులు ఎదురుచూడక తప్పని పరిస్థితి మండలంలో నెలకొంది.

వన్యప్రాణులను దత్తత తీసుకొని సంరక్షణ బాధ్యతలు చేపట్టాలి

- మంత్రి కొండా సురేఖ
- నాలుగు వన్యప్రాణులకు రూ.2 లక్షలు ఆన్‌లైన్‌లో చెల్లింపు

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి



వన్యప్రాణులను దత్తత తీసుకొనివాటి సంరక్షణ బాధ్యతలు చేపట్టాలని మంత్రి కొండా సురేఖ అన్నారు. మంగళవారం హన్మకొండ కాకతీయ జూలాజికల్ పార్క్ లోని నీల్గాయ్, సాంబార్ డీర్, చౌసింగా, అడవి దున్నలను ఒక్కొక్కటి చొప్పున మంగళవారం అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖామంత్రి కొండా సురేఖ దత్తత తీసుకున్నారు. ఈ మేరకు కాకతీయ జూ పార్క్ అసిస్టెంట్ క్యురేటర్ మయూరి, హన్మకొండ రాం నగర్ లోని మంత్రి కొండా సురేఖ నివాసానికి వచ్చి వన్యప్రాణల దత్తత ప్రక్రియను పూర్తి చేశారు. సంవత్సర కాలానికి ఒక్కో వన్యప్రాణికి ఆహారం, సంరక్షణ కోసం రూ. 50 వేల చొప్పున మొత్తం నాలుగు వన్యప్రాణులకు కలిపి రూ. 2 లక్షలను మంత్రి సురేఖ ఆన్‌లైన్‌లో చెల్లించారు. ఈ సందర్భంగా మంత్రి సురేఖ మాట్లాడుతూ జూలలోని వన్యప్రాణులను దత్తత తీసుకోవడానికి పక్షి ప్రేమికులు, జంతు ప్రేమికులు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. వ్యక్తులు, సంస్థలు, సంఘాలు వారి వారి సామర్థ్యాన్ని బట్టి చిన్న చిన్న పక్షులు, తాబేళ్ళు మొదలు పులుల వరకు మూడు నెలలు, ఆరు నెలలు, సంవత్సరం చొప్పున దత్తత తీసుకుని, వాటి సంరక్షణ బాధ్యతలను చేపట్టాలని తెలిపారు. జంతు ప్రేమికులు అటవీ అధికారులను సంప్రదించి వన్యప్రాణుల దత్తతకు సంబంధించిన మార్గదర్శకాలను అనుసరించి, వారివారి ఇష్టానుసారం జంతువులను దత్తత తీసుకునే వెసులుబాటును అటవీశాఖ కల్పిస్తున్నదని మంత్రి సురేఖ స్పష్టం చేశారు. వన్యప్రాణుల దత్తత కోసం చేసిన చెల్లింపులకు ఆదాయ పన్ను మినహాయింపు, ఇతర ప్రయోజనాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని అటవీ అధికారులకు మంత్రి సురేఖ సూచించారు.

నేషనల్ హైవేపై సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలి



- జిల్లా కలెక్టర్ సత్య శారద

నవతెలంగాణ-వరంగల్

ప్రమాదాలు జరగకుండా నేషనల్ హైవేపై సూచిక బోర్డు ఏర్పాటు చేయాలని వరంగల్ జిల్లా కలెక్టర్ సత్యశారద అన్నారు. జిల్లా కలెక్టర్ కార్యాలయంలో రోడ్డు ప్రమాదాలను నివారించుటకు నేషనల్ హైవే, ఆర్అండ్‌బి అధికారులతో మంగళవారం జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈసమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో జరుగుతున్న రోడ్డు ప్రమాదాలకు కార ణాలను అడిగి తెలుసుకున్నారు. జనవరి 26న ఖమ్మం నేషనల్ హైవే పైన జరిగిన ప్రమాదం ఓవర్ లోడ్, డ్రైవర్ డ్రింక్ చేసి ఉన్నందున ప్రమాదం జరిగిందని, అలాంటి ప్రమాదాలు జరగకుండా ఉండేందుకు కాషన్ బోర్డ్స్ ఏర్పాటు చేయాలని, ప్రమాదాలు తరచూ జరుగు చున్నందున ఖమ్మం హైవే నుండి 7 కిలోమీటర్ల మేర నాలుగు లైన్ల రోడ్డుకు కేంద్ర ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపాలని ఆర్అండ్‌బి, నేషనల్ హైవే అధికారులకు సూచించారు. రోడ్డు పక్కల నో షాపింగ్, నోపార్కింగ్ బోర్డులను ఏర్పాటు తో పాటు ప్రమాద సూచికల హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో డీసీపీ రవీందర్, అదనపు కలెక్టర్ జి.సంధ్యారాణి, డీఆర్ఓ విజయలక్ష్మి, ఆర్డీవో సత్యపాల్ రెడ్డి, నేషనల్ హైవే పీడీ దివ్య తదితరులు పాల్గొన్నారు.

- ఎయిర్‌పోర్ట్‌పై రైతులతో సమీక్ష సమావేశం

జిల్లా కలెక్టర్ కార్యాలయంలో మమునూర్ ఎయిర్‌పోర్ట్‌పై మంగళవారం జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద గుంటూరు పల్లె రైతులతో సమీక్ష నిర్వహించారు. ఈసమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎయిర్‌పోర్ట్ వలన జిల్లా ఎంతో అభివృద్ధి జరుగుతుందని రాష్ట్రవ్యాప్తంగా హైదరాబాద్ తర్వాత రెండో రాజధానిగా వరంగల్ పారిశ్రామిక జిల్లాగా ఎదుగుతుందని జిల్లా కలెక్టర్ అన్నారు. ఈసందర్భంగా గుంటూరు పల్లె రైతులు మాట్లాడుతూ రోడ్డు కనెక్టివిటీ కావలసిందిగా కోరగా అట్టి విషయంపై ఆర్అండ్‌బీఈఈ జితేందర్‌రెడ్డి, రెవెన్యూ అధికారులైన ఖిలా వరంగల్ తహసిల్దార్ నాగేశ్వర్‌రావును పరిశీలిం చవలసిందిగా ఆదేశించారు. ఈకార్య క్రమంలో అదనపు కలెక్టర్ జి.సంధ్యారాణి, డీఆర్‌వో విజయలక్ష్మి, ఆర్డీవో సత్యపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నూతన సీసీ రోడ్డు పనులు ప్రారంభం

నవతెలంగాణ-ఖానాపురం

మండలంలోని అయోధ్య నగర్ గ్రామంలో నూతన సీసీ రోడ్డు పనులను డీసీసీ అధికార ప్రతినిధి, కన్వీనర్ తక్కలపల్లి రవీందర్‌రావు కొబ్బరికాయ కొట్టి మంగళవారం ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వం తోనే సాధ్యమవుతుందన్నారు. కాగా ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆదేశాల మేరకు సీసీ రోడ్డు పనులను ప్రారంభించినట్లు వారు తెలిపారు. సింగరేణి మైనింగ్ నిధుల నుండి రూ.ఐదు లక్షలు నూతన సీసీ రోడ్డు నిర్మాణానికై మంజూరు కావడంతో పనులు చేపట్టినట్లు వారు వెల్లడించారు. ఈకార్యక్రమంలో అశోక్ నగర్ కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షులు ఎల్లి శ్రీనివాస్, గుండ్ల యాకన్న, మాజీ వార్డ్ మెంబర్ పోనుగోటి ప్రవీణ్‌రావు, రాజు, కుస మునీందర్, కొంతం రాజు, కడురి రాజు, బానోతు వీరన్న, బానోతు మల్లేష్, యాకయ్య లతోపాటు కాంగ్రెస్ గ్రామ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.



సంక్షేమ ఫలాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యం

మండల అధ్యక్షులు జాటోతు శ్రీనివాస్‌నాయక్

నవతెలంగాణ-పర్వతగిరి



బడుగు, బలహీనవర్గాలకు చెందిన ప్రజలకు సంక్షేమ పథకాలు అందించడమే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం కృషి చేస్తోందని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు జాటోతు శ్రీనివాస్‌నాయక్ అన్నారు. మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మంగళవారం మండలం లోని నారాయణపురం గ్రామానికి చెందిన కందికట్ల అశోక్, సింగిడి సతీష్ లకు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను ఆయన అందించారు. అనంతరం ఆయన మాట్లాడారు. ప్రజా ప్రభుత్వంలో బడుగు, బలహీన వర్గాలకు సంక్షేమ ఫలాలు వందే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందన్నారు. ఈకార్యక్రమంలో నారాయణపురం గ్రామ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కొత్తూరు రవి, భాస్కర్, సీనియర్ నాయకులు దొనికే కొమురయ్య, అయినవోలు దేవస్థానం డైరెక్టర్ బందెల వెంకన్న, సీనియర్ నాయకులు బెల్లం కుమారస్వామి, ఎస్టీ సెల్ మండల సెల్ అధ్యక్షులు బానోతు భాస్కర్ నాయక్, రోల్లకల్ గ్రామ పార్టీ అధ్యక్షులు మంగ్య నాయక్, వీరస్వామి, కత్తుల శ్రీనివాస్, ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

నవతెలంగాణ 2
సమగ్ర తెలుగు దినపత్రిక
హనుమకొండ
బుధవారం | జనవరి 29, 2025 | www.navatelangana.com

ఎంపీని కలిసిన ప్రైవేట్ లెక్చరర్స్ అసోసియేషన్

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా



వరంగల్ ఎంపీ కడియం కావ్యను తెలంగాణ ప్రైవేట్ లెక్చరర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళవారం మర్యాదపూర్వకంగా కలిసి సమస్యలపై విన్నవించారు. ప్రైవేట్ లెక్చరర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు పులి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ గత కొన్ని రోజులుగా విద్యార్థుల స్కాలర్‌షిప్ ఫీజు రీయింబర్స్‌మెంట్ రాకపోవడంతో మూడునెలలుగా అధ్యాపకులకు వేతనాలు రాక ఇబ్బందులు పడుతున్నామని సమస్యను సీఎందృష్టికి తీసుకువచ్చి నిధులు విడుదల చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్‌సిటిపి ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు పులి సారంగపాణి, హనుమకొండ జిల్లా అధ్యక్షులు ఎం.సతీష్ కుమార్, ప్రతినిధులు సిరంగి సుమన్, ఎన్.మనోరంజన్ రెడ్డి, ముత్యాల యుగంధర్, ఏరుకొండ శ్రీనాథ్, ఖ్యాతం సతీష్, బొమ్మ రంజిత్, వై రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

రజకుడిపై అగ్రవర్ణాల దాడి అమానుషం

నవతెలంగాణ-నయీంనగర్



పాల్వంచ పట్టణం తెలంగాణ రజక వృత్తిదారుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రధాన కార్యదర్శి చిటికెన ముసలయ్య పై అగ్రవర్ణాల దాడి అమానుషమని, దీన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని, దాడికి పాల్పడిన అగ్రవర్ణ పెత్తందారుని వెంటనే పోలీసులు అరెస్టు చేసి కేసు నమోదు చేయాలని తెలంగాణ రజక వృత్తిదారుల సంఘం హనుమకొండ కమిటీ ప్రధాన కార్యదర్శి కంచర్ల కుమారస్వామి, నాయి బ్రాహ్మణ హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి జంపాల రమేష్‌లు డిమాండ్ చేశారు.

ఈ సమస్యపైన పోలీస్ యంత్రాంగం వెంటనే స్పందించకపోతే తీవ్రంగా ఆందోళన చేపడతామని హెచ్చరించారు.

దామెరలో ఉచిత ఆరోగ్య శిబిరం

నవతెలంగాణ-దామెర



హనుమకొండ ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో మంగళ వారం మండలంలోని లాదళ్లలో గ్రామీణ ఆరోగ్య కేంద్రంలో ఉచిత ఆరోగ్య శిబి రం ఏర్పాటు చేశారు. ఈ శిబిరంలో బీపీ, షుగర్ రక్తపరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పాలకవర్గ సభ్యులు మాట్లాడుతూ ఆరోగ్య శిబిరం నిర్వ హిం చి పరీక్షలు చేసి 88 మందికి ఉచితంగా మందులుపంపిణీ చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ డాక్టర్లు డాక్టర్ జై కిషన్‌రావు, డాక్టర్ మహమ్మద్ తాహిర్‌మసూద్, సిబ్బంది గుల్లపల్లి శివకుమార్, గంగాధ ర్, సతీష్, శ్రీకాంత్, నర్సింహచారి, పోషాలు గ్రామస్తులు పాల్గొన్నారు.

కేంద్ర మంత్రి బండి సంజయ్ దిష్టి బొమ్మను దగ్ధం

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా



పద్మ పురస్కారాల విషయంలో కేంద్ర హోం సహాయ శాఖ మంత్రి బండి సంజయ్ ప్రజా యుద్ధ నౌక గద్దర్‌పై చేసి న అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా ఆయన దిష్టిబొమ్మను వరంగల్ అర్బన్ జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కేఆర్.దిలీప్‌రాజ్ పిలుపు మేరకు మంగళవారం కేయూ జంక్షన్లో యూత్ కాంగ్రెస్ నాయకులు దగ్ధం చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర మంత్రిగా ఉన్నత స్థాయి పదవిలో ఉండి కేవలం బీజేపీకి అనుకూలంగా ఉండే వారికి పద్మ పురస్కారాల ఇస్తామనేది సిగ్గుచేటని మండిపడ్డారు. తక్షణమే బండి సంజయ్ గద్దర్ తను చేసిన వ్యాఖ్యలకు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి అలువాల కార్తీక్, జిల్లా కాంగ్రెస్ నాయకుల కర్ర హరీష్‌రెడ్డి, గడ్డం వరుణ్, కట్కూరి రేవంత్,సింగారపు తరుణ్, ఆవుల పవన్ కళ్యాణ్, బస్కే ప్రణయ్, వీర సుధాకర్, డోలి సాగర్, కత్తి సుధీర్, పత్రి భాను ప్రసాద్, కృష్ణ, తేజ, జట్టి యుగంధర్, నితిన్, హరిచందర్, దువ్వ రజినీకాంత్, పవన్, పవన్, సాగర్,చరణ్, అభి, సాయిలు పాల్గొన్నారు.

ఆరెపల్లిలో అగ్నిప్రమాదం

నవతెలంగాణ-శాయంపేట



మండలంలోని ఆరెపల్లి లో వరి గడ్డి కట్టలు, రెండ్లు ఇండ్ల పాత కర్ర, వ్యవసాయ పనిముట్లు ప్రమాదవశాత్తు దగ్ధమైన సంఘటన మంగళవారం చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని ఆరెపల్లికి చెందిన దుర్నా నర్సింగరావు చెందిన గడ్డికట్టలకు మంటలు అట్టుకొని 200 కట్టల గడ్డివాము దగ్ధంకాగా పక్కనే ఉన్న తిప్పారపు ప్రభాకర్కు చెందిన రెండ్లు ఇండ్ల పాత కర్ర. వ్యవసాయ పనిముట్లు, 300 గడ్డి కట్టలు అంటుకోవడంతో స్థానికులు 100కు డయల్‌కు సమాచారం అందించగా ఫైర్ సిబ్బంది మంటలను ఆర్పారు. ఈ ప్రమాదంలో దుర్నాల నర్సింగరావుకు రూ.20వేల నష్టం, తిప్పారపు ప్రభాకర్ రూ.3వేల నష్టం జరిగిందని బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు. ఫైర్ ఆఫీసర్ భద్రయ్య జమిందార్ దారి, ఫైర్‌మెన్ శ్రీకాంత్, అజయ్, హోంగార్డు తిరుపతి, డ్రైవర్ సత్తయ్యలు చారడక్వంగా మంటలు ఆర్పారని ఫైర్ సిబ్బంది మంటలు అదుపులోకి తీసుకురాకుంటే చుట్టూ ప్రక్కల ఉన్న గడ్డివాముల, బర్ల కొట్టాలు పెంకుటన్లు దగమైయ్యేవని గ్రామస్తులు ఫైర్ సిబ్బందిని అభినందించారు.

వాకర్స్ ఆధ్వర్యంలో క్రీడా సామాగ్రి పంపిణీ

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

ఇంటర్నేషనల్ 303 ఏరియా 3 పరిధిలోని ఎంజీఎఫ్ వాకర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వరంగల్ జిల్లా పోలీస్ కమిషనర్ పరిధిలోగల రాష్ట్రస్థాయి పోలీస్ ఫుట్‌వాల్ క్రీడాకారులు కరీంనగర్‌లో జరుగుతున్న రాష్ట్రస్థాయి పోలీస్ క్రీడాఉత్సవాలకు వెళుతున్న సందర్భంగా వారికి (ఫుట్బాల్ టీం) కు ట్రాక్‌సూట్‌తో పాటు జర్కిన్లు అందించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తడక కుమారస్వామి, ఏపీపీ బాల్నే శరత్‌బాబు అధ్యక్షులు, బూర రామచందర్ కార్యదర్శి, డాక్టర్ పుల్లూరి శ్రీనివాస్ గౌడ్ కోశాధికారి ప్రముఖ దాత కంచెటి శోభారాణి సహ కార్యదర్శి హాజరై రాష్ట్ర స్థాయి పోలీస్ క్రీడాకారులను అభినందించి ప్రోత్సాహకం అందించారు.

విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని వినతి

నవతెలంగాణ-వేలేరు



విద్యారంగంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ తెలంగాణ విద్యా కమిషనర్ ఆకునూరి మురళికి పీఆర్టియు-తెలంగాణ సంఘం ఆధ్వర్యంలో వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా హనుమకొండ జిల్లా ప్రధానకార్యదర్శి రాజన్న బానోత్ మాట్లాడుతూ ఎన్ఈపి - 2020 అమలు, గుణాత్మక విద్యలో భాగంగా విద్యార్థి అంశాలుగా ప్రీ ప్రైమరీ విధానాన్ని అమలు చేయడం తరగతికి ఒక టీచర్ కేటాయించడం ఇంగ్లీష్ సబ్జెక్టును ప్రాధాన్యత గల సబ్జెక్టుగా భావిస్తూ 4వ, 5వ తరగతి టెక్స్ట్ బుక్ లెవెల్, వర్క్ బుక్ లెవెల్ తగ్గించాలని, పీఎస్‌లలో యాక్టీవ్ లెర్నింగ్‌లో భాగంగా 'ఆడియో విజువల్ లెర్నింగ్'కు ఏర్పాట్లు చేయాలని, ఉపాధ్యాయ అంశాలుగా అన్ని స్పౌస్ సమస్యలు, అంతర్ జిల్లా ఉపాధ్యాయ సమస్యలు, జిఓ -317 సమస్యలు తొందరగా తీర్చడం. సమగ్ర శిక్ష ఉద్యోగులకు మినిమం టైమ్స్ స్కేల్ విధానంలో నాన్ టీచింగ్ వారికి కనీసం రూ.35 వేలు, టీచింగ్ వారికి రూ.40 వేలు వేతనం ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రాథమిక పాఠశాలకు తప్పనిసరిగా స్కావెంజర్, ఉన్నత పాఠశాలకు స్కావెంజర్, రికార్డ్ అసిస్టెంట్ తప్పనిసరిగా ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పీఆర్టియు-తెలంగాణ హనుమకొండ జిల్లా బాధ్యులు పాల్గొన్నారు.

వేధింపులను అరికట్టాలని వినతి

నవతెలంగాణ-కమలాపూర్

మాపై దౌర్జన్యంగా వ్యవహరిస్తున్న దళిత కాలనీవాసులపై చర్యలు తీసుకుని వేధింపులు అరికట్టాలని కోరుతూ మండల కేంద్రానికి చెందిన బీసీ పద్మశాలీలు తహసిల్దార్, పోలీసుస్టేషన్‌లలో మంగళవారం ఫిర్యాదుచేశారు. కమలాపూర్‌కు చెందిన తమకు 1987లో 122 మంది బీసీలకు ప్రభుత్వం ఇళ్ల స్థలాలు కేటాయించిందని ప్రస్తుతం ఎస్సీ కాలనీకి చెందిన తమను ఇబ్బందులకు గురిచేస్తూ అక్కడ ఇళ్లు నిర్మించుకోవాలంటే తమకు డబ్బులు ఇవ్వాలని మహిళలు అని చూడకుండా అసభ్యపదజాలంతో దూషిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వారితో తమకు ప్రాణభయం ఉందని తగుచర్యలు తీసుకోవాలని కోరారు.

జర్నలిస్టుల అభివృద్ధి, సంక్షేమం కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

రాష్ట్ర దేవాదాయ, అటవీ శాఖల మంత్రి కొండ సురేఖ

నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ



జర్నలిస్టుల అభివద్ధి, సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ సర్కార్ చిత్తశుద్ధితో పనిచేస్తున్నదని రాష్ట్ర అటవీ, దేవాదాయ శాఖల మంత్రి కొండా సురేఖ అన్నారు. మంగళవారం హనుమకొండ లో మంత్రి కొండా సురేఖను తెలంగాణ యూనియన్ ఆఫ్ జర్నలిస్ట్స్ (హెచ్.143)హనమకొండ జిల్లా కార్యవర్గం కలసి పూల బొకే అందించారు. ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖ మాట్లాడతు సీఎం రేవంత్ రెడ్డి జర్నలిస్టుల సమస్యలను ఒక్కొక్కటిగా పరిష్కారిస్తున్నట్లు తెలిపారు. మంత్రి కలిసిన వారిలో యూనియన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మాస్కపురి సుధాకర్, అర్ష%శీ% రాజ్ కుమార్, కోశాధికారి పోగాకుల ప్రభాకర్, ఉపాధ్యక్షులు అరెల్లి కిరణ్,చింతల సత్యనారాయణ, సీరిమల్ల సదానందం, గోకారపు శ్యామ్,బోడిగే శ్రీనివాస్, దొమ్మటి శ్రీకాంత్, సంయుక్త కార్యదర్శులు మైదం సుధాకర్, బొమ్మగాని ఆదర్శ్ గౌడ్, పాడిశెట్టి కర్నాకర్, గడ్డం రాజు, స్వర్గం సంపత్ తదితరులు పాల్గొన్నారు.

శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వారిని ఉపేక్షించవద్దు

- వరంగల్ పోలీసు కమిషనర్ అంబర్‌కిశోర్‌ఝా

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా



ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తూ శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వ్యక్తుల పట్ల కఠినం వ్యవహరించాలని వరంగల్ పోలీస్ కమిషనర్ పోలీస్ అధికారులకు సూచించారు. నెలవారి సమీక్షాలో భాగంగా వరంగల్ పోలీస్ కమిషనరేట్ పోలీస్ అధికారులతో పోలీస్ కమిషనర్ మంగళవారం కమిషనరేట్ కార్యాలయములో నేర సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. డిసిపి లు ఏ. ఎస్పీ ,ఎసిపిలు,ఇన్స్‌స్పెక్టర్లు, ఎస్.ఐలు పాల్గోన్న ఈ సమావేశంలో పోలీస్ కమిషనర్ ముందుగా పోలీస్ స్టేషన్ ,డివిజినల్, జోన్లవారిగా పెండింగ్ కేసులకు సంబంధించి నేరస్థుల అరెస్టు, దర్యాప్తు, సాక్ష్యాధారాల సేకరణ, చార్జ్‌షీట్‌కు సంబంధించి ప్రస్తుత కేసుల స్థితిగతులపై పోలీస్ కమిషనర్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో నమోద్కైన గ్రేవ్ కేసులు, మహిళలపై నేరాలు, అస్తి నేరాలు, పోక్సో కేసులు, మిస్సింగ్, గంజాయి, రొడ్డు ప్రమాదాల కేసులకు సంబంధించి సమాచారంతో పాటు, కేసుల పరిష్కారం కోసంఏవిధమైన చర్యలు తీసుకోవడం జరిగిందని మొదల్కైన అంశాలపై పోలీస్ కమిషనర్ పోలీస్ స్టేషన్ వారిగా పోలీస్ అధికారులతో సమీక్షా జరిపారు. ఈ సమావేశంలో నేరాల నియంత్రణ కోసం అధికారులు తీసుకొవాల్సిన ముందస్తూ చర్యలపై పోలీస్ కమిషనర్ అధికారులతో చర్చించడంతో పాటు, అధికారులతో పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ గత ఏడాది సమన్వయంతో పనిచేసి కొద్ది వరకు నేరాలను నియంత్రించగలిగామని. ఇదే స్ఫూర్తితో గత అనుభవాలను దష్టిలో వుంచుకొని మరింత మెరుగైన పనితీరు ప్రదర్శిద్దామని, బాధ్యాయుతంగా పనిచేయాలని. నేరాలను కట్టడి కోసం ప్లాన్ ఆఫ్ యాక్షన్ తో పని చేయాలని. మహిళలకు సంబంధించే వచ్చే కేసుల పట్ల అధికారులు తక్షణమే స్పందించాలని పెండింగ్ కేసుల పరిష్కారం కోసం ప్రత్యేక చర్యలు తీసుకొవాల్సి వుంటుందని. మిస్సింగ్ కేసుల పరిష్కారం కోసం ప్రత్యేక శ్రద్ధ కనబరచాలని, నిజాయితీగా పనిచేయాలని, సివిల్ పంచాయితీలకు దూరంగా వుండాలని, తప్పుడు కేసు నమోదు చేయవద్దని, పోలీసులు అప్రమత్తంగా లేకుంటే శాంతి భద్రతలు అదుపు తప్పుతుందని. ప్రధానంగా ముందస్తు సమాచారంతో పాటు, రౌడీ షీటర్ల స్థితిగతులపై ఎప్పటికప్పుడు సమచారం సేకరించాలని పోలీస్ కమిషనర్ పోలీస్ అధికారులకు సూచించారు.

ఈ సమావేశంలో డిసిపిలు,షేక్ సలీమా,రవీందర్, ఏ. ఎస్పీ చేతన్ తో పాటు ఎసిపిలు, ఇన్స్‌స్పెక్టర్లు, ఎస్.ఐలు పాల్గోన్నారు.

తాగునీటి సమస్య తో తల్లడిల్లుతున్న చింతగట్టు

- ఐదు రోజులుగా నీటి సరఫరా బంద్
- పట్టించుకోని అధికారులు

నవతెలంగాణ-హసన్‌పర్తి

మండలంలోని చింతగట్టులో తాగునీటి సరఫరా లేక ప్రజలు గత ఐదు రోజులుగా తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. చింతగట్టు గ్రామానికి ఇప్పుడు భీమారంలోని ఫిల్టర్‌బెడ్ నుండి మిషన్ భగీరథ నీటి సరఫరా జరుగుతుంది. సంబంధిత అధికారుల నిర్లక్ష్యం, అలసత్వం కారణంగా గ్రామ ప్రజలకు నీటి కష్టాలు తప్పడం లేదు. తాగు నీటి కోసం ప్రజల కష్టాలు అంతాఇంతా కాదు. కొందరు సాగునీటి బావులు, బోరింగుల వద్ద, కెనాల్‌లో బింద మీద బింద ఎత్తుకొని తెచ్చుకుంటున్నారు. నీటి సరఫరాకు అవసరమైన రెండు మోటార్లు ఒకేసారి కాలిపోవడంతో నీటిసరఫరాకు అంతరాయం కలిగినట్టు తెలిసింది. సంబంధిత అధికారుల వివరణ కొరకు ఫోన్ చేస్తే స్పందించడం లేదు.

అధికారులు పట్టించుకోవడం లేదు : పుల్ల అశోక్ , సీపీఐ(ఎం) నాయకులు



గ్రామంలో త్రాగునీటి సమస్య ఇంత తీవ్రతరం ఉన్నా ప్రజలు తీవ్ర ఇబ్బంది పడుతున్నా అధికారులు ఏమాత్రం స్పందించడం లేదు. ఐదు రోజుల నుండి సంబంధిత అధికారులకు ఫోన్ లు చేసినా, స్వయంగా వెళ్లి కలిసినా పట్టించుకోవడం లేదు. వెంటనే ఉన్నతాధికారులు స్పందించి తాగునీటి సమస్యను తీర్చాలి.

గోపాలపురంలో దారుణం

నవతెలంగాణ-నయీంనగర్

హనుమకొండ జిల్లాలో గోపాలపురం దారుణం జరిగింది .భరత్ అనే యువకుడిని, ఓ మైనర్ బాలిక తండ్రి గొంతు కోసిన సంఘటన కలకలం లేపింది. సానికులు తెలిపిన వివరాల ప్రకారం ఆ యువకుడు యువతీతో కలిసి ఉండగా చూసి ఆమె తండ్రి ఈ ఘాతుకానికి పాల్పడ్డాడని, తీవ్ర గాయాలైన అతన్ని ఆసుపత్రికి తరలించారని, దీని అవమానంగా భావించిన యువతి ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకుందని తెలిపారు. వివరాలు తెలియాల్సి ఉంది.

కుల దురాహంకార హత్యలకు పాల్పడుతున్న వారిని శిక్షించాలి

- కేవీపీఎస్ జిల్లా అధ్యక్షులు ఓరుగంటి సాంబయ్య



నవతెలంగాణ-నయీంనగర్

కుల దురాహంకారహత్యలకు పాల్పడుతున్న వారికి కఠినశిక్షలు విధించాలని కేవీపీఎస్ జిల్లాఅధ్యక్షులు ఓరుగంటి సాంబయ్య డిమాండ్ చేశారు. రాంనగర్‌లో కేవీపీఎస్ ముఖ్యనాయకుల సమావేశం జిల్లా కార్యాలయం మంగళవారం నాయకులు కోడెపాక సదానందం అధ్యక్షతన నిర్వహించగా ముఖ్యఅతిథిగా హాజరైన సాంబయ్య మాట్లాడుతూ సూర్యాపేట జిల్లా తుంగతుర్తి మండలంలో కులాంతర వివాహం చేసుకున్నందుకు ఎస్సీసామాజిక వర్గానికి చెందిన అబ్బాయిని, బీసీ సామాజికవర్గానికి చెందిన అమ్మాయి కుటుంబం సొంత నాన్న, అన్న వారి బంధువులు మెడకు ఉరివేసి రాళ్లతో దారుణంగా కొట్టి చంపారని ఆవేదన వ్యక్తం చేశారు. అమ్మాయి, అబ్బాయి మేజర్లు అని ఇష్టపడి పెళ్లి చేసుకున్నప్పటికీ ఆరు నెలల తర్వాత వారిని వెంటాడి కిరాతకంగా హత్య చేయడం ఈ సమాజంలో కులాల పట్ల ఉన్న అవగాహన ఏమిటనేది అర్థమవుతుందనిన్నారు. కులాంతర వివాహాలు చేసుకున్న జంటలకు ప్రభుత్వం రక్షణ కల్పించాలని, దీనికోసం ప్రత్యేకంగా చట్టం చేయాలని,కులాంతర వివాహకులకు నగదు ప్రోత్సాహక బహుమతులు,వివాహం జరిగిన నెలలోపు అందించాలని వారిలో ఒకరికి ప్రభుత్వం ఉపాధి, ఉద్యోగం కల్పించాలని, కులాంతర వివాహాలు చేసుకున్న ఇరు కుటుంబాల వారికి అవగాహన కల్పించాలని, ప్రతీనెలా చివరి రోజున తెలంగాణ రాష్ట్రంలోని అన్ని గ్రామాల్లో కుల సమస్యలపై అవగాహన తరగతులు నిర్వహించాలన్నారు.

కుల, మతాంతర వివాహితుల పట్ల ప్రభుత్వం కపట ప్రేమ చూపిస్తుందని వారికి అన్ని రకాల పథకాలు మంజూరు చేసి రక్షణ కల్పించాలని లేనిచో ఈ పరువు హత్యలకు ప్రభుత్వమే బాధ్యత వహించాలన్నారు. ఈ కుల దురాహంకార హత్యలకు వ్యతిరేకంగా, కుల, మత అంతరాలు లేని సమసమాజ స్థాపన కోసం రాబోవు కాలంలో కేవీపీఎస్ ఆధ్వర్యంలో రాజీలేని పోరాటం నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో కేవీపీఎస్ వ్యవస్థాపక ఉమ్మడి జిల్లా నాయకులు కారు ఉపేందర్, కుమార్, ప్రశాంత్, సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

జంతు సంరక్షణ చట్టాలపై అవగాహన

నవతెలంగాణ-కమలాపూర్



జంతు సంరక్షణ చట్టాలపై విద్యార్థులకు అవగాహన కల్పించినట్లు జంతు వ్యాధి నిర్ధారణ కేంద్రం సహాయ సంచాలకులు డాక్టర్ నాగమణి తెలిపారు. జంతు సంరక్షణ పక్షోత్సవాల్లో భాగంగా మంగళవారం మండలంలోని శనిగరం హైస్కూల్ లో విద్యార్థులకు జంతు సంరక్షణ, జంతు సంరక్ష చట్టాల మీ ద అవగాహన జిల్లా పశువైద్య, పశుసంవర్ధక శాఖఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులందరూ జంతువుల పట్ల మానవత్వంతో వాటి సంరక్షణ వాటి పట్ల శ్రద్ధ చూపాలని అని కోరారు. జంతు సంరక్షణ చట్టాల మీద అవగాహన, రేబిస్‌వ్యాధిపట్ల కూడా అవగాహన కల్పించారు. విద్యార్థులకు వ్యాసరచన , వ్యక్తత్వ పోటీలు నిర్వహించి, తదనంతరం విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో పశు వైద్య సహాయ సంచాలకులు డాక్టర్ పి.శ్రీనివాస్, పశువైద్యులు డాక్టర్ బి. విభమ్, డాక్టర్ వి. విక్రమ్, పశువైద్య సిబ్బంది ఇ.నరేందర్, సుమన్, ఉన్నత పాఠశాలల ఇంచార్జి, శ్రీనివాస్, ఉపాధ్యాయులు విష్ణుమూర్తి తదితరులు పాల్గొన్నారు.

కాజీపేట బస్ స్టేషన్ నిర్మాణానికి అడుగులు

సౌత్ జోన్ రైల్వే బృందంతో కలిసి రైల్వే ఆవరణ పరిశీలన

నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ



హైదరాబాద్ తరువాత రెండు రాజధానిగా వరంగల్ నగరం అభివృద్ధి చెందుతుందని అందుకు వాతావరణం ప్రజాప్రభుత్వం కల్పిస్తున్నదని వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్‌రెడ్డి అన్నారు. మంగళవారం హైదరాబాద్ నుండి కాజీపేట రైల్వే ఆవరణలో బస్ స్టాండ్ నిర్మాణం కోసం అడిషన్ డివిజన్ రైల్వే మేనేజర్ సికింద్రాబాదు ఎం.గోపాల్ ,సీనియర్ డివిజనల్ ఇంజనీర్ ప్రంజల్ కేశర్వాణి బృందంలతో ఎంపీ కడియం కావ్య ,మేయర్ గుండు సుధారాణి జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్యతో కలిసి మంగళవారం రైల్వే స్టేషన్ ఆవరణలో నూతన బస్ స్టేషన్ కావాల్సిన స్థలాలను పరిశీలించారు. హైదరాబాద్ నుంచి వచ్చిన రైల్వేఅధికారుల బృందం ఉదయం నుంచి స్థలాలను పరిశీలించారని, ఇక్కడి నివేదికను పై అధికారుల దృష్టికి తీసుకెళ్తారని వెల్లడించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని మాట్లాడుతూ ఎంతో మంది నాయకులు, ప్రజలు కాజీపేట బస్ స్టేషన్ నిర్మాణం కావాలని పోరాటాలు చేశారు. గతంలో నేను కూడా ధర్నాలు రాస్తారోకో చేశానని గుర్తు చేశారు. కాజీపేట బస్ స్టాండ్ ఏర్పాటు, కాజీపేట రైల్వే డివిజన్ఏర్పాటు కోసం ఎంపీ, మేయర్, జిల్లా కలెక్టర్, ప్రజా ప్రతినిధులు అందరూ కలిసి రైల్వే అధికారులను కలవడం జరిగిందని, రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టితో రైల్వే అధికారులు మొదటి అడుగు వేశారని తెలిపారు. రానున్న అతికొద్ది రోజుల్లోనే రైల్వే బ్రిడ్జి నిర్మాణం కూడా పూర్తి అవుతుందన్నారు. తదనంతరం కాజీపేట బస్ స్టేషన్ నిర్మాణానికి అనుమతులు వస్తాయని రైల్వే అధికా రులు సహకారాలు అందిస్తారని ఆశాభావం వ్యక్తంచేశారు. గతంలో కాజీపేట బస్‌స్టేషన్‌పేరిట ఎందరో నాయకులు తమ సొంత లాభాలకు వాడుకున్నారని, తన కల బస్‌స్టేషన్ నిర్మించడమని అన్నారు. రానున్న రోజుల్లో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలోకాజీపేట నగరాన్ని మరింత అభివద్ధి చేసేందుకు కృషి చేస్తానని, త్వరలో కాజీపేట లో డిగ్రీ కళాశాల, మెరుగైన వైద్యం కోసం దవాఖాన ఏర్పాటు చేస్తామని తెలిపారు. రైల్వే స్టేషన్ ఎదురుగా ఉన్న కుడి వైపున కానీ ఎడమ వైపున కానీ బస్ స్టాండ్ నిర్మాణానికి అనువైన స్థలాలను ఉన్నాయని రైల్వే అధికారుల దృష్టికి తీసుకెళ్లారు.

ఈ కార్యక్రమంలో పీసీసీ సభ్యులు బత్తిని శ్రీనివాస్ రావు,మాజీ ఎమ్మెల్సీ పుల్ల పద్మావతి, కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు, సీనియర్ నాయకులు, డివిజన్ అధ్యక్షులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఆత్మీయ భరోసా లబ్ధిదారుల ఖాతాలో డబ్బులు జమ

నవతెలంగాణ-దామెర

ఇందిరమ్మ ఆత్మీయ భరోసా లబ్ధిదారుల ఖాతాలో డబ్బులు జమ అయినట్లు ఏపీవో శారదా తెలిపారు. ప్రజా ప్రభుత్వం గణతంత్ర దినోత్సవం నుండి అమలు చేస్తున్న ప్రభుత్వ పథకాలలో ఒకటైన ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ఎంజీఎన్ఆర్ఈజీఎస్‌లో భూమిలేని కూలీలకు 20 రోజులు పని చేసిన వారికి వర్తిస్తుందని మండల కేంద్రంలో 2023-24 ఆర్థిక సంవత్సరానికి గాను 108 మంది కూలీల కుటుంబాలకు మొదటి విడతగా రూ.6 వేల చొప్పున రూ.6.48లక్షలు లబ్ధిదారుల బ్యాంకు ఖాతాలో జమ అయినట్లు తెలిపారు.

గురుకులంలో మాసిక మహోత్సవం

నవతెలంగాణ-శాయంపేట

మండల కేంద్రంలోని సాంఘీక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలలో మంగళవారం వాగ్దేవి డిగ్రీ, పీజీ కళాశాలకు చెందిన పౌష్టిక ఆహారం, ఆహార నియంత్రణ విభాగం వారి ఆధ్వర్యంలో బాలికల బహిష్టు, ఆరోగ్య పరిశుభ్రతపై అవగాహన కల్పించేందుకు మాసిక మహెూత్సవ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వాగ్దేవి కళాశాల బందం డిన్నర్ లైఫ్ సైన్స్ డాక్టర్ విక్రమ్ మహిళ సాధికారిత సెల్ కన్వీనర్ డాక్టర్ పద్మావతిలు మాట్లాడుతూ బాలికల రుతుఆరోగ్యం, పరిశుభ్రత, ఆరోగ్యకరమైన జీవితాలను గడుపడానికి యువతులు శక్తివంతులు కావాడానికి పోషణ విలువలు గలిన ఆహారాన్ని తీస ఎకోవాలని సూచించారు. అనంతరం గురుకుల విద్యార్థులకు అందించే రోజువారి పౌష్టికాహారాన్ని పరిశీలించి వారు ప్రిన్సిపా ల్ రజినిని అభినందించి కాలువాతో సన్మానించారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ రజనీ ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

మంద కృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం

నవతెలంగాణ-ఎల్కతుర్తి

పద్మ పురస్కారానికి ఎంపికైన ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మంద కృష్ణమాదిగ చిత్రపటానికి మండల కేంద్రంలోని అంబేద్కర్ కూడలి వద్ద ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి అనుబంధ సంఘాల ఆధ్వర్యంలోపాలాభిషేకం శారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు ఈర రమేష్ మాట్లాడుతూ రిజర్వేషన్ ఫలాలు అందరికి సమంగా అందాలనే లక్ష్యంగా ఎస్సీ ఏబీసీడీ వర్గీకరణ ఉద్యమాన్ని ఉవ్వెత్తున ఎగిసేలా చేసిన మహనీయుడు కృష్ణమాదిగ అన్నారు. ఈ కార్యక్రమం ఎమ్మార్పీఎస్ నాయకులు బొంకూరి కార్తీక్, ఎల్తూరి సురేష్, మేకల రవి, మేకల చేరాలు, రేణిగుంట్ల సాంబయ్య, గొర్రె మహేందర్, శనిగరం వెంకటేష్, సాతురి శంకర్, కొయ్యడ రాజేందర్, చిలుముల ప్రమోద్, రమేష్, అల్లకొండ బాలస్వామి, మారపల్లి అనురుద్, ఎల్తూరి వినయ్, సంద్ర పవన్, మాటూరు శీను, ఎర్రోళ్ల ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

కబడ్డీ క్రీడాకారుడికి నివాళి

నవతెలంగాణ-నడికూడ

మండలంలోని నార్లాపూర్ గ్రామంలో కబడ్డీ ప్లేయర్ సీనియర్ కాంగ్రెస్ లీడర్ శనిగరపు రవీందర్ అకాల మరణం చెందారు. వారి అంత్యక్రియలో పాల్గొని వారికి నివాళులర్పించి పాడే మోసిన జిల్లా గ్రంథాలయ చైర్మన్ అజీజ్ ఖాన్. ఈ సందర్భంగా రవీందర్ మరణానికి గల కారణాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో యండి.అజీజ్ ఖాన్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ హన్మకొండ జిల్లా, యండి అబుల్లా ఖాన్ తెలంగాణ రాష్ట్ర కబడ్డీ అసోసియేషన్ ఉపాధ్యక్షులు, ఆకుల సారంగపాని హన్మకొండ జిల్లా కబడ్డీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి, పసుల రమేష్ జిల్లా ఉపాధ్యక్షులు హన్మకొండ జిల్లా, పరకాల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొయ్యడ శ్రీనివాస్, బ్లాక్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఈర్ల చిన్ని, కబడ్డీ సీనియర్ ప్లేయర్స్ గోవింద సురేష్, గూడలి సదన్ కుమార్, దుప్పటి సదానందం ఏకు సుధాకర్, సర్పంచి సమ్మయ్య, కబడ్డీ క్రీడాకారులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఎలక్ట్రికల్ కాంట్రాక్టర్స్ అసోసియేషన్ డైరీ ఆవిష్కరణ

నవతెలంగాణ-నయీంనగర్



ఎన్పీడీసీఎల్ సీఎండీ కర్నాటి వరుణ్ రెడ్డి మంగళవారం తెలంగాణ ఎలక్ట్రికల్ కాంట్రాక్టర్స్ అసోసియేషన్ 2025 నూతన సంవత్సర డైరీ, క్యాలెండర్‌ను హన్మకొండ , విద్యుత్ భవన్ కార్పొరేట్ కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సీఎండీ మాట్లాడుతూ వినియోగదారులకు మెరుగైన నాణ్యమైన విద్యుత్ అందించడంలో కాంట్రాక్టర్ల పాత్ర ఉందని , ఎప్పటికప్పుడు పనులను పూర్తి చేస్తూ నాణ్యమైన విద్యుత్ సరఫరాలో భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఏ గ్రేడ్ లైసెన్స్ బోర్డు మెంబర్ పి సదానందం, తెలంగాణ ఎలక్ట్రికల్ కాంట్రాక్టర్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి ఎస్కె.మాజిద్ , రాష్ట్ర కమిటీ సభ్యులు ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎస్.పర్వతాలు, ట్రెజరర్ శ్రీను నాయక్ , నల్గొండ అధ్యక్షులు కే.యాదగిరి, ఉపాధ్యక్షులు ఎస్.శ్రీనివాస్‌గౌడ్, ఆర్గనైజింగ్ సెక్రటరీ ఇసాక్ , ఎన్పీడీసీఎల్ అధ్యక్షులు అబ్దుల్ జలీల్, ఉపాధ్యక్షులు సంఘం వెంకటేశ్వరరావు, సెక్రటరీ వి.నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

సీపీని కలిసిన టీయూడబ్ల్యూజే నాయకులు

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

టీయూడబ్ల్యూజే (హెచ్-143) హనుమకొండ జిల్లా కార్యవర్గం మంగళవారం వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝాను మర్యాదపూర్వం కలిసి పుష్పగుచ్ఛం అందచేశారు. నూతనంగా ఎన్నికన కమిటీనీ సీపీ అభినదించారు. జర్నలిస్టులకు పోలీసులతో ఏమైనా ఇబ్బందులు ఉంటే తన దృష్టికి తీసుకువస్తే పరిష్కరిస్తానని సీపీతెలిపారు. సీపీని కలిసిన వారిలో యూనియన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శలు మాస్కపూరి సుధాకర్, అర్షం రాజ్ కుమార్, కోశాధికారి పొగాకుల ప్రభాకర్, ఉపాధ్యక్షులు ఆరెల్లి కిరణ్, చింతల సత్యనారాయణ, సిరిమల్ల సదానందం, గోకరాపు శ్యామ్, బుడిగే శ్రీనివాస్, దొమ్మటి శ్రీకాంత్, సంయుక్త కార్యదర్శులు మైదం సుధాకర్, బొమ్మగాని ఆదర్శ్ గౌడ్, పోడిశెట్టి కర్నాకర్, గడ్డం రాజు, స్వర్గం సంపత్ సిపి కలిసిన వారిలో పాల్గొన్నారు.

ఆటో డ్రైవర్లకు ఎస్ఐ కౌన్సిలింగ్

నవతెలంగాణ-ఎల్కతుర్తి



ఆటో డ్రైవర్లు జాగ్రత్తగా ప్ర యాణీకులను తీసుకువెళ్లాలని ఎస్సై ప్రవీణ్ కుమార్ అన్నారు. రహదారి భద్రత వారోత్సవాలు సందర్భంగా మండల కేంద్రంలోని బస్టాండ్ కూడలివద్ద ఆటో డ్రైవర్లకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఆయన వారితో మాట్లాడుతూ, ప్రయాణీకులతో మర్యాదగా ప్రవర్తిస్తూ, జాగ్రత్తగా తీసుకువెళ్లాలని సూచించారు. అదేవిధంగా డ్రైవింగ్ లైసెన్స్ వాహనపత్రాలు కలిగి ఉండాలన్నారు. ఆటోడ్రైవర్లకు వచ్చేది ఆదాయం అంతంత మాత్రం డ్రైవర్లు మద్యానికి అలవాటపడకూడదని హితవు పలికారు. ఆయన వెంట పోలీసు సిబ్బంది ఉన్నారు.

కేయూలో ఇంటెన్సివ్ ప్రోగ్రాం

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా



కాకతీయ విశ్వవి ద్యాలయ కంప్యూ టర్ సైన్సు విభాగాధిపతి డాక్టర్ బి.రమ ఆధ్వర్యంలో ఎన్‌సీసీ జవాన్ల కొరకు నిర్వహిస్తున్న రెండు వారాల 'ఇంటెన్సివ్ ప్రోగ్రాం ఫ్రం ఎక్సెల్ టూ పవర్ బిఐ ఫర్ ఎన్‌సీసీ'లో భాగంగా నిర్వహించిన కార్యక్ర మంలో రిజిస్ట్రార్ ఆచా ర్య పి.మల్లారెడ్డి 'ఆటోమేషన్ టాస్క్ విత్ మాక్రోస్ ఆటో మేషన్ టాస్క్ విత్ మా క్రోస్' అనే అంశంపై ప్రసంగించారు. ఈకార్యక్రమంలో డాక్టర్ సలోని ఫాతిమా, ఎన్‌సీసీ జవాన్‌లు తదితరులు పాల్గొన్నారు.

తాడిచెర్ల ఓసీపీలో యోగా శిబిరం ప్రారంభం



నవతెలంగాణ-మల్హర్‌రావు

శారీరక, మానసిక, భావోద్వేగ శ్రేయస్సును ప్రోత్సహించే లక్ష్యంతో యోగా శిబిరాన్ని తాడిచెర్ల ఓసీపీలో ఏఎమ్మార్ ప్రాజెక్టు హెడ్ ప్రభాకర్ రెడ్డి, వేంకట రమణ,హార్ట్‌ఫుల్నెస్,టీచర్, హైదరాబాద్ వాలంటీర్ల సమక్షంలో మంగళవారం జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ శిక్షణ శిబిరాలు మూడురోజులపాటు ఉచితంగా నిర్వహిస్తున్నట్టు తెలిపారు. యోగాను ప్రోత్సహించడం పట్ల ఏఎమ్మార్ సంస్థను అభినందించారు. ఈ ధ్యాన శిబిరాన్ని అనుభవజ్ఞులైన బోధకులు నిర్వహిస్తారని ప్రాజెక్ట్ హెడ్ చెప్పారు. ఈ కార్యక్రమంలో సీనియర్ వైస్ ప్రెసిడెంట్, శ్రీధర్, సీనియర్ జనరల్ మేనేజర్ కెఎస్ఎన్ మూర్తి, మేనేజర్ జి శ్రీనివాస్, కె సురేష్ బాబు, ఎస్ఓ హెచ్ఆర్ రవికుమార్ పాల్గొన్నారు.

కేవీపీఎస్ పోరాట ఫలితం.. వికలాంగుడికి సైకిల్ అందజేత

మండల కార్యదర్శి జన్ను దేవేందర్





నవతెలంగాణ- ములుగు

గతం నుంచి కేవీపీఎస్ అనేక పోరాటాలు చేయడం వల్లే భూపాల్‌నగర్ వికలాంగుడికి ఐసీడీఎస్ ద్వారా మంగళవరం వీల్ చైర్ అందించారు. ఈ సందర్భంగా కేవీపీఎస్ ములుగు మండల కార్యదర్శి జన్ను దేవేందర్ మాట్లాడుతూ ములుగు జిల్లా భూపాల్‌నగర్ గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబం ఆర్షం రవికి వీల్ సైకిల్ లేక ఇబ్బందుల గురయ్యాడని అన్నారు. అతనికి వీల్ చైర్ ఇవ్వడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు. అనంతరం డీడబ్ల్యూఓకు కృతజ్ఞతలు తెలిపారు.



రోడ్డు నిబంధనలు పాటిస్తే...

- ప్రమాదాలు నివారించొచ్చు
- జిల్లా రవాణాశాఖ అధికారి సంధాని

నవతెలంగాణ-గణపురం

రోడ్డు నిబంధనలు పాటిస్తే ప్రమాదాలు నివారించొచ్చని జిల్లా రవాణా శాఖ అధికారి సంధాని అన్నారు. జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవం-2025 పురస్కరించుకొని మంగళవారం కాకతీయ థర్మల్ పవర్ ప్లాంట్‌లో ఉద్యోగులకు రోడ్డు భద్రత అవగాహన సదస్సు, రోడ్డు భద్రత ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. రహదారి ప్రమాదాలకు ముఖ్య కారణాలు మానవ తప్పిదాలేనని అన్నారు. రోడ్డు నిబంధనలు పాటించకపోవడం వల్ల ఎక్కువ మరణాలు సంభవిస్తున్నాయని తెలిపారు. ఓవర్ స్పీడ్, ఓవర్ టేకింగ్, నెగ్లిజెంట్ అండ్ ర్యాష్ డ్రైవింగ్, డ్రంక్ అండ్ డ్రైవ్, సెల్‌ఫోన్ డ్రైవింగ్, హెల్మెట్ ధరించకపోవడం, సీట్ బెల్ట్ ధరించకపోవడం వల్లే ఎక్కువ ప్రమాదాలు సంభవిస్తున్నాయన్నారు. రోడ్డుపై నడిచే ప్రతి వ్యక్తి నిబంధనలు పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాకతీయ థర్మల్ పవర్ ప్లాంట్ సెక్యూరిటీ వింగ్ ఇన్‌చార్జి రఘుపతి, అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ సుందర్ లాల్, శ్రీనివాస్. కాకతీయ థర్మల్ పవర్ ప్లాంట్ ఉద్యోగులు పాల్గొన్నారు.



అనుమతి లేకుండా తాటి చెట్లు తొలగించొద్దు

- ఎక్సైజ్ ఎస్సై షేకు రబ్బాని

నవతెలంగాణ-చిట్యాల

ఎలాంటి అనుమతులు లేకుండా గీతా కార్మికులకు సంబంధించిన తాటి వనాన్ని తొలగిస్తే చర్యలు తీసుకుంటామని ఎక్సైజ్ ఎస్ఐ షేక్ రబ్బాని హెచ్చరించారు. మంగళవారం మండలంలోని ఒడితల గ్రామ శివారులో తాటి చెట్లను తొలగించగా విషయాన్ని ఎక్సైజ్ ఎస్ఐకి గీత కార్మికుల అధ్యక్షులు పరకాల రవి తెలిపారు. ఈ సందర్భంగా తాటివనాన్ని పరిశీలించి గీత కార్మికులతో మాట్లాడి దానికి కారకుపై చర్యలు తీసుకుంటామని రబ్బాని తెలిపారు. తాటివానాన్ని తొలగించాలంటే ఎక్సైజ్‌శాఖ అనుమతులు తీసుకోవాలని అన్నారు. లేదంటే కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గీతా కార్మికులు, ఎక్సైజ్‌శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

శారీరక దృఢత్వానికి క్రీడలు

- క్రీడా స్వాగత్ సమితి అధ్యక్షుడు సిరికొండ ప్రశాంత్

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్



మానసికోల్లాసానికి, శారీరిక దృఢత్వానికి క్రీడలు దోహదపడతాయని క్రీడా స్వాగత్ సమితి అధ్యక్షుడు సిరికొండ ప్రశాంత్ అన్నారు. మంగళవారం భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ స్టేడియంలో అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ భూపాలపల్లిశాఖ ఆధ్వర్యంలో పాఠశాల, కళాశాల స్థాయి క్రీడా పోటీలు నిర్వహించారు. సిరికొండ ప్రశాంత్ పాల్గొని మాట్లాడుతూ... విద్యార్థులు అన్ని రంగాల్లో ముందుండాలని సూచించారు. చదువుతోపాటు క్రీడలు ద్వారా ఉద్యోగం సాధించొచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన క్రీడల అధికారి చిర్ర రఘు, ఏబీవీపీ పూర్తి సమయ కార్యకర్త హర్ష వర్ధన్, ఎస్‌జిఎఫ్ఐ కార్యదర్శి రమేష్, ఏబీవీపీ రాష్ట్ర హాస్టల్ ఇన్‌చార్జి రాజు కుమార్, పీడీలు, వివిధ పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు.

రేషన్ కార్డు మంజూరు చేయాలి

- బాధితుడు అరిషం రాజు

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్



తనకు రేషన్ కార్డు మంజూరు చేయాలని భూపాలపల్లి మండలం నేరెడ్డిపల్లి గ్రామనికి చెందిన అరిషం రాజు ఆవేదన వ్యక్తం చేశాడు. మం గళవారం భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని కాకతీయ ప్రెస్ క్లబ్ కార్యాల యంలో విలేకరులతో రాజు మాట్లాడారు. ఇటీవల జరిగిన ప్రజా పాలన దరఖాస్తులలో రేషన్ కార్డు కొరకు దరఖాస్తు చేసుకోగా అధికారులు విచారణ చేసి ఎంపిక చేశారని అన్నారు. రేషన్ కార్డు అర్హుల జాబితాలో తన పేరును గ్రామ సభలో అధికారులు చదివి వినిపించారని చెప్పానరు. గ్రామంలోని ప్రజలందరూ ఎవరు తనకు అభ్యంతరం చెప్పలేదని అన్నారు. గ్రామం పంచాయతీ అధికారులు తిరిగి రీఎంక్వయిరీ చేసి వివక్షపూరితంగా అర్హుల జాబితా నుండి తన పేరును తొలగించి స్థిరాస్తులు, వాహనాలు కలిగిన అనర్హులను ఎంపిక చేశారని ఆవేదన వ్యక్తం చేశాడు. స్థానిక తహసీల్దార్ అధికారులు స్పందించి తనకు రేషన్ కార్డు మంజూరు చేయాలని అరిషం రాజు వేడుకున్నాడు.

ఇందిరమ్మ ఆత్మీయ భరోసాకు...

ఓసీత్రీ భూ నిర్వాసితులు దూరం

భూములు కోల్పోయినా..
రెవెన్యూ రికార్డు నుంచి తొలగని వైనం
ఉపాధి హామీ పనులు చేసినా...
లిస్టులో పేర్లు రాని వైనం
లబోదిబోమంటున్న నిరుపేద కూలీలు


(ఫైల్)

నవతెలంగాణ-గణపురం

గణపురం మండలంలోని పరుశురాంపల్లి, ధర్మరావుపేట, కొండంపల్లి, నగరంపల్లి, తదితర గ్రామాల ఓసీత్రీలో భూములు కోల్పోయిన భూ నిర్వాసితులు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకానికి దూరమయ్యారు. సింగరేణి ఓసీత్రీ పరిసర గ్రామాల ప్రజలు ఉపాధి హామీ పనులు చేశారు. ఒక్కొక్కరు 20 రోజులు నుండి వందరోజుల వరకు పనులు కూడా చేశారు. కానీ, ఇందిరమ్మ భరోసా లిస్టులో పేర్లు రాక పోవడంతో లబోదిబోమంటున్నారు. సింగరేణి ఓసీత్రీలో పలువురు రైతులు భూములు కోల్పోయారు. వారికి సింగరేణి సంస్థ నష్టపరిహారం కూడా చెల్లించింది. కానీ, రెవెన్యూ రికార్డుల నుండి భూములు కోల్పోయిన భూ నిర్వాసితుల పేర్లు తొలగించకపోవడంతో ఇందిరమ్మ రైతు భరోసా పథకంకు దూరమయ్యారు. ఇందిరమ్మ రైతు భరోసా పథకంకు ఉపాధి హామీ పనుల్లో దాదాపు 20 రోజులు పనిదినాలు చేసి ఉండాలి. వారి పేరు మీద గుంట భూమి కూడా రెవెన్యూ రికార్డులో ఉండొద్దని ప్రభుత్వం నిబంధనలు పెట్టింది. దీంతో ఓసీత్రీలో భూములు కోల్పోయిన భూనిర్వాసితులు ఈ పథకానికి దూరమయ్యారు. నిరుపేద కుటుంబాలకు చెందిన కుటుంబాలు ఉపాధి హామీ పనులు చేసినప్పటికీ భూములు లేనప్పటికీ రెవెన్యూ రికార్డులనుండి పేర్లు ఉండడంవల్ల తాము నష్టపోతున్నామని ఆ గ్రామ ఉపాధి కూలీలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వ స్పందించి తమకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసాలో పేర్లు నమోదు చేసి ఈ పథకాన్ని వర్తింపచేయాలని బాధితులు కోరుతున్నారు.

ఇందిరమ్మ ఆత్మీయ భరోసాలో మా పేర్లు ప్రకటించాలి



ఉపాధి హామీలో దాదాపు 43 రోజులు పని దినాలు చేశాను. సింగరేణి ఓసిత్రీలో భూములు కోల్పోయాను. ఆ భూములు రెవెన్యూ రికార్డునుండి తొలగించలేదు. దీంతో తమ పేరు ఇందిరమ్మ ఆత్మీయ భరోసాలో రాలేదు. తాను నిరుపేద కుటుంబానికి చెందిన వాడిని. గుంట భూమి కూడా లేదు. ఉన్న భూమి సింగరేణి లో పోయింది. కూలి నాలి చేసుకొని కుటుంబాన్ని పోషించుకుంటున్నాను. తనకు ఆత్మీయ భరోసా అందేలా చూడాలి.

-కుక్కమూడి భద్రయ్య పరుశురాంపల్లి

మినీ మేడారం జాతర పనులు పూర్తి చేయాలి

- ములుగు జిల్లా కలెక్టర్ టిఎస్ దివాకర
- అభివృద్ధి పనులను పరిశీలన



నవతెలంగాణ -తాడ్వాయి

మినీ మేడారం జాతర అభివృద్ధి పనులు సకాలంలో పూర్తి చేయాలని, ప్రతి పని నాణ్యతతో చేపట్టి శాశ్వతంగా నిలిచిపోయేలా ఉండాలని అధికారులను ములుగు జిల్లా కలెక్టర్ టీ ఎస్ దివాకర ఆదేశించారు. మంగళవారం మండలంలోని మేడారంలో జాతర అభివృద్ధి పనులను అధికారులతో కలిసి సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గత జాతరలో జరిగిన చిన్న చిన్న సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలని అన్నారు. గత 15 రోజులుగా భక్తుల రాక పెరిగిందని, ఫిబ్రవరి మొదటివారం నుంచి ప్రజల తాకిడి అధికం కానున్న సందర్భంలో అన్ని శాఖల అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. జంపన్న వాగు వద్ద మహిళా భక్తులు పుణ్య స్థానాలు ఆచరించిన అనంతరం దుస్తులు మార్చుకోవడానికి ప్రత్యేక షెడ్లు ఏర్పాటు చేయాలని, సందర్శకులకు అవసరమయ్యే పనులను త్వరగా చేపట్టేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పనుల్లో వేగం పెంచి ఫిబ్రవరి 3వ తేదీ వరకు పనులు పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక డిప్యూటీ తహసీల్దార్ జె సురేష్‌బాబు, ఎండోమెంట్ ఈవో రాజేంద్రం, ట్రైబల్ వెల్ఫేర్ ఈఈ వీరభద్రం, పంచాయతీరాజ్ అజయ్‌కుమార్, ఇరిగేషన్ ఈఈ నారాయణ, ఐబీ డీఈ ఎక్కడి సదయ్య, ఏఈఈ మమత, ప్రశాంత్, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు. కాగా మొదట మేడారంలోని సమ్మక్క సారలమ్మ వనదేవతలను దర్శించుకున్నారు. పూజారులు ఎండోమెంట్ అధికారులు డోలు వాయిద్యాలతో ఆలయ సాంప్రదాయాల ప్రకారం ఘనంగా స్వాగతం పలికారు. పసుపు, కుంకుమ, చీరే, సారే సమర్పించి ప్రత్యేక మొక్కులు చెల్లించారు.

కేసుల విచారణలో జాప్యం తగదు

- జయశంకర్ భూపాలపల్లి

జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే





నవతెలంగాణ-భూపాలపల్లి

కేసుల విచారణలో జాప్యం వహిస్తే సహించేది లేదని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పి కిరణ్ ఖరే అన్నారు. మంగళవారం జిల్లా పోలిస్ కార్యాలయంలో పోలిస్ అధికారులతో నిర్వహించిన నేర సమీక్షా సమావేశంలో ఎస్పీ మాట్లాడారు. ప్రతీ కేసులో 'క్వాలిటీ ఆఫ్ ఇన్వెస్టిగేషన్' ద్వారా నేరస్తులకు శిక్షపడేలా చేసి బాధితులకు న్యాయం చేకూర్చాలని సూచించారు. పెట్రోలింగ్, బ్లూ కోల్ట్స్ వాహనాలతో అధికారులు, విజుబుల్ పోలీసింగ్ నిర్వహించాలని అన్నారు. మహిళలకు వ్యతిరేకంగా జరిగే నేరాలను అదుపు చేస్తూ సత్వరమే స్పందించాలని తెలిపారు. అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లాలోని ప్రతి పోలిస్‌స్టేషన్ పరిధి అన్ని ప్రదేశాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకునేలా చర్యలు చేపట్టాలని తెలిపారు. దొంగతనం కేసుల్లో అధునాతన సాంకేతికతను ఉపయోగించి నేరస్తులను పట్టుకుని సొత్తును రికవరీ చేసి బాధితులకు త్వరతగతిన అందేలా చూడాలన్నారు. సైబర్ నేరాల బారిన పడకుండా అవగాహనా కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని కోరారు. జిల్లా వ్యాప్తంగా సైబర్ నేరాల్లో నగదును కోల్పోయి, భాధితులు వెంటనే స్పందించి ఫిర్యాదు చేసిన పుడు తక్షణమే స్పందించి వారికి అండగా ఉండాలని సూచించారు. ప్రతి పోలిస్‌స్టేషన్ పరిధిలో ఎక్కువగా రోడ్డు ప్రమాదాలు జరిగే ప్రదేశాలను గుర్తించి వాటి నివారణ చర్యలు చేపట్టాలని సూచించారు. పెండింగ్ కేసుల సత్వర పరిష్కారానికి న్యాయాధికారులతో సమన్వయం పాటిస్తూ బాధితులకు న్యాయం చేకూరేలా పని చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పి బోనాల కిషన్, భూపాలపల్లి డీఎస్పీ సంపత్‌రావు, కాటారం డీఎస్పీ రామ్మోహన్ రెడ్డి, వర్టికల్ డీఎస్పీ నారాయణనాయక్, జిల్లా పరిధి సీఐలు, ఎస్ఐలు పాల్గొన్నారు.

పాఠశాలకు పూర్వ విద్యార్థుల చేయూత



నవతెలంగాణ-టేకుమట్ల

టేకుమట్ల మండలం గర్మిళ్లపల్లి గ్రామం జెడ్పీహెచ్ఎస్ 1987- 88 10వ తరగతి బ్యాచ్ పూర్వ విద్యార్థులు గత నెల డిసెంబర్ 29న ఆత్మీయసమ్మేళనం నిర్వహించుకున్నారు. పాఠశాలకు శాశ్వత సహాయం చేయాలని ఏకగ్రీవంగా నిర్ణయించారు. నెల రోజుల లోపే దాదాపు రూ.40వేల విలువైన మినరల్ వాటర్ ప్లాంట్‌ను ఏర్పాటుచేశారు. మంగళవారం బ్యాచ్ సభ్యులు రమాదేవి, రవీంద్రచారి వచ్చి ప్యూరిఫైయర్ మిషన్‌ను ప్రారంభించారు. ఇంత గొప్ప సాహసం చేసి పిల్లల దాహార్తిని తీర్చినందుకు ప్రధానోపాధ్యాయులు ప్రభాకర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ ఏనుగు తిరుమల లచ్చిరెడ్డి, మాజీ ఉపసర్పంచ్ పుప్పాల రాజు, గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు దాసారపు సదానందం కృతజ్ఞతలు తెలిపారు. ఉపాధ్యాయులు మల్లయ్య, గంపల స్వామి, రామ్ చందర్, దేవేందర్, పూర్వ విద్యార్థులు నేరెళ్ల తిరుపతి, నిడిగొండ వెంకట్ స్వామి,పెరకారి రమాదేవి, తదితరులు పాల్గొన్నారు.



'లీబర్టీ'లో న్యాయ విజ్ఞాన సదస్సు

నవతెలంగాణ -ములుగు

ములుగు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో మంగళవారం జాకారం గ్రామ సమీపంలోని లీబర్టీ హైస్కూల్‌లో మంగళవారం న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ముఖ్య అతిథిగా చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ మేకల మహేందర్ పాల్గొని మాట్లాడుతూ మోటర్ వెహికిల్ చట్టం,విద్యాహక్కు చట్టం, బాల్య వివాహ నిరోధక చట్టం, బాలకార్మికుల చట్టాలు, ఉచిత న్యాయ సలహాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ బానోత్ స్వామిదాస్, అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ రాచర్ల రాజ్‌కుమార్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

క్రికెట్‌లో 'త్రిష' ప్రతిభ హర్షణీయం

నవతెలంగాణ-వెంకటాపురం



ఏజెన్సీ ముద్దు బిడ్డ, భద్రాచలం వాసి గొంగడి త్రిష మహిళల అండర్-19 ప్రపంచ కప్ క్రికెట్ పోటీల్లో మంగళ వారం స్కాట్ లాండ్‌తో జరిగిన మ్యాచ్‌లో 110 పరుగులు సాధించడం హర్షణీయమని బీఆర్ఎస్ మండల అధ్యక్షులు గంపా రాంబాబు అభినందించారు. ప్రపంచ కప్ పోటీలో సెంచరి సాధించిన మొదటి మహిళగా భద్రాచలం కుచెందిన త్రిష చరిత్ర సృష్టించారు అన్నారు. త్రిష ఉన్నతస్థాయిలో రాణించి ఉత్తమ ప్రతిభ కనబరుస్తూ మహిళ సీనియర్ జట్టులో దేశం తరుపున ప్రాతినిధ్యం వహించాలని కోరారు.



బాలరాజు కుటుంబానికి కాంగ్రెస్ పరామర్శ

నవతెలంగాణ-గోవిందరావుపేట

మండలంలోని కర్లపల్లి గ్రామానికి చెందిన పెండేకట్ల బాలరాజు నానమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందింది. మంగళవారం బాధిత కుటుంబాన్ని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పాలడు వెంకటకృష్ణ పరామర్శించి ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా వెంకటకృష్ణ మాట్లాడుతూ బాలరాజు నానమ్మ సమ్మక్క మృతి బాధాకరమని అన్నారు. కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని ఆర్థికసాయం అందించారు. ఈ కార్యక్రమంలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రసపుత్ సీతారాంనాయక్, జిల్లా అధికార ప్రతినిధి జెట్టి సోమయ్య, మండల ప్రధాన కార్యదర్శి తేళ్ల హరిప్రసాద్, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు చింత క్రాంతి, మహిళా కాంగ్రెస్ మండల అధ్యక్షురాలు మద్దాలి నాగమణి, ఈక జగ్గారావు, తుమ్మల శివ, రాంబాబు తదితర నాయకులు పాల్గొన్నారు.

సెమిష్టర్ విధానం అమలు చేయాలి

- ఆకునూరి మురళికి పీఆర్‌టీయూ వినతి

నవతెలంగాణ-ఏటూరునాగారం ఐటీడీఏ

సెమిష్టర్ విధానం అమలు చేయాలని పీఆర్‌టీయూ జిల్లా అధ్యక్షుడు కొయ్యడ సురేందర్, ప్రధాన కార్యదర్శి రామన్ననాయక్ కోరారు. మంగళవారం హైదరాబాద్‌లో తెలంగాణ విద్యాకమిషన్ ఆకునూరి మురళికి పలు అంశాలపై వినతి పత్రాన్ని అందజేశారు. ఎఫ్ఆర్ఎస్ కంటె మెరుగైన విధానం కల్పించాలని, తరగతి గదిలో మొబైల్ నిషేదం విధించాలని, వ్యవసాయ రంగం, విద్యారంగాలకు అత్యంత ప్రాధాన్యత కల్పించాలని కోరారు. కాగా ఆకునూరి మురళి స్పందించి మంత్రిమండలి దృష్టికి తీసుకెళ్తామన్నారు.



31న గుండె సంబంధిత ఉచిత పరీక్షలు

- జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఎన్ గోపాల్‌రావు

నవతెలంగాణ- ములుగు

హైదరాబాద్ అపోలో ఆస్పత్రి సహకారంతో గుండెకు సంబంధించిన నిపుణుల డాక్టర్లతో ఎంజీఎం ఆస్పత్రి వరంగల్‌లో వ్యాధి నిర్ధారణ క్యాంపు ఈనెల 31న నిర్వహిస్తున్నట్టు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఎస్ గోపాల్‌రావు మంగళవారం తెలిపారు. వరంగల్ ఎంజీఎం డీఈఐసీ ఆర్బిఎస్కెలో ఉదయం 9.30 గంటల నుండి సాయంత్రం 4.30గంటల వరకు పరీక్షలు చేస్తారని తెలిపారు. శిశువు నుండి 19 సంవత్సరాల లోపు ఉన్న పిల్లల వివరాలు ఆర్బిఎస్కె బృందాలకు తెలిపితే ఎంజీఎంకు తీసుకెళ్తారని అన్నారు. ఈ వైద్య శిబిరంను ములుగు జిల్లా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆర్బిఎస్కె ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ రణధీర్, ఆర్బిఎస్కె కోఆర్డినేటర్ డాక్టర్ నరహరి, ఆర్బిఎస్కె వైద్యులు పాల్గొన్నారు.

ప్రజలకు వైద్య సేవలు అందించాలి

- జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్స్ డాక్టర్ రణధీర్, డాక్టర్ పవన్‌కుమార్

నవతెలంగాణ- ములుగు



జాతీయ నాణ్యత ప్రమాణాలతో కూడిన వైద్య సేవలను ప్రజలకు అందిం చాలని జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్స్ డాక్టర్ రణధీర్, డాక్టర్ పవన్‌కుమార్ తెలిపారు. మంగళవారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయ సమావేశ మందిరంలో ఆయు ష్మాన్ ఆరోగ్య మందిర్ మిడ్‌లెవల్ హెల్త్ ప్రొవైడర్స్, ఆరోగ్య కార్యకర్తలకు నాణ్యత ప్రమాణాలతో కూడిన వైద్య సేవలు అందించేందుకు ఒక్కరోజు శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా వారు పాల్గొని మాట్లాడారు. గ్రామస్థాయిలో ప్రజలకు ఆరోగ్య కార్యకర్తల ద్వారా ఇచ్చే ఆరోగ్య కార్యక్రమాలు, సేవలు మెరుగుపడి వైద్య ఆరోగ్య శాఖపై నమ్మకం పెంపొందించే దిశగా శిక్షణ కార్యక్రమం ఉపయోగపడుతుందని తెలిపారు. కుటుంబ నియంత్రణ, సంక్రమిత, అసంక్రమిత వ్యాధులు, రోగి హ క్కులు భద్రతపై సమగ్ర శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డీపీఓ చిరంజీవి, డిక్యూఏఎం శరత్, డీఈఎంఓ సంపత్, హెచ్ఈఓ సురేష్ బాబు, ఎంఎల్‌హెచ్‌పీఎస్, ఏఎన్ఎంలు పాల్గొన్నారు.



ఆరోగ్యానికి అత్యంత ప్రాధాన్యతనివ్వాలి

- ఫిజియోథెరపీ కౌన్సిలర్ డాక్టర్ రోని ఓనీసీమస్

నవతెలంగాణ-గోవిందరావుపేట

ఆరోగ్యానికి ప్రతి ఒక్కరూ అత్యంత ప్రాధాన్యతను ఇవ్వాలని ఫిజియోథెరపీ కౌన్సిలర్ డాక్టర్ రోనివోని సమస్త అన్నారు. మంగళవారం మండలంలోని పస్రా గ్రామంలో సుందరయ్యనగర్‌లో సేవా భారతి ఆధ్వర్యంలో హెల్త్ ఎడ్యుకేషన్ కార్యక్రమం నిర్వహించారు. రోనివోనిసిమస్ హాజరై మాట్లాడారు. దేశవ్యాప్తంగా సేవా భారతి ఆధ్వర్యంలో వయోజనులకు విద్యతోపాటు ఆరోగ్య సంరక్షణ పై అవగాహన కల్పిస్తున్నామని అన్నారు. వయోజనులకు చదవడం, రాయడం నేర్పుతున్నామని అన్నారు. పరిసరాల పరిశుభ్రత, ఆహారపు అలవాట్లు తదితర అంశాలపై వివరించారు. అనంతరం ఆర్ఎంపీ వైద్యులు శ్యాంబాబు గాలీ, నీరు కలుషితం, ఆహారం కల్తీల వల్ల జరిగే అనర్థాలపై వివరించారు. సేవా భారతి కోఆర్డినేటర్ నల్ల ప్రవీణ్ మాట్లాడుతూ పెరటి తోటల్లో కూరగాయలను క్రిమి సంహారకాలు లేకుండా పండించాలని అన్నారు. సేవా భారతి సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అనంతరం వయోజనులందరికీ పలుకలు బలపాలు, పుస్తకాలు, కూరగాయ విత్తనాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం ఇన్‌చార్జి రవిగాంజి, ట్యూటర్ శిభారాము, తదితరులు పాల్గొన్నారు.

సాంకేతిక పరిజ్ఞానంపై అవగాహన తప్పనిసరి

- ములుగు ఎస్సై-2 బి రామకృష్ణ

నవతెలంగాణ- ములుగు

సాంకేతిక పరిజ్ఞానంపై విద్యార్థులు తప్పనిసరిగా అవగాహన కలిగి ఉండాలని ఎస్సై-2 బి రామకృష్ణ అన్నారు. ములుగు జిల్లా కేంద్రంలోని బాలాజీ ఇంటిగ్రేటెడ్ టీచింగ్ స్కూల్‌లో విద్యార్థులకు మంగళవారం సైబర్ క్రైమ్,డ్రగ్స్‌పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెరుగుతున్న సాంకేతిక పరిజ్ఞానంతో రాబోయే దుష్ప్రభావాలను ఎలా ఎదుర్కోవాలో వివరించారు. మొబైల్ ఆప్‌లతో అసంబంధిత లింకులు ఓపెన్ చేయవద్దని తెలిపారు. యువత డ్రగ్స్‌కు బానిస కావడం వల్ల పూర్తిగా కేంద్రీయ నాడీ వ్యవస్థ దెబ్బతింటుందని అన్నారు. వీటిపై ఎలాంటి సందేహాలు, సలహాలు ఉన్నా పాఠశాలస్థాయిలో ఉపాధ్యాయులకు, పోలీస్ హెల్ప్ లైన్లకు సమాచారం అందించాలని సూచించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ కొలగాని రజనీకాంత్, అధ్యాపకులు సుకృత, శిరీష, రంజిత్ రెడ్డి, సురేష్, రతన్‌సింగ్, పోలీస్ సిబ్బంది బిక్షపతి, తదితరులు పాల్గొన్నారు.



సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి సీతక్క చిత్ర పటాలకు పాలాభిషేకం

- రైతు భరోసా పట్ల జీవంతరావుపల్లి రైతుల హర్షం

నవతెలంగాణ- ములుగు



రైతు భరోసా వేసినందుకు ములుగు మండలం జీవంతరావుపల్లి గ్రామంలో మంగళవారం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మంత్రి సీతక్క చిత్రపటాలకు గ్రామ రైతులు పాలాభిషేకం చేశారు. ఈ నెల 26న భారత రాజ్యాంగం ఆమోదం తెలిపిన రోజు నాలుగు సంక్షేమ పథకాలను జీవంతరావుపల్లి గ్రామంలో ప్రారంభించడం సంతోషంగా ఉందని గ్రామ రైతులు, గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. రైతు భరోసా డబ్బులు తమ ఖాతాల్లో జమ చేసినందుకు సంబరాలు జరుపుకున్నారు. జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ భానోత్ రవి చందర్ పాల్గొని మాట్లాడుతూ.. గత ప్రభుత్వం 10 ఏండ్లు అధికారంలో ఉండి రైతులను, పేదలను పట్టించుకున్న పాపాన పోలేదని అన్నారు. రేషన్ కార్డులు కూడా అందించలేని దద్దమ్మ పరిపాలన చేశారని అన్నారు. నేడు ప్రజా ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం కాలంలోనే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రూ.500కే గ్యాస్, 200 యూనిట్లు ఉచిత కరెంట్, రైతులకు రుణ మాఫీ, నిరుద్యోగులకు ఉద్యోగాలు, మెగా డీఎస్సీ నిర్వహించి ప్రభుత్వ ఉద్యోగాలు, మళ్ళీ ఇప్పుడు కొత్తగా రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, కొత్త రేషన్ కార్డులు అమలు చేసిందని అన్నారు. జీవంతరావుపల్లి గ్రామంలో మొదటగా నాలుగు సంక్షేమ పథకాలు ప్రారంభించినందుకు సీఎం, మంత్రి సీతక్కకు, ములుగు జిల్లాకు సహకరిస్తున్న కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి అంగోత్ వంశి క్రిష్ణ, ఎస్టి సెల్ ములుగు మండల అధ్యక్షుడు దేవ్‌సింగ్ పాల్గొన్నారు.

అభివృద్ధిలో పాలకుర్తికి ప్రాధాన్యత ఇవ్వాలి : ఎమ్మెల్యే

నవతెలంగాణ-పాలకుర్తి



అభివృద్ధి, సంక్షేమ పథకాల్లో పాలకుర్తి నియోజకవర్గానికి ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వాలని ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి మంగళవారం సీఎం రేవంత్‌రెడ్డిని కోరారు. విదేశీ పర్యటన ముగించుకొని భారీ పెట్టుబడులతో ఇటీవలే రాష్ట్రానికి చేరుకున్న సీఎం రేవంత్‌రెడ్డిని ఉమ్మడి జిల్లాలోని ఎమ్మెల్యేలతో కలిసి పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి పుష్పగుచ్ఛాన్ని అందజేసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పాలకుర్తి నియోజకవర్గంలో పెండింగ్ పనుల పరిష్కారం కోసం ప్రత్యేక దృష్టిసారించి అధిక నిధులు కేటాయించాలని కోరినట్లు తెలిపారు. విదేశీ పర్యటనలో రాష్ట్రఅభివృద్ధికి భారీ పెట్టుబడుల పట్ల హర్షం వ్యక్తం చేశారు.

సాల్వాపూర్ గ్రామంలో సంబరాలు

నవతెలంగాణ-బచ్చన్నపేట



మండలంలోని సాల్వాపూర్‌లో కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో సంబరాలు అంబరాని అంటాయి. సీఎం రేవంత్ రెడ్డి, డిసిసి అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాపరెడ్డి చిత్రపటాలకు బచ్చన్నపేట మండల అధ్యక్షుడు నూకల బాల్రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షుడు బత్తిని వెంకటేష్ గౌడ్, సీనియర్ నాయకుడు మ్మాజీ సర్పంచ్ హరిబాబు గౌడ్ లు కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగావారు మాట్లాడుతూ సాల్వాపూర్ గ్రామాన్ని పైలెట్ గ్రామపంచాయతీగా సెలెక్ట్ చేసి లబ్ధిదారులకు నాలుగు సంక్షేమ పథకాలు అందజేసినందుకు సీఎం రేవంత్‌రెడ్డికి, డిసిసి అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. మండలంలో మారుమూల గ్రామమైన సల్వాపూర్ గ్రామాన్ని గుర్తించి, పథకాలు అందరికీ అందించినందుకు కాంగ్రెస్ పార్టీకి, కాంగ్రెస్ ప్రభుత్వానికి రుణపడి ఉంటామని అన్నారు. మండల అధ్యక్షుడు నూకల బాల్రెడ్డి యూత్ అధ్యక్షుడు ఎద్దు హరీష్‌లను శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల యూత్ అధ్యక్షుడు ఎద్దుహరీష్, జిల్లెల్ల దయాకర్‌రెడ్డి, ఆముదాల మల్లారెడ్డి, గిద్దెల రమేష్, కోడూరి మహాత్మాచారి, మండల యువ నాయకుడు బోయిని కొండ స్వామి, నీల రమేష్ ,గ్రామ యూత్ అధ్యక్షుడు గీస సతీష్ ,కీసరి రమేష్, క్రోతోజు బాల్‌చారి, నడి గొట్టు శ్రీకాంత్, గర్నపల్లి అంజనేయులు, చీర్ల వెంకటమ్మ కుమార్ ,వల్లూరి మంజుల రవి, కుక్కలఐలయ్య పడాల చిన్న నరసయ్య, కొంచెం చంద్రయ్య, తీగుళ్ళ హరిబాబు ,గర్నపల్లి నరేందర్, చీర్ల మహేష్ ,సింగారం బాలయ్య ,తీగుళ్ళ కిష్టయ్య, బోయిన విగ్నేష్, మాస పేట నాగయ్య , కష్ట ,మహేష్, హరిబాబు, కడారి లింగమ్మ, సుశీల ,పార్వతమ్మ, సంధ్య తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు ప్రైవేటు వాహనాలను ఆశ్రయించవద్దు

పాలకుర్తి సీఐ మహేందర్ రెడ్డి

18 మంది విద్యార్థులతో వెళుతున్న ఆటో సీజ్

నవతెలంగాణ-పాలకుర్తి



విద్యార్థిని, విద్యార్థులు ప్రైవేటు వాహనాలను ఆశ్రయించరాదని పాలకుర్తి సీఐ గట్ల మహేందర్ రడ్డి సూచించారు. పాలకుర్తి ఉన్నత పాఠశాలలో చదివే 18 మంది విద్యార్థిని, విద్యార్థులను తరలిస్తున్న ఆటోను మండలంలోని దర్దేపల్లి, కొండాపురం గ్రామాల మధ్య తనిఖీ చేసి ఆటోను సి చేసి ఆటోడ్రైవర్ పై కేసు నమోదు చేశారు. ఈసందర్భంగా సిఐ మహేందర్ రెడ్డి మాట్లాడుతూ నిబంధనలకు విరుద్ధంగా ఆటోలు ఓవర్ లోడ్ తో విద్యార్థులను, ప్రయాణికులను తరలిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. పాఠశాలలకు వెళ్లే విద్యార్థులు అనుమతులు లేని వాహనాల్లో వెళ్లకుండా విద్యార్థుల తల్లిదండ్రులు దష్టి పెట్టాలని సూచించారు. ఆటో డ్రైవర్లు నిబంధనలను అతిక్రమిస్తే చర్యలు తప్పవన్నారు. విద్యార్థులు ఆటోలలో వెళ్లి తమ బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోరాదని సూచించారు.

మహిళ అదృశ్యం

నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్

మండలంలోని ఇప్పగూడెం గ్రామానికి చెందిన పేరబోయిన కొమురమ్మ (40) ఇంట్లో నుండి మంగళవారం మధ్యాహ్నం 3 గంటల సమయంలో తల్లి గారిట్లైన తమ్మడ పల్లికి వెళ్తున్నానని ఇంట్లోని కుటుంబసభ్యులకు చెప్పి, బస్సు ఎక్కి వెళ్లిందని కుటుంబ సభ్యులు తెలిపారు. అప్పుడప్పుడు మతిస్థిమితం లేకుండా ప్రవర్తిస్తుందని అన్నారు. పసుపు రంగు చీర, పచ్చ రంగు జాకెట్ దుస్తులు ధరించినట్లు తెలిపారు. ఆచూకీ తెలిసిన వారు 9963162159, 9676060190 సమాచారం ఇవ్వగలరని కుటుంబ సభ్యులు కోరారు.

మున్సిపాలిటీ ఏర్పాటుపై హర్షాతిరేకాలు

సీఎం, ఎంపీ, ఎమ్మెల్యే చిత్రపటాలకు పాలాభిషేకం

నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్



శివునిపల్లి, చాగల్లు, స్టేషన్ ఘనపూర్ గ్రామాలను కలుపుకొని స్టేషన్ ఘనపూర్ మున్సిపాలిటీగా ఏర్పాటైన సందర్భంగా కాంగ్రెస్ శ్రేణులు చింత కుంట్ల నరేందర్‌రెడ్డి, పోగుల సారంగ పాణి, బెలిదే వెంకన్న ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలిసి బాణాసంచా కాల్చి, మిఠాయిలు పంచుకుని సంబరాలు జరుపుకున్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఎంపీ కడియం కావ్య, ఎమ్మెల్యే కడియం శ్రీహరి చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. నూతనంగా బాధ్యతలు చేపట్టిన కమిషనర్ నిమ్మ క్రిష్ణారెడ్డికి కాంగ్రెస్ శ్రేణులు శాలువాతో ఘనంగా సన్మానించారు. మున్సిపాలిటీ ఏర్పాటుకు కృషిచేసిన ఎమ్మెల్యే కడియం శ్రీహరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈకార్యక్రమంలో గన్ను నర్సింహులు, చింత ఎల్లయ్య, సింగపురం వెంకటయ్య, కొలిపాక సతీష్, కిషన్ రాజ్, తెల్లాకుల రామక్రిష్ణ, జీడి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

కుమార్తె వివాహానికి సీఎంకు మొగుళ్ల ఆహ్వానం

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్



ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డిని మంగళవారం ఆయన నివాసంలో కలిసి కూతురు వివాహానికి ఆహ్వానించారు. 2025 ఫిబ్రవరి 14 జరిగే వివాహ వేడుకలకు ముఖ్యమంత్రిని, కుటుంబ సభ్యులను ఆహ్వానించారు.

మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు

నవతెలంగాణ-కొడకండ్ల

తాగి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తప్పవని స్థానిక ఎస్సై చింత రాజు అన్నారు. పెట్రోలింగ్లో భాగంగా డ్రంక్ అండ్ డ్రైవ్ లో తుంగతుర్తి మండల కేంద్రం చెందిన బోనాల యాకయ్యకు డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో 1500 జరిమానాతోపాటు రెండు రోజుల జైలు శిక్ష విధించినట్లు ఆయన తెలిపారు. వాహనదారులు మద్యం తాగి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

ఎరువుల దుకాణం ప్రారంభం

నవతెలంగాణ-స్టేషన్ ఘనపూర్

ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం సారథ్యంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి రామారావు ముఖ్య అతిథిగా పాల్గొని ఎరువుల అమ్మక దుకాణంను పీఏసీఎస్ అధ్యక్షులు దూదిపాల నరేందర్ రెడ్డితో కలిసి మంగళవారం ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సొసైటీలో ఎరువుల విక్ర యం నిర్విరామంగా కొనసాగాలని ఆకాంక్షించారు. రైతులకు ఎలాంటి ఇబ్బం దులు కలగకుండా ఎరువుల కొరత రాకుండా చూసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఏడీఏ వసంత సుగుణ, మండల వ్యవసాయ అధికారి చంద్రన్‌కుమార్, జిల్లా వ్యవసాయ టెక్నికల్ అధికారి నిర్మల, డీసీసీ బ్యాంక్ మేనేజర్ మహబూబాబీ, సీఈఓమగ్దుమ్‌అలీ, డైరెక్టర్లు సొసైటీ సిబ్బంది పాల్గొన్నారు.



పరిశ్రమలను స్థాపించేందుకు దృష్టిసారించాలని మంత్రికి వినతి

నవతెలంగాణ-పాలకుర్తి



పాలకుర్తి నియోజకవర్గం లో పరిశ్రమలను స్థాపించేందుకు ప్రత్యేక దష్టి పెట్టడంతో పాటు ఐటీ రంగాన్ని ప్రోత్సహించేందుకు కషి చేయాలని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి పరిశ్రమలు, ఐటి శాఖల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబును కోరారు. మంగళవారం హైదరాబాదులో గల మంత్రి నివాసంలో మంత్రిని కలిసిన ఝాన్సీ రెడ్డి పాలకుర్తి నియోజకవర్గం లో పరిశ్రమలతో పాటు ఐటీ రంగాన్ని ప్రోత్సహించేందుకు దష్టి పెట్టాలని కోరుతూ వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఝాన్సీ రెడ్డి మాట్లాడుతూ ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి సహకారంతో పాలకుర్తి నియోజకవర్గం వర్గాన్ని అభివద్ధి చేస్తున్నామని తెలిపారు. పరిశ్రమలను స్థాపించి ఐటీ రంగాన్ని ప్రోత్సహిస్తే పాలకుర్తి నియోజకవర్గం లోని యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు దోహదపడతాయని వివరించామన్నారు. స్పందించిన మంత్రి పాలకుర్తి నియోజకవర్గం లో పరిశ్రమలను స్థాపించేందుకు, ఐటీ రంగాన్ని ప్రోత్సహించేందుకు చర్యలు చేపడతామని భరోసా ఇచ్చారని అన్నారు.

రైతును రాజును చేయడం కాంగ్రెస్‌కే సాధ్యం





నవతెలంగాణ-పాలకుర్తి

రైతు సంక్షేమానికి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉందని, రైతును రాజును చేయడం కాంగ్రెస్ పార్టీకే సాధ్యమని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ అన్నారు. రైతుల ఖాతాల్లో రైతు భరోసా డబ్బులు జమ కావడంతో ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి, కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్చార్జి హనుమాండ్ల ఝాన్సీరెడ్డి ఆదేశాల మేరకు మంగళవారం మండల కేంద్రంలో గల రాజీవ్ చౌరస్తాలో సీఎం చిత్రపటానికి పాలకుర్తి ఐలమ్మ మార్కెట్ కమిటీ చైర్ ర్సన్ లావుడియా మంజుల భాస్కర్‌నాయక్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గిరాగానే కుమారస్వామిగౌడ్‌తో కలిసి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా సత్యనారాయణ మాట్లాడుతూ తెలంగాణలో రైతు రాజ్యాన్ని నిర్మించేందుకే సీఎం రేవంత్ రెడ్డి రైతు పక్షపాతిగా రైతుల హదయాల్లో నిలిచాడని తెలిపారు. రైతులు వేసిన పంటలకు పెట్టుబడి సహాయంగా రైతు భరోసా నిధులను విడుదల చేసి రైతుల ఖాతాల్లో జమ చేశారని తెలిపారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో రైతుకు భరోసా ఉంటుందన్నారు. గత పాలకులు రైతుబంధు పేరుతో ప్రభుత్వ ఖజానాను లూటీ చేసిందని విమర్శించారు. బిఆర్ఎస్ పాలనలో రైతులు కన్నీరు పెట్టారని విమర్శించారు. ఎద్దు ఏడ్చిన వ్యవసాయం, రైతు ఏడ్చిన రాజ్యం చరిత్రలో మనుగడ సాధించ లేదన్నారు. రైతులందరూ సంఘటితమై 2023 అసెంబ్లీ ఎన్నికల్లో బిఆర్ఎస్ ప్రభుత్వానికిగుణపాఠం చెప్పారని అన్నారు. రైతుల ఖాతాల్లో రైతు భరోసా డబ్బులు జమ కావడంతో ప్రతిపక్షాలు జీర్ణించుకోవడంలేదని ఆరోపించారు. ప్రజలకు ఇచ్చిన హామీలన్నింటినీ అమలు చేసేందుకు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కత నిశ్చయంతో ఉందని, పదేళ్లలో బిఆర్ఎస్ ప్రభుత్వం చేయని సంక్షేమ పథకాల అమలును, ఏడాదిలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అమలు చేసి సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ ప్రజలకు జనరంజక పాలన అందిస్తుందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు జలగం కుమార్ మాజీ ఎంపీపీలు గడ్డం యాకసోమయ్య, కారుపోతుల శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి బైరు భార్గవ్,కమ్మగారి నాగయ్య గౌడ్, గంగు కృష్ణమూర్తి, పెనుగొండ రమేష్, గాదపాక ఎల్లయ్య పన్నీర్ వెంకన్న, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు గాదపాక భాస్కర్, బీసీ సెల్ మండలాధ్యక్షులు బైకాని ఐలేష్, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు బండిపెళ్లి మనెమ్మ తదితరులు పాల్గొన్నారు.

గత ప్రభుత్వంలో రైతులకు ఎలాంటి లబ్ది జరగలేదు

స్టేషన్ ఘనపూర్ : బీఆర్ఎస్ ప్రభుత్వ హయంలో రైతులకు ఎలాంటి లబ్ది జరగలేదని, కానీ ప్రజా ప్రభుత్వంలో రైతన్న సంక్షేమం కోసం కృషి చేస్తుంటే అడ్డుకోవడం సరికాదని రాష్ట్ర రైస్ మిల్లర్ల ఉపాధ్యక్షులు, రూరల్ జిల్లా అధ్యక్షులు బెలిదే వెంకన్న విమర్శించారు. మంగళవారం ఆయన మండలంలోని తానేదార్ పల్లిలో జరిగిన రైతు భరోసా సంబరాల్లో పాల్గొన్నారు. సీఎం రేవంత్ రెడ్డి, ఎంపీ కడియం కావ్య, ఎమ్మెల్యే కడియం శ్రీహరి చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ప్రభుత్వ నిర్ణయం పట్ల కతజ్ఞత తీర్మానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదల కోసం పనిచేస్తున్న తమ ప్రభుత్వంపై బురద జల్లే ప్రయత్నం చేయడం సరికాదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం జనవరి 26 నుంచి రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కార్యక్రమాలనుఅమలు చేస్తున్నదని తెలిపారు. ఇచ్చిన మాటను నిలబెట్టుకోవడం కాంగ్రెస్ నైజం అన్నారు. కేవలం థానేధార్ పల్లిలో 730 మంది రైతుల ఖాతాల్లో సుమారు 92లక్షల పైగా రైతు భరోసా డబ్బులు జమ అయ్యాయని పేర్కొన్నారు. ఇప్పటికైనా బీఆర్ఎస్, బీజేపీ పార్టీలు అస త్య ప్రచారాలు చేయడం మానుకోవాలని సూచించారు. ఈకార్యక్ర మంలో ఏఎంసి ఛైర్మన్ జూలుకుంట్ల లావణ్య శిరీష్ రెడ్డి, మండల అధ్యక్షులు శిరీష్ రెడ్డి, ఏఎంసి డైరెక్టర్ కుమారస్వామి, నాయకులు మంతెన ఇంద్రసేనా రెడ్డి, దుం పల పద్మారెడ్డి, సురేష్, ఆకుల క్రిష్ణంరాజు, గజవెల్లి రమేష్ పాల్గొన్నారు.

రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం

కొడకండ్ల : కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం గణతంత్ర దినోత్సవం తర్వాత వ్యవసాయ రైతులకు రైతు భరోసా ఇస్తామని మాట ఇచ్చి రైతుల ఖాతాల్లో రైతు భరోసా జమ చేసినందున పాలకుర్తి ఎమ్మెల్యే యశశ్విని రెడ్డి ఇన్చార్జి ఝాన్సీ రెడ్డి ఆదేశాల మేరకు మంగళవారం బస్టాండ్ చౌరస్తాలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలకుర్తి ఎమ్మెల్యే అశేషని రెడ్డి చిత్రపటాలకు మండల పార్టీ అధ్యక్షుడు సురేష్ నాయక ఆధ్వర్యంలో పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు ఎవరైనా అధైర్య పడాల్సిన పనిలేదని విడుదలవారీగా రైతులు సాగు చసిన భూములకు మార్చి 31 వ తారీకు వరకు రైతు భరోసా అందరి ఖాతాల్లో జమ చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో అందే యాకయ్య, రాజేష్ నాయక్ కొడకండ్ల మండల యూత్ అధ్యక్షుడు యాకేష్ యాదవ్ కాంగ్రెస్ పార్టీ కొడకండ్ల పట్టణ అధ్యక్షుడు రవీందర్ వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్లు వివిధ గ్రామాలకు చెందిన కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

రైతు భరోసా రైతులకు వరం

దేవరుప్పుల : ఇచ్చిన మాట ప్రకారం వ్యవసాయం చేసే ప్రతి రైతుకు ఆర్థిక చేయూత కల్పించాలని రైతు భరోసా పథకంను ప్రారంభించడం ఆనందదాయకం అని మండల కాంగ్రెస్ నాయకులు అన్నారు .ఈ సందర్భంగా మండల కేంద్రంలోని ప్రధాన కూడలిలో మండల పార్టీ అధ్యక్షుడు నల్ల శ్రీరాములు ఆధ్వర్యంలో సిఎం రేవంత్ రెడ్డి,ఎమ్మెల్యే యశస్విని రెడ్డి చిత్ర పటానికి పాలాభిషేకం నిర్వహించి బాణసంచా కాల్చి సంబరాలు జరుపుకున్నారు .ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు భువనగిరి యాకస్వామి ,కాసారపు ధర్మారెడ్డి ,పులిగిల్ల వెంకన్న ,కాడబోయిన గణేష్ ,ఇనుముల నాగరాజు ,ఓడపల్లి రవీందర్,రామచంద్రునాయక్ ,పారిపెల్లి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

కవులు, కళాకారులు సమాజానికి కళ్లవంటి వారు

నవతెలంగాణ-జనగామ



కవులు కళాకారులు సమాజానికి కళ్ళ వంటి వారని లయన్స్ ఇంటర్నేషనల్ పూర్వ జిల్లా గవర్నర్ లయన్ కన్న పరశురాములు అన్నారు. పూర్వ జిల్లా గవర్నర్ కవి, రచయితలయన్ పొట్లపల్లి శ్రీనివాసరావు పుట్టినరోజు సందర్భంగా సోమ వారం రాత్రి లయన్స్ క్లబ్ జనగామ, జనగామ ఆబాద్ సంయుక్త ఆధ్వర్యంలో వై ఎస్-ఎస్ఆర్ లయన్స్‌భవన్‌లో ఏర్పాటు చేసిన అభినందన సమావేశానికి అధ్యక్షు డు వై.సంజీవ రెడ్డి అధ్యక్షత వహించగా పరశురాములు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ ప్రభుత్వం పథకాల గురించి ప్రజలకు అవగాహన కల్పించటంలో కవులు కళాకారులు పాత్ర కీలకం అని అన్నారు. కార్యక్రమ సమన్వయ కర్తలు, జోన్ ఛైర్మన్‌లు పజ్జూరి జయహరి, శ్రీభాష్యం రఘు, నాగబండి రవీందర్ లు సన్మాన గ్రహీతలను సభకు పరిచయం చేసారు. కొలిపాక బాలయ్య, లగిశెట్టి ప్రభాకర్, జి.కష్ణ, గుగ్గిళ్ల నరసయ్య, పెట్లోజు సోమేశ్వరచారి, జనగామ శంకర్ లను శాలువాలు జ్ఞాపకాలతో సన్మానించారు. సన్మానానికి స్పందించిన జి.క్రిష్ణ మాట్లాడుతూ రంగ స్థలంలో రారాజులు నిజజీవితంలో దుర్బలులమైన మమ్మల్ని మా సేవలను గుర్తిస్తూ సత్మానించడం అదష్టంగా భావిస్తున్నామని అన్నారు. ఇంకా సన్మానితులందరూ తమ తమ బాణీలో ప్రసంగించారు. ఇంకా నాయకులు డా. గంగిశెట్టి ప్రమోద్ కుమార్, కష్ణజీవన్ బజాజ్, పులగం సురేశ్ కుమార్‌పాల్గొన్నారు.

జనగామ సూర్యక్లబ్‌లో ఇదే సందర్భం పురస్కరించుకొని లయన్స్ క్లబ్ జనగామ సూర్యక్లబ్ అధ్యక్షుడు నల్లా యాదగిరి అధ్యక్షతన రీజియన్ చైర్మన్ చందుపట్ల రవీందర్ రెడ్డి కార్యాలయఆవరణలో జరిగిన సమావేశంలో కవి లగిశెట్టి ప్రభాకర్, కళాకారుడు జి.క్రిష్ణ, చిత్రకారుడు మసురం రాజేంద్ర ప్రసాద్ లను సన్మానించారు. ఈ కార్యక్రమంలో రవినాయక్, డి.పూర్ణచందర్, చల్లా శ్రీనివాస్ రెడ్డి, జి.కిషోర్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఐదవ రోజుకు చేరుకున్న సీపీఐ(ఎం) నిరాహార దీక్షలు



నవతెలంగాణ-జనగామ

బాణాపురం బైపాస్ రోడ్డులో అండర్ ప్రాస్ బ్రిడ్జిని నిర్మించాలని చేపట్టిన రిలే నిరాహార దీక్షలు మంగళవారం నాటికి 5వ రోజుకు చేరుకున్నాయి. బాణాపురం హైవే రోడ్డు సమీపంలో సిపిఎం ఆధ్వర్యంలో చేపట్టిన దీక్షలనుఆవాజ్ సంఘం జిల్లా కార్యదర్శి ఎండి అజారుద్దీన్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు పోతుకునూరి ఉపేందర్ దండ వేసి నిరాహార దీక్షలు ప్రారంభించారు. ఈ దీక్షలో గుండె శాలిని, వేముల బిక్షపతి, కంది పుష్ప నాగమణి, స్వామి, మాలోత్ వసంత, ఎండి.మహబూబ్ అలీ, అమ్మవారి వసంత, నీలిమ, ముమ్మాడి రమాదేవి, ఎండి. నాజమా, కోటయ్య, పద్మకుమారి, మమత, ఉపేంద్ర తదితరులు కూర్చున్నారు. ఈ సందర్భంగా హజారుద్దీన్, పుతుకనూరు ఉపేందర్ లు మాట్లాడుతూ జనగామ పట్టణంలోని హైదరాబాద్ ఎన్హెచ్ బైపాస్ రోడ్డు మీద అండర్పాస్ బ్రిడ్జిని తప్పనిసరి వెంటనే నిర్మించాలని డిమాండ్‌చేశారు. ప్రజా సమస్యలు పట్టించుకోకపోతే ఉద్యమం ఉధతం చేస్తాం అన్నారు. ప్రజల పట్ల స్పందించి అండర్పాస్ బ్రిడ్జినీ నిర్మించాలన్నారు.ఇప్పటికైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఈ ప్రజల యొక్క విజ్ఞప్తి గుర్తించుకొని ప్రజల బాధలను జిల్లా కలెక్టర్ స్పందించి ఇబ్బందులను దష్టిలో పెట్టుకొని నిర్మాణం చేయాలని కోరారు. రిలే నిరాహార దీక్ష తోటి ప్రభుత్వాలు స్పందించకపోతే పెద్దఎత్తున ఆందోళన, పోరాటాలకు రూపకల్పన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పట్టణ కమిటీ సభ్యులు కళ్యాణం లింగం, బూడిది ప్రశాంత్, ధరావత్ మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

బస్టాండ్‌లో మౌలిక వసతులు మెరుగుపరచాలి

నవతెలంగాణ-పాలకుర్తి రూరల్

పాలకుర్తి మండల కేంద్రంలోని బస్టాండు చాలాకాలంగా నిరాదరణకు గురి అయింది. ఇటీవల పోలీస్ శాఖ చొరవతో బస్టాండు వాడుకలోకి వచ్చింది. హనుమకొండ, జనగామ, తొర్రూరు, తిరుమలగిరి కి సంబంధించిన బస్సులు రాజీవ్ చౌరస్తాలో నిలపడం వల్ల ప్రయాణికులకు అసౌకర్యంతో పాటు ట్రాఫిక్ జామ్ కావడంవల్ల పోలీసు శాఖ తీసుకున్న ఈ నిర్ణయం సంతోషకరమని ప్రయాణికులు అభినందిస్తున్నారు. గత కొంతకాలం క్రితం పాలకుర్తిలో పనిచేసిన ఒక ఎస్సై బస్టాండ్ పునరుద్ధరించాలని చేసిన ప్రయత్నం కొంత సఫలం అయినను పూర్తి కాలం కొనసాగలేక పోయింది. 'నవతెలంగాణ' దినపత్రికలో బస్టాండ్ ను వినియోగంలోకి తెచ్చి ప్రయాణికులకు సౌకర్యం కల్పించాలని కథనాలు ప్రచురితమైన విషయము విధితమే. ఈనెల 24 నుండి బస్సులు అన్నీ కూడా బస్టాండ్ లోకి రాకపోకలు సాగిస్తున్నాయి. దీని ద్వారా బస్టాండు కు ప్రయాణికుల తో కొత్త కళ వచ్చినట్లు అయిందని ప్రజలు చర్చించి కుంటున్నారు. బస్టాండ్ లో ప్రయాణికులు కూర్చుండుటకు బల్లలు లేకపోవడంతో నేలపైనే కూర్చుంటున్న పరిస్థితి నెలకొంది. మెరుగైన సౌకర్యం కొరకు ప్రయాణికులు కూర్చుండుటకు బల్లలు ఏర్పాటు చేయాలి. బాత్రూం లు కూడా ప్రాథమికంగా వాడుక లోకి తెచ్చినను, పూర్తి మమ్మతులు చేయవలసిన అవసరం ఉందని ప్రయాణికులు అంటూ న్నారు. బస్టాండ్ లోకి బస్సులు వచ్చినప్పుడు దుమ్ము లేవడం వల్ల బస్టాండ్ ఆవరణ అంత దుమ్ము కమ్ముతుంది. దుమ్ము లేవకుండా సి సి. రోడ్డు మరమ్మతు కూడా క్రొత్తగా చేపట్ట వలసి ఉంది. బస్టాండ్ కు బస్సులు రావడంతో డ్రైవర్లు, కండక్టర్లు కూడా సంతోషం వ్యక్తం చేస్తున్నారు. చౌరస్తాలో బస్సులు ఆపడం వల్ల కొద్దిసేపైనా ఉపశమనమునకు అవకాశం లేకుండే దని, ఇప్పుడు సౌకర్యంగా ఉందని తమ అనుభూతిని పంచుకుంటున్నారు.

మంచి నీటి వసతి కల్పించాలి : లావుడియా టిక్యా, ప్రయాణికుడు



ప్రయాణికులు కూర్చుండుటకు బల్లలు ఏర్పాటు చేయాలి. చిన్నపిల్లలకు, మహిళలకు చాలా ఇబ్బంది అవుతుంది.

మౌలిక వసతులు మెరుగుపరచాలి : సోమసత్యం, సిపిఎం పార్టీ మండల నాయకులు



కొన్ని ఏళ్ళ పాటు నిరాధారణకు గురైన బస్టాండు వాడకంను అమలులోకి రావడం చాలా సంతోషకరం. బస్టాండు ఆవరణ చుట్టూ వెంటనే ప్రహరీ గోడ నిర్మాణం చేపట్టాలి. ప్రహరీ గోడ నిర్మాణం లేకపోవడంతో మేకలు, గొర్రెలు, పశువులు, ప్రైవేటు వ్యక్తుల వాహనాలతో అపరిశుభ్రంగా మారే అవకాశం ఉంది. బస్టాండ్ ఆవరణలో వెలుతురు తో పాటు ప్రయాణికులకు మెరుగైన వసతులు వెంటనే కల్పించాలి. బస్టాండు ఆవరణ అంతయు పరిశుభ్రంగా ఉండేట్లు వెంటనే ప్రభుత్వం కావల్సిన చర్యలు చేపట్టాలి.

కేజీబీవీని సందర్శించిన కలెక్టర్

నవతెలంగాణ-దేవరుప్పుల



మండల కేంద్రంలోని కస్తూర్బాగాంధీ పాఠశాలను, తహసిల్దార్ కార్యాలయంను కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జీసిడివో గౌసియాబేగంతో కలిసి కేజీబీవీలో వంట, వసతి ఉపాధ్యాయునిల కోరతపై ఆరాతీశారు. అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. విద్యార్థులతో సంభాషించిన ఆయన ఎమైన అసౌకర్యంలు ఉంటే నేరుగా ఆయన దష్టికి తీసుకునిరావాలని విద్యార్థినిలకు తెలిపారు.మంచిగా చదువుకోని ఉపాధ్యాయులకు తల్లిదండ్రులకు మంచి గౌరవం తీసుకుని రావాలని విద్యార్థులకు తెలిపారు.అనంతరం తహసీల్దార్ కార్యాలయంలో రికార్డుల రూంను పరిశీలించారు.అనంతరం తహసీల్దార్ మహిపాల్ రెడ్డి,ఆర్ఐ రాజు లతో మాట్లాడుతూ విద్యార్థుల కులం ఆదాయం సర్టిఫికెట్ల జారీలో జాప్యం తగదని అన్నారు.నూతనంగా గ్రామ సభలో వచ్చిన పిర్యాదుల రికార్డులను జాగ్రత్తగా పోందు పరచాలని అన్నారు.

భూభారతి చట్టం అవగాహన సదస్సును విజయవంతం చేయాలి

నవతెలంగాణ-పాలకుర్తి

కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం ప్రతిష్టాత్మకంగా తీసుకువచ్చిన భూభారతి చట్టంపై రైతులకు అవగాహన కల్పిస్తున్నామని, భూభారతి చట్టం అవగాహన సదస్సును విజయవంతం చేయాలని ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి హనుమాండ్ల ఝాన్సీ రెడ్డిలు రైతులకు పిలుపునిచ్చారు. మంగళవారం వారు మాట్లాడుతూ పదేళ్లుగా రైతులను మోసం చేసిన ధరణి పోర్టల్ ను బంగాళాఖాతంలో పాతదేసి రైతుల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకువచ్చిన భూభారతి చట్టంపై రాష్ట్రంలోనే పాలకుర్తిలో రైతులకు అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. బుధవారం మండల కేంద్రంలో గల బందావన్ గార్డెన్‌లో ఉదయం 10గంటలకు భూభారతి చట్టంపై ప్రజలకు కల్పిస్తున్న అవగాహన సదస్సుకు రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, భూభారతి రాష్ట్ర చైర్మన్ కోదండ రెడ్డి, ఆర్ ఓ ఆర్ భూభారతి రూపకర్త భూమి సునీల్ కుమార్ తో పాటు జిల్లా కలెక్టర్, రెవిన్యూ శాఖ అధికారులు, ప్రముఖ న్యాయవాదులు పాల్గొని భూభారతి చట్టాలతో పాటు ఇతర భూ చట్టాలపై అవగాహన కల్పిస్తారని తెలిపారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

ఉద్యమకారుల వేదిక మండల అధ్యక్షునిగా సోమన్న గౌడ్

నవతెలంగాణ-పాలకుర్తి



మలిదశ తెలంగాణ సాధన ఉద్యమకారుల ఆకాంక్షల వేదిక మండల అధ్యక్షునిగా మండలంలోని చెన్నూరు గ్రామానికి చెందిన నారగోని సోమన్న గౌడ్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మంగళవారం మండల కేంద్రంలో గల గౌడ కమ్యూనిటీ హాల్లో ఏర్పాటు చేసిన తెలంగాణ ఉద్యమకారుల ఆకాంక్షల వేదిక మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఉద్యమకారుల ఆకాంక్షల వేదిక రాష్ట్ర చైర్మన్ గోధుమల కుమారస్వామి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మండల కమిటీ గౌరవాధ్యక్షులుగా ఎడవల్లి దండయ్య, కార్యనిర్వహణ అధ్యక్షులుగా కడారి సోమన్న, సమన్వయ కమిటీ మండల కన్వీనర్‌గా మంచుప్పుల గ్రామానికి చెందిన పబ్బతి వెంకట్ రెడ్డి, ఉపాధ్యక్షులుగా అయిరేండ్ల మార్కండేయ, గుగులోతు రాములు నాయక్, ప్రధాన కార్యదర్శిగా చీటూరి రామచంద్రు, ప్రచార కార్యదర్శిగా గాదెపాక యాకయ్య, గౌరవ సలహాదారుగా కట్కమోజు ఉపేంద్ర చారి, ఉద్యమకారుల ఆకాంక్షల వేదిక సాంస్కృతిక విభాగం ఇన్చార్జిగా గుగ్గిళ్ళ ఎల్లన్న లతోపాటు వేదిక సభ్యులుగా మాచర్ల దత్తు, ఆరూరి రమేష్, కూటికంటి సోమయ్య తదితరులు పాల్గొన్నారు.

మంద కృష్ణ మాదిగకు సన్మానం

నవతెలంగాణ-లింగాలఘనపురం

మాదిగల హక్కులకోసం 30 సం.లు నిర్విరామంగా కషి చేస్తూ దేశవ్యాప్తంగా ఎస్సీలను ఐక్యం చేస్తూ ఎస్సీ లను ఏబిసిడి వర్గీకరణకు కేంద్ర ప్రభుత్వాన్ని ఒప్పించిన మందకృష్ణ మాదిగని హైదరాబాద్ డిడి కాలనీలోని తన నివాసంలో తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి రాష్ట్ర అధ్యక్షులు గోపి రజక, రాష్ట్ర ఉపాధ్యక్షులు ఏదునూరి వీరన్న, రాష్ట్ర కో కన్వీనర్ పాతనబోయిన సంతోష్, కేతూరిరవి, అక్మినపల్లి గణేష్, జిలానీల నాగన్న, జనగామ జిల్లా అధ్యక్షులు ఏదునూరి నరేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి కోలిపాక రాములు, మాచెర్ల అర్జున్, తిప్పరాజు కష్ణ, కొత్త సంపత్, బోర నర్సింహ కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సన్మానించి సోమవారం రాత్రి శుభాకాంక్షలు తెలిపారు.

మున్సిపల్ ప్రత్యేకాధికారిగా అదనపు కలెక్టర్ బాధ్యతల స్వీకరణ

నవతెలంగాణ-మహబూబాబాద్



మున్సిపల్ పాలక వర్గం సమయం పూర్తి అయిపోయినందున ప్రత్యేక అధికారుల పాలన అమలులోకి వచ్చినందున మహబూబాబాద్ మున్సిపల్ స్పెషల్ ఆఫీసర్‌గా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టొప్పో ను నియమించడం జరిగింది. మంగళవారం ప్రత్యేకాధికారిగా బాధ్యతలు స్వీకరించిన స్థానిక సంస్థల అదనపు కలెక్టర్‌కు మున్సిపల్ ప్రత్యేకాధికారి లెనిన్ వత్సల్ టొప్పోను మున్సిపల్ కమిషనర్ రవీందర్ యాదవ్, జిల్లా తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం అధ్యక్షులు మొహమ్మద్ రఫీ, ఉపాధ్యక్షులు వేల్పుల శ్రీనివాస్, టీజీవో నాయకులు తదితరులు పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు.

స్పెషల్ ఆఫీసర్‌గా అదనపు కలెక్టర్ బాధ్యతల స్వీకరణ

నవతెలంగాణ-తొర్రూరు



తొర్రూర్ మున్సిపాలిటీ స్పెషల్ ఆఫీసర్‌గా మహబూబాబాద్ జిల్లా అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో బాధ్యతలు స్వీకరించారు. పాలకవర్గం పదవీకాలం ఆదివారంతో ముగియడంతో రాష్ట్ర ప్రభుత్వం స్పెషల్ ఆఫీసర్లను నియమించింది. ఇందులో భాగంగా మంగళవారం మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కమిషనర్ శాంతికుమార్ మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలియజేశారు. అనంతరం మున్సిపాలిటీ సంబంధించిన సమస్యలు, అభివృద్ధి కార్యక్రమాలు, సిబ్బంది వివరాలు తెలుసుకున్నాడు. పట్టణ ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా తక్షణమే చేపట్టాల్సిన కార్యక్రమాలు చూడాలన్నారు. ఈకార్యక్రమంలో మేనేజర్ కట్టా స్వామి, హెల్త్ అసిస్టెంట్ రాజు, జూనియర్ అసిస్టెంట్ శ్రవణ్ తదితరులు పాల్గొన్నారు.

మిర్చి రైతుల సమస్యలు పరిష్కరించాలి..

- నల్లపు సుధాకర్, తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు
- వ్యవసాయ మార్కెట్ చైర్మన్ ఇస్లావత్ సుధాకర్‌కి వినతి

నవతెలంగాణ-మహబూబాబాద్



మహబూబాబాద్ వ్యవసాయ మార్కెట్‌లో మిర్చి రైతుల సమస్యలు పరిష్కరించాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు నల్లపు సుధాకర్ డిమాండ్ చేశారు. మంగళవారం రైతు సంఘం ఆధ్వర్యంలో మహబూబాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ సుధాకర్‌కి వినతి పత్రం అందజేశారు. ఈసందర్భంగా రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు నల్లపు సుధాకర్ మాట్లాడుతూ మిర్చి కొనుగోలు సమయంలో మిర్చి తూకం వేస్తున్నప్పుడు 100 గ్రాములతో సహా తూకం వేయాలని, అదే విధంగా మిర్చి కొనుగోలు సమయంలో రైతులకు ఇచ్చిన చెక్కులలో కమిషన్ తీసుకోకూడదన్నారు. మార్కెట్‌లో అమ్మిన సరుకులకు మార్కెట్ యార్డులోనే డబ్బులు చెల్లించాలని డిమాండ్ చేశారు. దీంతోపాటు రైతులకు విశ్రాంతిభవనం కేటాయించాలన్నారు. మిర్చి రైతులకు గిట్టుబాటు ధర కల్పించి రైతన్నలకు అండగా నిలవాలని సూచించారు. ఈకార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి బొబ్బల యాకూబ్ రెడ్డి, సునీల్, సోములు, రమేష్, సుందర్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

కమిషనర్‌గా బాధ్యతలు స్వీకరించిన ప్రసన్నరాణి

నవతెలంగాణ-కేసముద్రంరూరల్



కేసముద్రం నూతన మున్సిపాలిటీ కమిషనర్‌గా ప్రసన్నరాణి బాధ్యతలు స్వీక రించారు. ఈసందర్భంగా ప్రసన్న రాణిని ప్రజాప్రతినిధులు, నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి, శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈకార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ గంట సంజీవరెడ్డి, పీఏసీఎస్ వైస్ చైర్మన్ అల్లం నాగేశ్వర్‌రావు, పీసీసీ సభ్యులు దస్రు నాయక్, ప్రాంతీయ అథారిటీ సభ్యులు రావుల మురళి, మాజీ పీఏసీఎస్ చైర్మన్ బండారు వెంకన్న, మాజీ ఎంపీపీ కదిరే సురేందర్, డీసీసీ ఉపాధ్యక్షుడు మహేందర్‌రెడ్డి. నాయకులు తదితరులు శుభాకాంక్షలు తెలిపిన వారిలో ఉన్నారు.

జిల్లా సదస్సును విజయవంతం చేయాలి

రైతు సంఘం మండల కార్యదర్శి కొత్త వెంకటరెడ్డి

నవతెలంగాణ-తొర్రూరు



మిర్చి రైతుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఈనెల 30న మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో నిర్వహించే మిర్చి రైతుల జిల్లా సదస్సును విజయవంతం చేయాలని రైతు సంఘం తొర్రూరు మండల కార్యదర్శి కొత్త వెంకటరెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం తొర్రూర్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ రైతులు మిర్చి తోటలకు వేల రూపాయలు పెట్టుబడులు పెట్టి వైరస్, రోగాలతో పంటలు ధ్వంసమై ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మిర్చి రైతుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం నిమ్మకునీరెత్తినట్లుగా వ్యవహరిస్తుందన్నారు. నష్టపోతున్న రైతులకు కింటాకు రూ.25 వేలు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో రైతులు జి.శంకర్ లింగం, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

కస్తూరిబా హాస్టల్‌లో.. కలెక్టర్ ఆకస్మిక తనిఖీ..

నవతెలంగాణ-చిన్నగూడూరు



మండలంలోని కస్తూరిబా బాలికల హాస్టల్‌ను మంగళవారం జిల్లా కలెక్టర్ అద్వైంత్‌కుమార్ సింగ్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులకు వండిన భోజనాలను ఆయన పరిశీలించారు. విద్యార్థులు చక్కగా చదువుకొని తల్లిదండ్రులకు మంచిపేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. అనంతరం పలు రికార్డులను పరిశీలించి టీచర్లకు తగు సూచనలు చేశారు. ఈకార్యక్రమంలో ఎస్ఓ లలిత, పంచాయతీ కార్యదర్శి సోమన్న, టీచర్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

జాతీయ మాలమహానాడు జిల్లా అధ్యక్షుడిగా చిట్టిమళ్ళ మహేష్ ఎన్నిక

నవతెలంగాణ- తొర్రూర్‌రూరల్



జాతీయ మాలమహానాడు జిల్లా అధ్యక్షునిగా తొర్రూరు మండలం చెర్లపాలెం గ్రామానికి చెందిన చిట్టిమళ్ల మహేష్ ఎన్నికయ్యారు. ఈ మేరకు సంఘ రాష్ట్ర అధ్యక్షుడు పిల్లి సుధాకర్ ప్రకటించారు. ప్రధాన కార్యదర్శి గా కేసముద్రంకు చెందిన బెజ్జం ప్రేమ్‌కుమార్‌లను నియమించారు. సమావేశంలో సంఘం తీసుకున్న నిర్ణయం మేరకు ఈనియామకం చేపట్టడం జరిగిందని రాష్ట్ర అధ్యక్షుడు తెలిపారు. మొదటినుండి సంఘంలో చురుకుగా పనిచేస్తున్నందున వారిని అభినందిస్తూ వారికి జిల్లా బాధ్యతలు అప్పగించినట్లు తెలిపారు. సంఘ బలోపేతం కోసం కృషి చేస్తూ ముందుకెళ్ళాలని నూతన అధ్యక్షుడు మహేష్‌కు, ప్రధాన కార్యదర్శి ప్రేమ్ కుమార్ లకు సూచించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు చిట్టిమల్ల మహేష్, ప్రధాన కార్యదర్శి బెజ్జం ప్రేమ్‌కుమార్‌లు మాట్లాడుతూ తమపై నమ్మకంతో జిల్లా బాధ్యతలు అప్పగించినందుకు రాష్ట్ర అధ్యక్షుడు పిల్లి సుధాకర్, జాతీయ కార్యదర్శి అసోద భాస్కర్, సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. తమ నమ్మకాన్ని వమ్ము చేయకుండా సంఘ అభివృద్ధి కోసం, జాతి ఐక్యత కోసం కృషి చేస్తామని హామీ ఇచ్చారు.

ఊల్లెపల్లి విస్సంపల్లి రెవెన్యూ గ్రామాలకు రైతు భరోసా

- వ్యవసాయ శాఖాధికారి బి.వీరాసింగ్

నవతెలంగాణ-మరిపెడ



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతు భరోసా కింద మరిపెడ మండలంలోని ఉల్లేపల్లి, చిన్న గూడూరు మండలంలోని విస్సంపల్లి రెవెన్యూ గ్రామాలకు రైతు భరోసా పూర్తిస్థాయిలో రైతుల ఎకౌంట్లలో పడినట్లు వ్యవసాయ శాఖాధికారి బి. వీరాసింగ్ తెలిపారు. మంగళవారం ఆయన "నవతెలంగాణ"తో మాట్లాడుతూ ఊల్లేపల్లి రెవెన్యూ గ్రామపంచాయతీ పరిధిలో 1267 ఎకరాలకు రూ:76 లక్షల,04 వేల920లు, 679 మంది రైతుల ఎకౌంట్లో జమ అయినట్లు తెలిపారు. అలాగే చిన్న గూడూరు మండలం విస్సంపల్లి రెవెన్యూ గ్రామపంచాయతీ పరిధిలో 1584 ఎకరాలకు రూ.95 లక్షల 4 వేల, 896లు, 727 మంది రైతుల ఎకౌంట్లలో జమ అయినట్లు వివరించారు. ఒకేసారి అందరి అకౌంట్‌లోకి వెళుతున్నాయా లేదా అనేది ట్రయల్ రన్ చేశారని, మిగిలిన వారందరికీ విడతల వారీగా రైతు భరోసా అందుతుందని తెలిపారు.

ఉపాధి కూలీల కోసం ప్రజా పోరాటాలు..

- రాష్ట్ర మహాసభల్లో కార్యదర్శి నివేదికపై చర్చల్లో పాల్గొన్న
- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అలువాల వీరయ్య

నవతెలంగాణ-మరిపెడ



వ్యవసాయ కూలీల కోసం సీపీఐ(ఎం) నిరంతరం కృషి చేస్తుందని వారి హక్కుల కోసం ప్రజా పోరాటాలు నిర్వహిస్తామని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అలువాల వీరయ్య అన్నారు. హైదరాబాద్ సంగారెడ్డిలో జరుగుతున్న సీపీఐ(ఎం) నాలుగో మహాసభల్లో ఆయన పాల్గొన్నారు. వ్యవసాయ కార్మిక సంఘం తరపున రాష్ట్ర ప్రతినిధిగా వారి హక్కుల కోసం గలమెత్తారు. కేంద్ర ప్రభుత్వం జాతీయ గ్రామీణ ఉపాధి పనులను నిధుల.కోత విధించిందని ఆరోపించారు. దీంతో సంవత్సరానికి కూలీలకు వంద రోజుల్లో కూడా పని దొరకని పరిస్థితి ఉందని, దీంతో అనేకమంది వ్యవసాయ కూలీలు పట్టణాలకు వలసలు వెళుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రంలో సైతం ఉపాధి నిధులను మధ్య వ్యాపారాలకు మళ్లిస్తున్నారని విమర్శించారు. వ్యవసాయ కూలీలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద జాబ్ కార్డు ఉన్నవారికి రూ.12 వేలు చెల్లిస్తామని గత ఎన్నికల్లో రేవంత్ రెడ్డి హామీలు ఇచ్చి దానిని పూర్తిస్థాయిలో అమలు చేయడంలో నిర్లక్ష్యం చేస్తున్నారని విమర్శించారు. మున్సిపాలిటీలో ఉపాధి పని లేకుండా చేశారని, మున్సిపాలిటీలో కూడా వ్యవసాయ కూలీలకు పని కల్పించాలని పోరాటాలు నిర్వహించినట్లు వీరయ్య మహాసభలో వెల్లడించారు. రానున్న రోజుల్లో అఖిలభారత స్థాయిలో దేశవ్యాప్తంగా జాతీయ గ్రామీణ ఉపాధి పథకం, శ్రామికుల, కార్మికుల హక్కుల రక్షణ కోసం ఆందోళనలో పోరాటాలు చేయడానికి ఈ మహాసభలో చర్చించినట్లు పలు తీర్మానాలు చేసినట్లు వెల్లడించారు.

వీవోఏపై తగు చర్యలు తీసుకోవాలి



- ఎమ్మెల్యే కోరం కనకయ్యకు డ్వాక్రా మహిళల వినతిపత్రం

నవతెలంగాణ-బయ్యారం:

మండల పరిధిలోని బాలాజీపేట గ్రామానికి చెందిన వివోఏ ఆకుల వసంతపై తగు చర్యలు తీసుకోవాలని మంగళవారం బాలాజీపేట గ్రామానికి చెందిన డ్వాక్రా మహిళలు ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే కనుకయ్యకు వినతి పత్రం అందజేశారు. బాలాజీపేటలోని జాగృతి వీవీలోని 15 డ్వాక్రా సంఘాల వద్ద వీవోఏ ఆకుల వసంత తీసుకున్నటువంటి అక్రమ రూపాయలను రికవరీ చేయుట కొరకు పీడీ డీఆర్‌డీఎకు వినతి పత్రం ఇవ్వగా గ్రామంలోని ప్రజలందరికీ సమక్షంలో శ్రీనిధిలో జరిగిన అక్రమాల గురించి విచారణ చేసి ఇప్పటి వరకు ఎటువంటి నివేదిక ఇవ్వకపోవడంపై, సీఐఎఫ్ లోను అదే విధంగా ధాన్యం కొనుగోలుపై జరిగిన అవినీతి అక్రమాలను డీఆర్‌డీఏ పీడీకి వినతి పత్రం ఇవ్వగా దాని పై కూడా ఎటువంటి స్పందన లేదని వారు తెలిపారు. దీంతో పలుమార్లు మహిళల యొక్క ఆవేదనను వెలుబుచ్చుకున్నప్పటికీ ఎటువంటి ఫలితం లేకపోవడంతో ఎమ్మెల్యేకు వినతి పత్రం అందజేయడం జరిగిందని అన్నారు. ఈ విషయంపై స్పందించి ఎమ్మెల్యే సంబంధిత డీఆర్‌డీఏ పీడీకి ఫోన్ ద్వారా విషయం తెలిపి వారం రోజుల్లోగా మహిళల యొక్క డబ్బులను రికవరీ చేయవలసిందిగా ఆదేశించినట్లు తెలిపారు. పోలీస్‌స్టేషన్ లో కూడా ఫిర్యాదు చేయడంతో సదరు విషయంపై ఎస్సైతో ఎమ్మెల్యే మహిళలకు న్యాయం చేయాల్సిందిగా, అక్రమానికి పాల్పడిన వారిని చట్టపరంగా శిక్షించవలసిందిగా, మహిళలకు రావలసిన డబ్బులను ఇప్పించవలసిందిగా చెప్పడం జరిగిందని, స్పందించిన ఎస్సై తప్పకుండా చట్టపరంగా వారిని శిక్షిస్తూ మహిళలకు రావాల్సిన డబ్బులు ఇప్పిస్తానని ఎమ్మెల్యేకు తెలియజేసినట్లు పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో బాలాజీపేట డ్వాక్రా మహిళలు తదితరులు పాల్గొన్నారు.

కష్టపడిన వారిని కంటికి రెప్పలా కాపాడుకుంటా..

- మేనక-శంతన్ రామరాజు దంపతుల
- జన్మదిన వేడుకలలో ఎమ్మెల్యే మురళీనాయక్

నవతెలంగాణ-మహబూబాబాద్



గత అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెస్ విజయంలో తన గెలుపులో కష్టపడి పనిచేసిన ప్రతి కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకుంటానని, పార్టీ కార్యకర్తలకు అండగా ఉంటానని ఎమ్మెల్యే డాక్టర్ భూక్యా మురళీనాయక్ అన్నారు. తెలంగాణ ఉద్యమకారుడు, రాష్ట్ర బీసీనేత శంతన్ రామరాజు- మేనక దంపతుల జన్మదిన వేడుకలు మంగళవారం ఘనంగా జరిగాయి. స్థానిక శ్రీరాం నగర్ బీసీ కాలనీలో జరిగిన ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన మానుకోట ఎమ్మెల్యే ఉమామురళీ నాయక్ దంపతులు. హాజరయ్యారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే దంపతులకు అపూర్వస్వాగతం లభించింది. శాలువాకప్పి, బొకే ఇచ్చిన అనంతరం టపాసులు పేలుస్తూ 'రెడ్ కార్పెట్" పరిచి, గజమాలతో ఘనంగా ఆహ్వానం పలికారు. తన అనుచరుడు శంతన్ రామరాజు ఆయన సతీమణి మేనక దంపతుల ఇరువురి పుట్టినరోజు ఒక్కరోజే కావడం పట్ల ఎమ్మెల్యే ఆశ్చర్యానందాన్ని వ్యక్తంచేశారు. కేక్ కట్ తినిపించి ఇద్దరినీ ఆశీర్వదించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మురళీ నాయక్ మాట్లాడుతూ అత్యధిక మెజారిటీతో ఎమ్మెల్యేగా నన్ను గెలిపించిన మానుకోట నియోజకవర్గ ప్రజలకు జన్మజన్మలకూ రుణపడి ఉంటానన్నారు. నాగెలుపులో ముఖ్యభూమిక పోషించిన శంతన్ రామరాజు లాంటి నిఖార్సైన పార్టీ కార్యకర్తలకు ఎప్పుడూ అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. అనంతరం శంతన్ రామరాజు మాట్లాడుతూ నమ్మకానికి నిలువెత్తు నిదర్శనం ఎమ్మెల్యే మురళీ నాయక్ అని అన్నారు. ప్రజల ఆశీస్సులతో త్వరలోనే ఖాయంగా మంత్రిపదవీ వరిస్తుందని ఆశాభావం వ్యక్తంచేశారు. ఈకార్యక్రమంలో శనిగపురం మాజీ సర్పంచ్ రామరాజు భిక్షపతి, తెలంగాణ ఉద్యమకారులు కమ్మగాని కృష్ణమూర్తి, నారాయణ్ సింగ్, గోనె శ్యామ్‌రావు, ఆంధ్రప్రభ స్టాఫర్ మహ్మద్ సుభాని, సీనియర్ జర్నలిస్ట్ గొర్రె చిట్టిబాబు, రామరాజు సాగర్, ఆవేత్ కుమార్, చిట్టిమళ్ల శ్రీమన్, చుక్క శ్రీనివాస్, బండి శ్రీహరి, వేల్పుల లక్ష్మణ్, విష్ణు, బోయిని విజయ్, లకావత్ కిషన్, సురేష్, రాం రాథోడ్ పాల్గొన్నారు.

ముగిసిన సోషల్ ఆడిట్ గ్రామసభలు..

నవతెలంగాణ-మరిపెడ



జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా నిర్వహించిన సోషల్ ఆడిట్ గ్రామ సభలు గందరగోళం మధ్య ముగిశాయి. 2023 ఏప్రిల్ నుండి 2024 మార్చి వరకు జరిగిన ఉపాధి పనులను తనిఖీ నిర్వహించి ఫీల్డ్ అసిస్టెంట్లు, పంచాయతీ కార్యదర్శుల నేతృత్వంలో నిర్వహించారు. మంగళవారం మండలంలోని అబ్బాయిపాలెం, ఉల్లేపల్లి, గుండెపుడి, తానంచర్ల, గుర్రప్పతండా, దంటకుంట తండా, ఆనేపురం, తాళ్లూకల్, బాల్యతండా, బుర్కీ తండా, తదితర గ్రామాలలో సభలు ముగిశాయి. గుండెపూడి గ్రామంలో సామాజిక తనిఖీ చేసినా వివరాలు పెట్టక పోవడంతో గ్రామస్తులు అధికారులపై అభ్యంతరాన్ని వ్యక్తం చేశారు. తానంచర్ల గ్రామంలో గత సంవత్సరం నుండి ఫీల్డ్ అసిస్టెంట్ లేక ఉపాధి కూలీలు అనేక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని, వెంటనే ఫీల్డ్ అసిస్టెంట్‌ను నియమించాలని గ్రామస్తులు అధికారులను నిలదీశారు. గుండెపూడి ఫీల్డ్ అసిస్టెంట్‌కు ఇన్‌ఛార్జ్ ఇవ్వగా అతను పూర్తిస్థాయిలో సమయం కేటాయించలేక పోయారని తెలిపారు. ఆనేపురంలో కొంతమందికి పని చేసినా డబ్బులు రాలేదని ఆధార్ ఎకౌంటు ప్రాబ్లమ్ ఉన్న ఆఫీసులో పట్టించుకోవడంలేదని కూలీలు ఆరోపించారు. దంటకుంటతండాలో పని చేయని వారికి డబ్బులు చెల్లించారని, పనికి పోయినవారికి డబ్బులు రావడం లేదని ఉపాధి కూలీలు ఆందోళన వ్యక్తం చేశారు. భూక్యతండాలో జాబ్ కార్డు కావాలని ఓ వ్యక్తి గత మూడు సంవత్సరాల నుండి దరఖాస్తు చేసుకుంటున్నా వ్యక్తిగత కారణాలతో అతనికి జాబ్ కార్డు రాకుండా అడ్డుకున్నారని బాధితుడు తనిఖీ బృందం సభ్యులకు వివరించారు. పెళ్లి గాని పిల్లలకు జాబ్ కార్డు ఇచ్చారు కాని పెళ్లయిన కుటుంబాలు ఉన్న వారికి జాబ్ కార్డు ఇవ్వకుండా నిర్లక్ష్యం చేశారని తండావాసులు ఆందోళన వ్యక్తం చేశారు. ఈజీఎస్ సిబ్బందిపై మండిపడ్డారు. అబ్బాయిపాలెం గ్రామంలో టార్గెట్ తీసుకున్న ప్రకారంగా పనులు నిర్వహించలేదని, దీనిద్వారా ఉపాధి కూలీలకు నష్టం జరిగే అవకాశం ఉందని తనిఖీ బృందం సభ్యులు డీఆర్పీ సభలో తెలిపారు. తాళ్ల ఉకల్ కు పర్మినెంట్ ఫీల్డ్ అసిస్టెంట్లను నియమించాలని తనిఖీ బృందం సభ్యులకు వినతి పత్రాన్ని అందించారు. గత సంవత్సరం నుండి పనిచేసిన లేబర్‌లకు డబ్బులు రావడం లేదని కూలీలు ఆవేదన వ్యక్తం చేశారు. మండలంలో జరిగిన ఉపాధి తనిఖీల గ్రామసభలు గంధర గోలాల మధ్య ముగిశాయి. ఈకార్యక్రమంలో ఏపీవో మంగమ్మ, టీఎలు సంతోష్, సురేష్, సందీప్, ఈసీ నరేష్‌తోపాటు ఎస్ఆర్పీ చెన్నకేశవులు, డీఆర్పీలు, పంచాయతీ కార్యదర్శులు, వీఆర్పీలు , ఫీల్డ్ అసిస్టెంట్లు తదితరులు ఉన్నారు.

గురుకులంలో మెనూ పాటించాలి

అకస్మికంగా తనిఖీలో అదనపు కలెక్టర్

నవతెలంగాణ-మరిపెడ




గురుకులాల్లో మెనూ పాటించి విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలు అందించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, మున్సిపల్స్ ప్రత్యేకాధికారి లెనిన్ వత్సల్ టొప్పోఅన్నారు. మంగళవారం మరిపెడ మున్సిపల్ పరిధిలో మహాత్మా జ్యోతిరావు పూలే గురుకుల పాఠశాలను అకస్మికంగా ఆయన తనిఖీ చేశారు. కార్యాలయంలో ఉపాధ్యాయుల రికార్డును పరిశీలించారు. విద్యార్థులు హాస్టల్‌లో ఎదురవుతున్న సమస్యలను తెలుసుకున్నారు. ఈకార్యక్రమంలో ప్రిన్సిపాల్ అనిత , అధ్యాపక బృందం, తదితరులు ఉన్నారు.

అక్రమంగా నిల్వ చేసిన ఇసుక సీజ్

నవతెలంగాణ-గార్ల:



ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా నిల్వ చేసిన ఇసుక డంప్‌ను నిల్వ చేసినట్లు మండల రెవెన్యూ ఆర్ఐ స్వప్న తెలిపారు. గ్రామస్థుల విశ్వసనీయ సమాచారం మేరకు రెవెన్యూ అధికారులు, పోలీసు సిబ్బందితో కలిసి మండలంలోని రాంపురం సమీపంలో అక్రమంగా నిల్వ చేసిన ఇసుక డంప్‌ను సీజ్ చేసినట్లు తెలిపారు. సీజ్ చేసిన ఇసుక డంప్ విలువ సుమారుగా 40 ట్రాక్టర్ల వరకు ఉంటుందని తెలిపారు. ఈకార్యక్రమంలో పోలీస్ సిబ్బంది తిరుమలరావు, రాము తదితరులు ఉన్నారు.

రోడ్డు భద్రత నియమాలు పాటించడం అందరి బాధ్యత

- ఎస్పీ సుదీర్ రామ్‌నాథ్ కేకన్

నవతెలంగాణ-మహబూబాబాద్

రోడ్డు భద్రత నియమాలు పాటించడం మన అందరి బాధ్యత అని, రోడ్డు ప్రమాదాలు నష్టపోతున్న వారిలో ఎక్కువ శాతం యువతే ఉన్నారని ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్ అన్నారు. మంగళవారం రోడ్డు భద్రత మాసోత్సవాల సందర్భంగా జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో మహబూబాబాద్ టౌన్ పోలీస్ స్టేషన్ నుండి నెహ్రూ సెంటర్ మీదిగా అండర్ బ్రిడ్జి, మదర్ థెరిస్సాబొమ్మ, బస్ స్టాండ్ రోడ్డు, నర్సంపేట బైపాస్, వైస్సార్ బొమ్మ మునిసిపల్ ఆఫీసు నుండి తిరిగి టౌన్ పోలీస్ స్టేషన్ వరకు నిర్వహించిన భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ జెండా ఊపి ప్రారంభించి బైక్ నడుపుతూ ర్యాలీలో పాల్గొన్నారు. అనంతరం ఎస్పీ మాట్లాడుతూ ఇటీవల కాలంలో రోడ్డు ప్రమాదాల్లో ఎక్కువ మరణాలు సంభవిస్తున్నందునే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రోడ్డు భద్రతా వారోత్సవాల నుంచి మాసోత్సవాలుగా నిర్వహిస్తున్నాయని తెలిపారు. ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత నియమాలు పాటించాలన్నారు. జిల్లాలో రోడ్డు ప్రమాదాలు జరిగినప్పుడు తక్షణం స్పందించి సహాయం చేస్తున్న శ్రీనివాస్ అనే యువకుడిని సన్మానం చేసి హెల్మెట్ ను బహుకరించారు. ఈకార్యక్రమంలో మహబూబాబాద్ డీఎస్పీ తిరుపతిరావు, టౌన్ సీఐ దేవేందర్, రూరల్ సీఐ సరవయ్య, ఎస్‌బీ ఇన్స్‌పెక్టర్ చంద్రమౌళి, డీసీఆర్బీ ఇన్స్‌పెక్టర్ సత్యనారాయణ, బయ్యారం సీఐ రవి, సైబర్ క్రైమ్ ఇన్స్‌పెక్టర్ వెంకటేశ్వర్లు, ఇన్స్‌పెక్టర్, శంకర్, ఇతర అధికారులు పోలీసు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

పీడీఎస్ లారీ బియ్యం పట్టివేత

- 430 బస్తాలు స్వాధీనం..!



నవతెలంగాణ-గూడూరు

మండలంలోని అప్పరాజుపల్లి గ్రామంలో రాజరాజేశ్వరి మిల్లులో పీడీఎస్ బియ్యం లారీని పట్టుకున్నట్లు ఓఎస్‌డీ టాస్క్ ఫోర్స్ ప్రభాకర్ రావు తెలిపారు. పూర్తి వివరాలను వివరించారు. సోమవారం రాత్రి 12 గంటల ప్రాంతంలో పక్కా సమాచారం మేరకు దాడులు నిర్వహించామన్నారు. పీడీఎస్ బియ్యం లారీ లోడ్ అవుతుందని సమాచారం మేరకు మా బృందం అక్కడికి వెళ్ళగా లారీ లోడ్ అవుతుంది. వెంటనే గూడూరు పోలీసులకు సమాచారం అందించాం. అదే క్రమంలో రెండు ద్విచక్ర నెంబర్ ప్లేట్ లేని వాహనాలపై ఇద్దరు వ్యక్తులు గ్రామాలలో పీడీఎస్ బియ్యంతో వస్తున్న క్రమంలో వారిని విచారించగా చుట్టు గ్రామాలలో ప్రజల వద్ద నుండి పది రూపాయల చొప్పున కొనుగోళ్లు రూ.16లతో విక్రయిస్తామని తెలిపినట్లు పేర్కొన్నారు. వారిని వెంటనే పోలీసులకు అప్పగించినటు, వాహనాలను కూడా పోలీస్ స్టేషన్ కు తరలించినట్లు పేర్కొన్నారు. లారీలో లోడ్ అవుతున్న బియ్యాన్ని పరిశీలించగా పీడీఎస్ బియ్యం బస్తాలు వరంగల్ జిల్లా ఖానాపురం మండలంలోని రంగంపేటలోని శ్రీశివరాం రైస్‌మిల్లుకు సంబంధించిన బస్తాలు తరలిస్తున్నట్లు పేర్కొన్నారు. వెంటనే వరంగల్ జిల్లా ఓఎస్‌డీకి కూడా సమాచారం అందించినట్లు పేర్కొన్నారు. సుమారుగా లారీలో430 బస్తాలను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. అన్ని కోణాలలో విచారణ చేపడుతున్నట్లు తెలిపారు. శాఖపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో డీఎస్ఓ ప్రేమ్‌కుమార్, ఏఎస్ఓ రమేష్, సీనియర్ అసిస్టెంట్ లక్ష్మారెడ్డి, జూనియర్ అసిస్టెంట్ శ్రీకాంత్‌లు పాల్గొన్నారు.

అధికారుల ఆదేశాలు భేఖాతర్..!

- సీసీ రోడ్ల నిర్మాణానికి నాసిరకం ఇసుక వాడుతున్న గుత్తేదారు



నవతెలంగాణ-గార్ల:

పంచాయతీ రాజ్ శాఖ ఉన్నతాధికారుల ఆదేశాలు బేఖాతర్ చేస్తూ మండలంలోని ఓ గ్రామంలో నాసిరకం ఇసుకను సీసీ రోడ్ల నిర్మాణానికి వాడుతూ ప్రభుత్వ సొమ్ము కాజేసేందుకు ఓ కాంట్రాక్టర్ ప్రయత్నం చేస్తున్నాడు. వివరాల్లోకి వెళ్తే మండలంలోని ముల్కనూర్ పంచాయతీ గుంపెళ్లగూడెం గ్రామంలో మండల పరిషత్ నిధులతో నూతనంగా నిర్మిస్తున్న సీసీ రోడ్ల నిర్మాణానికి సంబంధిత కాంట్రాక్టర్ స్థానిక చెరువు, కుంటలలో దొరికే నాసిరకం ఇసుకను వాడుతూ యధచ్ఛగా సీసీ రోడ్ల నిర్మాణం చేపడుతున్న నట్లు గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. అంతర్గత రోడ్ల అభివృద్ధి కి ఎన్నో ఏండ్లు గా గిరిజనులు ఎదురు చూస్తున్న సమయంలో సీసీ రోడ్లు మంజూరు అయ్యాయనే సంతోషాన్ని మిగల్చకుండానే కాంట్రాక్టర్ కాసుల కక్కుర్తికి ఆశపడి నాసిరకం ఇసుకను వాడుతూ ప్రభుత్వ అధికారులను మోసం చేస్తున్నట్లుగా స్థానిక ప్రజలు ఆరోపిస్తున్నారు. సంబంధిత శాఖ, ఇంజనీరింగ్ అధికారుల సమక్షంలో సీసీ రోడ్డు నిర్మాణం చేపట్టాల్సి ఉండగా అధికారులు లేకుండానే నాసిరకం ఇసుకను సీసీ రోడ్డు నిర్మాణానికి వాడడం వల్ల సీసీ రోడ్డు నాణ్యత ప్రమాణాలపై ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. నా సిరకం ఇసుక వాడవద్దని గ్రామస్తులు అధికారులకు తెలియపరచడంతో సంబంధిత అధికారులు నాసిరకం ఇసుక తీసి, నాణ్యమైన ఇసుకను వాడాలని సూచించినప్పటికీ సంబంధిత కాంట్రాక్టర్ అధికారుల ఆదేశాలను బేఖాతర్ చేయడం గమనార్హం. తక్షణమే ప్రభుత్వ అధికారులు స్పందించి క్వాలిటీ కంట్రోల్ అధికారులచే నాసిరకంగా నిర్మాణం చేపట్టిన రోడ్డును పరీక్షించి, ప్రజాధనం దుర్వినియోగాన్ని అరికట్టాలని గ్రామస్తులు కోరుతున్నారు. ఈవిషయమై సంబంధిత ఎఈ అనిల్‌కు ఫోన్ చేసినా స్పందించక పోవడంతో డీఈఈ వాసును వివరణ కోరగా సీసీ రోడ్డు నిర్మాణానికి తీసుకొచ్చిన నాసిరకం ఇసుకను మార్చి, నాణ్యమైన ఇసుక వాడాలని కాంట్రాక్టర్‌కు చెప్పడం జరిగిందని, సీసీ రోడ్డు పనుల వద్ద ఇసుకను బుధవారం పరిశీలిస్తానని తెలిపారు.



గూడ్స్ వాహనంలో రైతు కూలీలు ప్రయాణించొద్దు : ఎస్ఐ

నవతెలంగాణ-చిట్యాల

గూడ్స్ వాహనాలలో రైతు, మహిళా కూలీలు ప్రయాణించవద్దని ఎస్ఐ శ్రావణ్ కుమార్ అన్నారు. రోడ్డు భద్రత మాసోత్సవాలలో భాగంగా మంగళవారం పలు గ్రామాలలో రోడ్డు భద్రత నియమాలు, జాగ్రత్తల గురించి వివరించారు. చిట్యాల రైతు వేదిక మీదుగా వ్యవసాయ కూలీలు గూడ్స్ వాహనాలలో పరిమితిని మించి వెళ్లడం గమనించి వారిని ఆపి అవగాహన కల్పించారు. గతంలో జరిగిన రోడ్డు ప్రమాదాల గురించి వివరించారు. రైతు కూలీలు ప్యాసింజర్ వెహికల్ లో మాత్రమే ప్రయాణించాలని అన్నారు. భద్రత నియమాలను పట్టించుకోకుండా గూడ్స్ వాహనాల యజమానులు పరిమితిని మించి రైతు కూలీల ఎక్కించుకోవడం వల్ల అదుపుతప్పి యాక్సిడెంట్లు జరుగుతాయన్నారు. రైతు కూలీలు వారి పిల్లలకు ద్విచక్ర వాహనాలు ఇస్తే వాహనం ఇచ్చిన యజమానిపై కేసులు నమోదవుతాయని హెచ్చరించారు. ఎస్సై మధుసూదన్, కానిస్టేబుల్ సందీప్, సురేష్, నాగరాజు, ఉమెన్ కానిస్టేబుల్ శ్రావణి పాల్గొన్నారు.



పాస్టర్ ఫెలోషిప్ క్యాలెండర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-మహదేవపూర్

కాటారం మండలం దేవరంపల్లి బేతెస్త ప్రార్థన మందిరంలో మంగళవారం కాటారం డివిజన్ పాస్టర్స్ ఫెలోషిప్ తరపున కాటారం డివిజన్ పాస్టర్ ఫెలోషిప్ నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరించారు. కాటారం మాజీ ఎంపీపీ పంతకాని సమ్మయ్య పాల్గొని క్యాలెండర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పంతకాని సమయ్య మాట్లాడుతూ మంత్రి శ్రీధర్ బాబు పాస్టర్లకు ఇచ్చిన హామీ మేరకు మందిరాలకు కాంపౌండ్ వాల్స్ బోర్ వెల్స్, చర్చిల్లేని చోట చర్చిల నిర్మాణానికి, పాస్టర్లకు డబల్ బెడ్ రూమ్ ఇండ్లు మంజూరు విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం పాస్టర్లకు సహాయం చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాటారం డివిజన్ పాస్టర్స్ ఫెలోషిప్ ప్రెసిడెంట్ పాస్టర్ ఎం డేవిడ్ మార్క్, గౌరవాధ్యక్షులు పాస్టర్ అబ్రహం, వైస్ ప్రెసిడెంట్ పాస్టర్ ఆదాము, ట్రెజరర్ బన్సీలాల్, జాయింట్ సెక్రెటరీ ప్రకాష్, పాస్టర్ రవి పాస్టర్ డానియల్ పాస్టర్ ఐజాక్, కాటారం మండల సేవకులు పాస్టర్ రూబేను, పాస్టర్ కోటీష్, కాటారం మండల పాస్టర్స్ పాల్గొన్నారు.



డీటీఎఫ్ నూతన కార్యవర్గం

నవతెలంగాణ-మహదేవపూర్

డీటీఎఫ్ పలిమెల మండలశాఖ నూతన కార్యవర్గం ఎన్నికలు మంగళవారం మండల కేంద్రంలో నిర్వహించారు. డిటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి, ఎన్నికల అధికారిగా జిల్లా కన్వీనర్, మహాదేవపూర్ జోనల్ నిర్మాణ బాధ్యులు బొమ్మన తిరుపతిరెడ్డి పాల్గొన్నారు. మండల అధ్యక్షులు కే శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి జి సంపత్ పాల్గొన్నారు. ప్రధాన కార్యదర్శి తన నివేదికలో మండలంలో జరిగిన వివిధ కార్యక్రమాల నివేదిక సమర్పించారు. అనంతరం మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా ప్రధాన కార్యదర్శి అయిత తిరుపతి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగ సమస్యలు పరిష్కరించాలన్నారు. జిల్లా కన్వీనర్ బొమ్మన తిరుపతి రెడ్డి మాట్లాడుతూ వృత్తి నిబద్ధత, సామాజిక బాధ్యత గురించి వివరించారు. అనంతరం మండల కమిటీని ప్రకటించారు. అధ్యక్షులుగా కె శ్రీనివాసరావు, యూపీఎస్ పలిమెల ప్రధాన కార్యదర్శిగా జి సంపత్, ఎంపీ యుపిఎస్ పంకన ఉపాధ్యక్షులుగా ఎం శంకర్, కె కనకలక్ష్మి, ఏ సత్యానంద్, లంకలగడ్డ కార్యదర్శులుగా జి త్రివేణి, ఎస్ రమేష్ కుమార్‌తోపాటు తదితర నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు



అంబేద్కర్ జీవిత చరిత్ర గ్రంథాలు పంపిణీ

నవతెలంగాణ-మహదేవపూర్

ఆల్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ సొసైటీ రిజిస్ట్రేషన్ నెంబర్ 542 సొసైటీ 12 అనుబంధ శాఖలలో ఒక్కటైన సొసైటీ గ్రంథాలయశాఖ ఆధ్వర్యంలో మహాముత్తారం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులకు అంబేద్కర్ జీవిత చరిత్ర గల గ్రంథాన్ని ఉచితంగా పంపిణీ చేశారు. పుస్తకాన్ని అధ్యయనం చేసిన 15 రోజుల తర్వాత ఆల్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ సొసైటీ గ్రంథాలయశాఖ కాటారం సబ్ డివిజన్ అధ్యక్షులు రాజేందర్, ప్రధాన కార్యదర్శి చకినాల మహేందర్, మహాముత్తారం మండల అధ్యక్షులు రాజు ఆధ్వర్యంలో విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులు, ప్రైజ్ మనీ అందించనున్నట్టు వారు తెలిపారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో సొసైటీ నిస్వార్థ సామాజిక సేవా కార్యకర్తలు లింగమల్ల జ్యోతి శంకరయ్య, సొసైటీ గ్రంథాలయశాఖ కాటారం సబ్ డివిజన్ అధ్యక్షులు గంధం రాజేందర్, ప్రధాన కార్యదర్శి చకినాల మహేందర్ మహాముత్తారం మండల అధ్యక్షులు రామగిరి రాజు , రైతు విభాగం జోనల్ అధ్యక్షులు లింగమల్ల వెంకటస్వామి, జిల్లా నాయకులు లింగమల్ల పోచయ్య, తదితరులు పాల్గొన్నారు,

గ్రామ కార్యదర్శులకు మినహాయింపు ఇవ్వాలి

నవతెలంగాణ-మహదేవపూర్

రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారుల ఎంపికలో గ్రామ కార్యదర్శులకు మినాయింపు ఇవ్వాలని గ్రామ కార్యదర్శులు కోరారు. మంగళవారం స్థానిక ఎంపీఓ ప్రసాద్‌కు వినతిపత్రం ఇచ్చారు ఈ కార్యక్రమంలో భూపాలపల్లి జిల్లా గౌరవ అధ్యక్షులు సమ్మయ్య, జిల్లా ఉపాధ్యక్షులు సృజన్, గ్రామ కార్యదర్శులు దామోదర్, అంజలి, ప్రసాద్ మహేష్, సత్యనారాయణ, గాయత్రి, తదితరులు పాల్గొన్నారు.



3కే రన్ విజేతలకు సన్మానం

నవతెలంగాణ -తాడ్వాయి



జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల సందర్భంగా గత నెల ఫిబ్రవరి 25న ములుగు జిల్లా ఎస్పీ శబరిస్ ఆధ్వర్యంలో నిర్వహించిన 3కే రన్ పోటీల్లో విజేతలకు మంగళవారం స్థానిక ఎస్సై శ్రీకాంత్ రెడ్డి వారి స్వగ్రామంలో ఘనంగా సన్మానించి, షూలు ప్రదానం చేశారు. అనంతరం అన్నారం గుత్తి కోయ గుంపులో కార్డెన్ సెర్చ్ నిర్వహించారు. ఇల్లు ఇల్లు తిరిగి వారికి కౌన్సెలింగ్ ఇచ్చారు. అనంతరం వాహనాలను తనిఖీ చేశారు. అసాంఘిక కార్యకలాపాలకు తావివ్వొద్దని సూచించారు. గుర్తుతెలియని వ్యక్తులు ఎవరైనా వస్తే స్థానిక పోలీస్ స్టేషన్‌కు సమాచారం ఇవ్వాలన్నారు. ఎల్లాపూర్ రోడ్డుపై వాహనాల తనిఖీ నిర్వహించారు. మద్యం సేవించి వాహనాలు నడుపొద్దని సూచించారు. ఆయన వెంట ట్రెయినీ ఎస్సై, పోలీస్ కానిస్టేబుల్ పూజారి రమేష్, తదితరులు పాల్గొన్నారు.

యూపీఎస్‌కు వ్యతిరేకంగా నిరసనల వెల్లువ





నవతెలంగాణ - ములుగు

జనవరి 24న కేంద్ర ఆర్థికశాఖ యూనిఫైడ్ పెన్షన్ విధానంపై జారీచేసిన నోటిఫికేషన్‌ను వ్యతిరేకిస్తూ మంగళవారం ములుగు జిల్లా వ్యాప్తంగా తెలంగాణ రాష్ట్ర కంట్రీబ్యూటరీ పెన్షన్స్ స్కీం ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో యూపీఎస్ ప్రతులను దగ్ధం చేసి నిరసనలు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు అన్నవరం రవికాంత్, ప్రధాన కార్యదర్శి మంకిడి రవి మాట్లాడుతూ సిపీఎస్‌ను రద్దుచేసి పాత పెన్షన్ పునరుద్ధరించాలని అన్నారు. దశాబ్ద కాలంగా తీవ్ర పోరాటం చేస్తుంటే ఇప్పుడు కేంద్ర ఆర్థికశాఖ కార్పొరేట్ శక్తులకు తలొగ్గి యుపిఎస్ విధానం తీసుకురావడం అప్రజాస్వామికమని అన్నారు. ఇది కేవలం షేర్ మార్కెట్లోకి నిరంతరాయంగా పెట్టుబడులు పెట్టే విధంగా ఉందన్నారు. ఈ విధానంలో ఉద్యోగ ఉపాధ్యాయ కుటుంబ సామాజిక భద్రత కోణం లేదని విమర్శించారు. ఈ విధానం వల్ల ఉద్యోగి తన సర్వీస్ కాలంలో జమ చేసిన ప్రతినెల బేసిక్ ప్లస్ డిఏలో 10 శాతం చొప్పున జమ చేసిన సొమ్మును ఎన్పీఎస్ ట్రస్ట్‌కు బదిలీ చేసిన తర్వాతనే ఉద్యోగికి సర్వీస్ పెన్షన్ నిర్ణయించడం దారుణమన్నారు. ఉద్యోగ ఉపాధ్యాయులకు కంట్రిబ్యూషన్ లేకుండా పెన్షన్ అనేది రాజ్యాంగం కల్పించిన హక్కు అన్నారు. సీపీఎస్ ఉద్యోగుల సంఘం నాయకులు సుధాకర్, నరేష్, పత్తిరి శ్రీధర్, సమ్మయ్య, కుమారస్వామి, అరుణ, సౌమ్య, జయ, ఇందిర ప్రియదర్శిని, బాలాజీ, రుక్షాన బేగం, అజ్మత్ పాషా, ఉస్మాన్, సూరయ్య, నరహరి, తదితరులు పాల్గొన్నారు.

యూపీఎస్ వద్దు

యూపీఎస్ వద్దు ఓపీఎస్ ముద్దు అని తెలంగాణ ఎంప్లాయిస్ అసోసియేషన్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం మండలంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. తెలంగాణ ఎంప్లాయిస్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు గుల గట్టు సంజీవ మాట్లాడుతూ.. ములుగు జిల్లా పంచాయతీరాజ్ డిపార్ట్మెంట్ ఆవరణలో యూపీఎస్ గెజిట్ పత్రాలను దగ్ధం చేసినట్టు చెప్పారు. టి అసోసియేట్ ప్రెసిడెంట్ భూక్య వెంకటేశ్వర్లు, బీరెల్లి సమ్మయ్య, పూర్ణ చందర్, గంధం లక్ష్మణ్, రాజ నరసయ్య, రాజు, రమేష్, శరత్, చందు, ముఖ్య అతిథులుగా సిపిఎస్ ఉద్యోగుల సంఘం నాయకులు అన్నవరం రవికాంత్, మంత్రి రవి తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగులను మోసం చేయడమే..

కేంద్ర ప్రభుత్వం 1 ఏప్రిల్ 2025నుండి అమలు చేయడానికి పూనుకున్న యూనిఫైడ్ పెన్షన్ స్కీమ్(యూపిఎస్) విధానాన్ని వెంటనే వెనక్కి తీసుకోవాలని టిపిటిఎఫ్ సీనియర్ నాయకులు దిలీప్ అన్నారు. మంచినీళ్ళపల్లి ఎంపీపీఎస్ పాఠశాలలో మంగళవారం ప్లకార్డులు ప్రదర్శించి నిరసన తెలిపారు. ఈ నూతన పెన్షన్ విధానాలను అందరూ వ్యతిరేకించాలని కోరారు. ప్రభుత్వాలు ఆలోచించి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. గతంలో, ప్రస్తుతం కోర్టుల సూచనలు పరిగణనలోకి తీసుకోవాలని కోరారు. పాఠశాల ఉపాధ్యాయులు ఉమాశంకర్, తదితరులు పాల్గొన్నారు.



హైకోర్టు తీర్పు పట్ల హర్షం

- రైతు స్వరాజ్య వేదిక జయశంకర్ భూపాలపల్లి జిల్లా కన్వీనర్ కర్ణాటకపు సమ్మయ్య, కో కన్వీనర్ చల్లగురుగుల సంజీవ్

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

రైతు ఆత్మహత్య కుటుంబాలకు నష్టపరిహారం ఇవ్వాలని హైకోర్టు తీర్పు పై రైతు స్వరాజ్య వేదిక జయశంకర్ భూపాలపల్లి జిల్లా కమిటీ హర్షం వ్యక్తం చేస్తున్నట్లు రైతు స్వరాజ్య వేదిక జయశంకర్ భూపాలపల్లి జిల్లా కన్వీనర్ కర్ణాటక సమ్మయ్య కో-కన్వీనర్ చల్ల గురుకుల సంజీవ్ తెలిపారు. మంగళవారం భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని బాతాల రాజన్న భవన్‌లో విలేకరుల సమావేశం లో సమ్మయ్య మాట్లాడారు. గత ప్రభుత్వ హయాంలో 2014 నుండి జరిగిన రైతు ఆత్మహత్య కుటుంబాలకు 6 లక్షల నష్టపరిహారం ఇస్తామని చెప్పిన గత ప్రభుత్వం 2014 నుండి 2021 సుమారు 7వేలమంది రైతులు ఆత్మహత్య చేసుకోగా కొంత మంది రైతు ఆత్మహత్య కుటుంబాలకు మాత్రమే 194జిఓ ద్వారా నష్టపరిహారం అందించిందని గుర్తు చేశారు. రైతు బీమా ప్రకటించిన తరువాత 194 జీఓను పక్కన పెట్టి రైతు ఆత్మహత్య కుటుంబాలకు నష్టపరిహారం చెల్లించ లేదని అన్నారు. దీంతో కౌలు రైతుల ఆత్మహత్య కుటుంబాలకు తీరని నష్టం జరుగుతోందన్నారు. 194 జిఒను అమలు చేసి ఆత్మహత్య చేసుకున్న కుటుంబాలకు నష్టపరిహారం ఇవ్వాలని కోరుతూ రైతు స్వరాజ్య వేదిక తరఫున 2021లో హైకోర్టులో పిల్ వేశామని అన్నారు. 2023లో అర్హులకు నాలుగు నెలలలోపు నష్టపరిహారం ఇవ్వాలని హైకోర్టు తీర్పు వెలువడిందని అన్నారు. రాష్ట్రంలో141 రైతు ఆత్మహత్య కుటుంబాలకు ప్రభుత్వం నిధులు విడుదల చేసిందన్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లాకు చెందిన16 రైతు ఆత్మహత్య కుటుంబాలకు నష్టపరిహారం అందించడం సంతోషం అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత సుమారు 250 మంది రైతులు అప్పుల బాధతో ఆత్మహత్య చేసుకోగా గత ప్రభుత్వ హయాంలో జరిగిన ప్రస్తుతం జరుగుతున్న రైతు ఆత్మహత్య కుటుంబాలను త్రిసభ్య కమిటీ ద్వారా పరిశీలించి విచారణ చేపట్టి నష్టపరిహారం అందించాలని డిమాండ్ చేశారు. సమావేశంలో రైతు స్వరాజ్య వేదిక సభ్యులు యాస నర్సయ్య,తదితరులు పాల్గొన్నారు.



విచారణ జరిపి చర్యలు తీసుకోవాలి : ఎస్ఎఫ్ఐ

- ఎస్ఎఫ్ఐ మండల ప్రధాన కార్యదర్శి దికొండ భరత్

నవతెలంగాణ - ములుగు

మల్లంపల్లి పాఠశాల ప్రిన్సిపాల్ నిర్లక్ష్యం వల్ల పేద మధ్యతరగతి విద్యార్థులకు విద్యాబోధన పూర్తిస్థాయిలో అందడం లేదని, తగు చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ మండల ప్రధాన కార్యదర్శి దీకొండ భరత్ కోరారు. మంగళవారం మల్లంపల్లి సోషల్ వెల్ఫేర్ పాఠశాలలో సర్వే చేశారు. అనంతరం ఆయన మాట్లాడారు. ప్రిన్సిపాల్ నిర్లక్ష్యం నిర్లక్ష్యం ఉండటంతో విద్యార్థులు రోడ్ల పైన ఫోన్లు పట్టుకొని తిరిగే పరిస్థితి ఉందన్నారు. పాఠశాలలో పూర్తిస్థాయిలో బాత్రూంలు, ఫ్యాన్లు, భోజన సదుపాయం లేవన్నారు. విద్యార్థులు అనేకమైన ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. వెంటనే విద్యారంగ సమస్యలను పరిష్కరించకుంటే పోరాటాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు రాజకుమార్, డెన్నీ, విజయ్ తదితరులు పాల్గొన్నారు.



వాస్తవాలకు ప్రతిరూపంగా ఉండాలి

- జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మెన్ భానోత్ రవిచందర్

నవతెలంగాణ- ములుగు

ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకురావడంలో జర్నలిజం వాస్తవాలకు ప్రతిరూపంగా ఉండాలని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ భానోత్ రవిచందర్ అన్నారు. జిల్లా కేంద్రంలోని జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యాలయంలో ట్రైబల్ వర్కింగ్ జర్నలిస్టు అసోసియేషన్ 2025 నూతన క్యాలెండర్‌ను మంగళవారం ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. ప్రజలకు,ప్రభుత్వానికి మధ్య అనుసంధానంగా ఉంటూ సమస్యలను పరిష్కారానికి ముందుండాలని అన్నారు. కార్యక్రమంలో ట్రైబల్ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు బానోతు వెంకన్న, గౌరవ అధ్యక్షుడు భూక్యా సునీల్, వర్కింగ్ ప్రెసిడెంట్ సుధాకర్, కార్యదర్శి శరత్, ఉపాధ్యక్షుడు పోరిక సునీల్ , ఐజేయు నాయకులు దాడుల కమిటీ చైర్మన్ జాలిగం శ్రీనివాస్, ఆవుల వెంకన్న, రాజు తదితరులు పాల్గొన్నారు.

100 శాతం ఉత్తీర్ణత కోసం కృషి చేయాలి

- డీసీఈబీ కార్యదర్శి ఈ సూర్యనారాయణ

నవతెలంగాణ - ములుగు



మార్చిలో నిర్వహించబోయే పదవ తరగతి వార్షిక పరీక్షలలో ములుగు జిల్లా విద్యార్థులు 100శాతం ఉత్తీర్ణత సాధించేలా ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు కృషి చేయాలని డిసిఇబి కార్యదర్శి ఈ సూర్యనారాయణ అన్నారు. మంగళవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ ఉత్తమ ఫలితాల సాధన కోసం ప్రతిరోజు ఉదయం, సాయంత్రం ఒక గంట అదనంగా తరగతుల నిర్వహణ కోసం గతంలోనే ఉత్తర్వులు ఇచ్చామని అన్నారు. పరీక్షలు సమీపిస్తున్న తరుణంలో మరింత ప్రణాళిక బద్ధంగా విద్యార్థులను పరీక్షలకు సంసిద్ధులను చేయటం కోసం 40 రోజుల ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక తయారుచేసి ముద్రించి పాఠశాల ప్రధానోపాధ్యాయులకు అం దజేయడం జరిగిందని అన్నారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు సద్వి ని యోగం చేసుకోవాలన్నారు. ఫిబ్రవరి 17వ తేదీ నుండి పూర్తి సిలబస్తో వార్షిక పరీక్ష మాదిరిలో గ్రాండ్ టెస్ట్ నిర్వహిస్తామన్నారు. మార్చి 6వ తేదీ నుండి ప్రీ ఫైనల్ పరీక్షలు నిర్వహిస్తామని అన్నారు. విద్యార్థులు 100 శాతం పాఠ శాలకు హాజరు అయ్యేలా, పూర్తి సిలబస్ పునఃశ్చరణ చేసేలా ఉపాధ్యాయులు చర్యలు తీసుకోవాలని అన్నారు.

మందకృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం

నవతెలంగాణ - ములుగు

మందకృష్ణ మాదిగకు పద్మశ్రీ అవార్డు వచ్చిన సందర్భంగా మంగళవారం జిల్లా కేంద్రంలో అంబేద్కర్ విగ్రహం వద్ద ఆయన చిత్రపటానికి ఎమ్మార్పీఎస్ ములుగు మండల అధ్యక్షులు కోతి కార్తీక్ మాదిగ ఆధ్వర్యంలో పాలాభిషేకం చేశారు. ఎంఎస్‌పి జిల్లా అధ్యక్షులు మడిపల్లి శ్యాంబాబు మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు పుల్లూరి కరుణాకర్ మాదిగ హాజరై మాట్లాడారు. మందకృష్ణకు పద్మశ్రీ అవార్డు ప్రకటించినందుకు కేంద్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఎంఎఫ్ జిల్లా కోఆర్డినేటర్ నెమలి నరసయ్య మాదిగ, ఎంఎస్పి జిల్లా సీనియర్ నాయకులు వావిలాల స్వామి మాదిగ, జిల్లా ప్రధాన కార్యదర్శి కడప శ్యాం మాదిగ, ఎంఎస్పి జిల్లా ఉపాధ్యక్షులు మరాటి రవీందర్ మాదిగ, విహెచ్పిఎస్ రాష్ట్ర నాయకులు కొడారి సాంబయ్య మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు గుగ్గిళ్ళ సురేష్ మాదిగ, తోకల రాంబాబు మాదిగ, వికలాంగుల రాష్ట్ర నాయకులు చంద్రమౌళి, బీహెచ్పీఎస్ జిల్లా అధ్యక్షులు బానోత్ బద్రు నాయక్, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు ఏం పెళ్లి జాషువా, తదితరులు పాల్గొన్నారు.

ఫిబ్రవరి 7న లక్ష డప్పుల వెయ్యి గొంతుకుల మహాప్రదర్శనలు : ఎంఎస్పీ

నవతెలంగాణ -ములుగు

ఫిబ్రవరి 7న హైదరాబాదులో లక్ష డప్పుల వెయ్యి గొంతుకుల మహాప్రదర్శనలు విజయవంతం చేయాలని ఎంఎస్పి జిల్లా అధ్యక్షులు మడి పెళ్లి శ్యాంబాబుమాదిగ పిలుపునిచ్చారు. జిల్లా కేంద్రంలో రిటైర్డ్ భవన్‌లో ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల ములుగు జిల్లా అత్యవసర సమావేశం ఎమ్మార్పీఎస్ మ జిల్లా అధ్యక్షులు పుల్లూరు కరుణాకర్ మాదిగ అధ్యక్షతన మంగళవారం జరిగింది. మడిపల్లి శ్యాంబాబు హాజరై మాట్లాడారు. జిల్లాలో ప్రతి గ్రామం నుండి పెద్ద ఎత్తున హైదరాబాదుకు తరలి రావాలని కోరారు. నెమలి నరసయ్య మాదిగ, వావిలాల స్వామి మాదిగ, జిల్లా సీనియర్ నాయకులు కడప శ్యామ్‌మాదిగ, మరాఠీ రవీందర్ మాదిగ, తోకల రాంబాబు మాదిగ, గుగ్గిళ్ళ సురేష్ మాదిగ, కోతి కార్తీక్ మాదిగ, ఏం పెళ్లి జాషువా మాదిగ, ఈసంపల్లి సురేందర్ మాదిగ, తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి బీజేపీ పరామర్శ

నవతెలంగాణ-టేకుమట్ల

టేకుమట్ల మండలంలోని వంగిడిపల్లి గ్రామానికి చెందిన బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి బండారి సమ్మయ్య తండ్రి రాజయ్య వారం రోజుల క్రితం మృ తిచెందాడు. మంగళవారం బాధిత కుటుంబాన్ని బీజేపీ నాయకులు కాసర్ల అరవింద రెడ్డి, జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ దుగ్యాల రామచంద్రరావు పరామర్శించారు. నాయకులు దేశెట్టి సునీల్, మండల ప్రధాన కార్యదర్శి గుర్రపు నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

గణితం, వాచ్మెన్ పోస్టులు భర్తీ చేయాలి

అభ్యుదయ యువజన సంఘం అధ్యక్షులు బోజారావు

నవతెలంగాణ -తాడ్వాయి

ములుగు జిల్లా తాడ్వాయి మండలం మేడారం లోని ఆశ్రమ గిరిజన ఉన్నత పాఠశాల బాలికలు, మేడారం ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో ఖాళీగా ఉన్న గణితం పోస్టును, వాచ్మెన్ పోస్టులను వెంటనే నియమించాలని మేడారం అభ్యు దయ యువజన సంఘం అధ్యక్షులు సిద్ధబోయిన బోజారావు డిమాండ్ చేశారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఆసియా ఖండంలోనే అతిపెద్ద ఆదివాసీ గిరిజన జాతర అయినటువంటి మేడారం గ్రామంలో ఉన్న, మేడారం ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో 650 మంది గిరిజన విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారని అన్నారు. ఈ పాఠశాలలో గణితం పోస్టు, వాచ్మెన్ పోస్టులు ఎప్పటినుండో ఖాళీగా ఉన్నాయని, సంబంధిత అధికారులు వెంటనే భర్తీ చేయాలని కోరారు.

ఎస్సీ వర్గీకరణకు ముస్లిం మైనార్టీల మద్దతు

నవతెలంగాణ-మహదేవపూర్

ఎస్సీ వర్గీకరణ అమలు కోసం ఫిబ్రవరి 7న హైదరాబాద్ లో వేల గొంతులు - లక్షల డప్పుల కార్యక్రమం నిర్వహిస్తున్న నేపథ్యంలో ముస్లిం మైనారిటీ సమాజం మద్దతు తెలిపిందని ఎమ్మార్పీఎస్ మహదేవపూర్ అధ్యక్షులు బెల్లంకొండ సురేష్ మంగళవారం ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. హైదరాబాద్ లో ఎస్సీ వర్గీకరణకు ముస్లిం మైనారిటీల సంఘీభావ సదస్సు సయ్యద్ ఇస్మాయిల్ ఆధ్వర్యంలో జరిగిందని, మందకృష్ణ మాదిగ ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ పోరాటానికి మద్దతు ఇవ్వాలని కోరారు. అందుకు ముస్లిం మైనార్టీ నేతలు స్పందించి మద్దతు తెలిపారన్నారు.

ఏజెన్సీ వైద్య సేవలు మెరుగు పర్చాలి

- ఏఎన్ఎస్ రాష్ట్ర అధ్యక్షులు కొర్స నర్సింహామూర్తి

నవతెలంగాణ - ములుగు

బర్లగూడెం గ్రామానికి చెందిన తాటి కుటుంబరావు ప్రమాదానికి గురైసరైన సమయంలో వైద్యం అందక మరణించాడని, ఏజెన్సీ వైద్య సేవలు మెరుగు పర్చాలని ఏఎస్ఎస్ రాష్ట్ర అధ్యక్షులు కొర్స నర్సింహా మూర్తి కోరారు. మంగళవారం జిల్లా కలెక్టర్ దివాకరని కలిసి వినతిపత్రం ఇచ్చారు. ఒక చోట నుండి మరొక చోటికి రోగులను, క్షత గాత్రులను తరలించే రవాణా కేంద్రాలుగా ప్రభుత్వ వైద్య శాలలు మారాయని ఆరోపించారు. మారుమూల గ్రామం నుండి పాము కాటుకు గురై మండలం లోని ప్రభుత్వ వైద్య శాలకు వెళ్తే వైద్యులు నలభై కిలోమీటర్ల దూరం లో ఉన్న ఏటూరునాగారం ప్రభుత్వ వైద్య శాలకు రిఫర్ చేస్తారని, అక్కడ వైద్యులు చూసి 70కిలోమీటర్ల దూరంలో ఉన్న ములుగు ఆసుపత్రికి, అక్కడి వైద్యులు హన్మకొండ ఎంజిఎంకు తరలిస్తారని వివరించారు. ఈలోపు ప్రాణాలు మార్గ మధ్యలోనే పోతాయన్నారు. పేద ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న వైద్యుల పై చర్యలు తీసుకోవాలని కోరారు. వెంకటాపురం వాజేడు మండలాల్లో ఉన్న ప్రజలకు అత్యవసర ప్రభుత్వ ఆరోగ్య సేవలు అందక వేల ప్రాణాలు గాల్లో కలుస్తున్నాయన్నారు. గ్రామీణ ప్రాంతాల్లోనే 70 శాతం ప్రజలు ఉన్నప్పుడు అధిక శాతం ఉన్న గ్రామీణ ప్రాంతం లో వైద్య సదుపాయాలు ఏర్పాటు చేసి మెరుగైన వైద్యం అందించడం లో ప్రభుత్వం విఫలమవుతోందని విమర్శించారు. స్పందించిన కలెక్టర్ త్వరలోనే వైద్యులను నియమిస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. వాజేడు మండలం చెరుకూరు గ్రామం లో వలస గిరిజనేతరుడు చేస్తున్న అక్రమ నిర్మాణాన్ని తొలిగించాలని కోరగా స్పందించారని అన్నారు. రామచంద్ర పురం ఆదివాసి రైతులు గిరిజనేతరుల పట్టా ల్యాండ్స్ పై ఇసుక క్వారీల అనుమతులు ఇవ్వొద్దని కోరారు. చెరుకూరు, రామచంద్ర పురం గ్రామాల ఆదివాసీలు పాల్గొన్నారు.

మంత్రి శ్రీధర్ బాబుకు అభినందనల వెల్లువ

నవతెలంగాణ-మల్హర్‌రావు

సీఎం రేవంత్‌రెడ్డితో కలిసి సింగపూర్, దావోస్ పర్యటనలు దిగ్విజ యంగా పూర్తిచేసుకుని రూ.1.79 లక్షల కోట్లు పెట్టుబడులను రాష్ట్రానికి సాధించుకుని తీసుకవచ్చిన రాష్ట్ర ఐటీ, పరిశ్రమలశాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబుకు అభినందనలు వెల్లువెత్తాయి. మంగళవారం బంజారాహిల్స్ లోని మినిస్టర్ క్వార్టర్స్‌లో పలువురు కలిసి శాలువాతో సత్కరించి అభినం దనలు తెలిపారు. వీరిలో రాష్ట్ర మంత్రులు పొంగులేటి శ్రీనివాస్, రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి రెడ్డి, ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి, ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్.పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణ రావు, మాజీ ప్రభుత్వ విప్ ఆరెపల్లి మోహన్ తదితరులు పాల్గొన్నారు.





అక్రమంగా మొరం తరలింపు

నవతెలంగాణ-చిట్యాల

సహజ సంపదగా ఉన్న గుట్టలు అంతరించిపోతున్నాయి. ప్రజాసేవే ముఖ్యం.. ప్రజాసేవకే అంకితమని ప్రగల్భా లు పలుకుతున్న అధికార పార్టీ నాయకుల అండదండలతో గుట్టలను తోడెస్తు న్నారు. దీనికి తోడు ప్రభుత్వ అధికారులు సైతం పట్టించుకోక పోవడంతో మొరం దందా యథేచ్ఛగా కొనసాగుతోందనే ఆ రోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఇందుకు చిట్యాల మండలం లోని నవాబుపేట శివారు శాంతినగర్ గుట్టలే నిదర్శనం. ఇదేవిషయమై బాధ్యులపై కేసులు నమోదుచేసి చర్యలు తీసుకోవాలని కోరుతూ మంగళవారం సీపీఐ(ఎంఎల్) లిబరేషన్ పార్టీ జిల్లా కార్యదర్శి మారేపల్లి మల్లేష్, బహుజన సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షులు పున్నం బుచ్చయ్య ఆధ్వర్యంలో స్థానిక తహసీల్దార్ హేమకు వినతిపత్రం అందజేశారు. గత మూడు నెలల నుండి మొరం దందా కొనసాగుతోందిన ఆరో పించారు. తహసీల్దార్ మాత్రం ఎలాం టి అనుమతులు ఇవ్వలేదని ఎవరికీ ఎల్‌ఓసి ఇవ్వలేదని, ఒకవేళ పట్టుకున్నా 100మంది ఫోన్లు చేస్తారని, మాకు ఎలాంటి సంబంధం లేదని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. కానీ, అధికార పార్టీ అండదండలతో అధికార పార్టీ నాయకులే అక్రమ మొర దందా చేయడం దారుణమన్నారు. మైనింగ్ అధికారులు ఫారెస్ట్ అధికారులు, రెవెన్యూ అధికా రులు పట్టించుకున్న దాఖలు కానరావ డం లేదన్నారు. రోజురోజుకు సహజ వన రులు అంతరించిపోతే మానవ మును గడకే ప్రమాదంగా మారే పరిస్థితి ఏ ర్పడుతుందని అన్నారు. తక్షణమే చర్యలు తీసుకొని, అధికార పార్టీ నాయ కుల అక్రమ దందాను అరికట్టాలని కోరారు.

కోటగుళ్లలో మెడికల్ ఆఫీసర్ల పూజలు

నవతెలంగాణ-గణపురం

కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళలో మంగళవారం గణపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యురాలు అల్లూరి అనూష, రేగొండ ఆరోగ్య కేంద్రం వైద్యురాలు హిమ బిందు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు జూ లపల్లి నాగరాజు పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం కోటగుళ్ళ పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో అర్చకులు నాగరాజు వారిని ఘనంగా సన్మానించారు.



నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
హనుమకొండ
బుధవారం | జనవరి 29, 2025 | www.navatelangana.com

మారుమోగిన మాదిగల డప్పుల దరువు



నవతెలంగాణ ఎన్జీవోస్ కాలనీ

కాజీపేట చౌరస్తాలో మాదిగ మహాజనుల వేదిక ఆధ్వర్యంలో ఫిబ్రవరి 7న చలో హైదరాబాద్ లక్ష డప్పులు వేల గొంతుకల కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మాదిగ మహాజనుల వేదిక ఆధ్వర్యంలో మంగళవారం కాజీపేట చౌరస్తాలో 200 ల డప్పుల దరువుతో మహిళల కోలాటం తో కాజిపేట్ చౌరస్తా మారుమోగింది. కన్వీనర్ గబ్బేట శ్రీనివాస్ మాట్లాడుతూ మాదిగల జాతి ముద్దుబిడ్డ పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకష్ణ మాదిగ పిలుపుమేరకు ఫిబ్రవరి ఏడవ తారీఖున లక్ష డప్పులు వెయ్యి గొంతుకల కార్యక్రమం విజయవంతం చేయాలని డప్పు దరువు కార్యక్రమం చేసినారు. ఈ కార్యక్రమంలో కాజీపేట పట్టణంలోని మాదిగలందరూ పాల్గొని విజయవంతం చేసినందుకు కతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వక్తలు ఎమ్మార్పీఎస్ నాయకులు మంద కుమార్ మాదిగ బండారి సురేందర్ మాదిగ ఇంత పెద్ద ఎత్తున డప్పు చాటింపు కోలాటం కార్యక్రమం కాజిపేట్ మాదిగ మహాజనుల వేదిక నిర్వహించడం ఎంతో మంది మాదిగలకు స్ఫూర్తి నింపింది అని అన్నారు. ఈ కార్యక్రమం లో మాదిగ మహాజన వేదిక నాయకులు బొల్లె కుమార్, ఆరూరి సాంబయ్య ,మాచర్ల ప్రభాకర్, కుమ్మరి కోటిలింగం, బరిగెలా వినయ్, ఇమ్మడి రవి, మేకల రవీందర్, గొర్రె గోపాల్, పసునూరి మనోహర్ పాల్గొన్నారు.

ఫిబ్రవరి 7న ఛలో హైదరాబాద్

నవతెలంగాణ-దామెర



దామెర గ్రామంలో జరిగిన కార్యక్రమంలో దామెర గ్రామ ప్రజలు ప్రతి ఇంటి నుండి మాదిగ జాతి భవిష్యత్తు కోసం లక్ష డప్పులు వెయ్యి గొంతులు చలో ఫిబ్రవరి 7న హైదరాబాదులో జరుగు మహాసభకు తరలిరావాలని దామెర మండల అధ్యక్షుడు రవికుమార్ మాదిగ పిలుపునిచ్చారు. మందకృష్ణ మాదిగ నేతత్వంలో జరుగుచున్న మాదిగల ఏబిసిడి వర్గీకరణ కోసం జరిగే ప్రదర్శనను మాదిగలు, ఉపకులాల వారు తరలివచ్చి వర్గీకరణ కోసం పోరాడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో దామెర గ్రామ ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు వేల్పుల శ్రీనివాస్, గ్రామ ఉపాధ్యక్షుడు దామెర ప్రశాంత్, సందీప్, శ్రీను, వినీల్, కుమార్ స్వామి, పుట్ట బిక్షపతి తదితర నాయకులు పాల్గొన్నారు.

ప్రారంభమైన బ్లాక్ స్థాయి క్రీడలు

నవతెలంగాణ-ఐనవోలు



మండల కేంద్రంలో నెహ్రూ యువ కేంద్రం ఆధ్వర్యంలో తాలుక స్థాయి క్రీడలూ ప్రారంభమయ్యాయి. మంగళవారం, బుధవారం జరిగే క్రీడలలో యువతి, యువకులు పాల్గొననున్నారు. ఈ సందర్భంగా మంగళవారం యువజన క్రీడలను ఎన్రోల్మెంట్ ప్రారంభా కార్యక్రమాన్ని జాతీయ యువజన అవార్డు గ్రహీత జక్కి శ్రీకాంత్, కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ ఇంచార్జ్ స్రవంతి, పాఠశాల ప్రిన్సిపాల్ టి వెంకటేశ్వర్లు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువజన క్రీడలు మానసిక ఆనంద ఉత్సవానికి ఎంతో మేలు చేస్తాయని యువత క్రీడల్లో రాణించాలని అన్నారు. మహిళలు ప్రత్యేకించి క్రీడల్లో అధిక సంఖ్యలో పాల్గొనాలని మన వరంగల్ ముద్దుబిడ్డ దీప్తి జీవంజి పారావోలంపిక్స్ లో సాధించి ఇటీవల అర్జున అవార్డు పొందిన మహిళలను నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. క్రీడల్లో భాగంగా మహిళలకు కబడ్డీ పోటీలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో యువజన నాయకులు చిన్నపెళ్ళి రాజు, అంబేద్కర్ సంఘం యువజన అధ్యక్షులు చిన్న పెళ్లి కుమార్, రమేష్, దిలీప్, సందీప్, పిఈటి తదితరులు పాల్గొన్నారు.

బిరన్న ఆశీస్సులు ఉంటే అన్ని రంగాల్లో రాణిస్తారు

నవతెలంగాణ-ఆత్మకూరు

యాదవ కులస్తుల ముందుకు వచ్చి వీరన్న దేవాలయం నిర్మించడంతో ఆ భగవంతుడు అనుగ్రహంతో ప్రజలందరూ అన్ని రంగాల్లో రాణిస్తారని కూడా చైర్మన్ వెంకట్రామ్ రెడ్డి అన్నారు. హనుమకొండ లోని కూడా చైర్మన్ నివాసములో మర్యాదపూర్వకంగా కలిసి దేవాలయం నిర్మిస్తున్న విషయం తెలిపారు. నా జన్మస్థానమైన ఆత్మకూరులో మీరు దేవాలయం నిర్మించడం అభినందనీయమని యాదవ కులస్తులను అభినందించారు. వెంటనే 1,00116 రూపాయలు విరాళం రాసి విరాళంగా అందజేశారు. అనంతరం కూడా చైర్మన్ మాట్లాడుతూ ఆత్మకూరు మండల కేంద్రం అంటే నాకు ఎంతో ఇష్టం అన్నారు. నా జన్మస్థానమైన ఆత్మకురు నాకు రాజకీయ జీవితాన్నిచ్చిందన్నారు. దేవాలయం ప్రారంభోత్సవంలో కుటుంబ సమేతంగా పాల్గొంటానని కూడా చైర్మన్ భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బీరన్న దేవాలయ కమిటీ చైర్మన్ మతూర్తి రవి, వైస్ చైర్మన్ మిర్యాల కుమార్, సహాయ కార్యదర్శి కాడబోయిన రమేష్, తోగరు రవీందర్, గంగినేని సతీష్, కాడబోయిన రవి, శానబోయిన కుమార్, మంతుర్తి నాగులు, మంతుర్తి ఓదెలు తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు భద్రతా నియమాలు పాటించాలి

డిప్యూటీ ట్రాన్స్ ఫోర్ట్ కమీషనర్ శ్రీనివాస్

నవతెలంగాణ-హసన్‌పర్తి

వాహనదారులు విధిగా రోడ్డు భద్రతా నియమాలు పా టించాలని హనుమకొండ జిల్లా డిప్యూటీ ట్రాన్స్ పోర్ట్ కమీ షనర్ పుప్పాల శ్రీనివాస్ అన్నారు.జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాలను పురస్కరించుకొని మంగళవారం డ్రైవింగ్ లైసెన్స్, వాహనాల రిజిస్ట్రేషన్,వాహనాలకు సంబందించిన తదితర పనుల నిమిత్తం హన్మకొండ ఆర్ టీ ఓ కార్యాల యానికి వచ్చిన వాహదారులకు డీటీసీ పుప్పాల శ్రీనివాస్ అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా డీటీసీ శ్రీనివాస్ మాట్లాడుతూ ద్విచక్ర వాహనదారులు విధిగా హెల్మెట్, ఫోర్ వీలర్ వాహనదారులు సీట్ బెల్ట్ ధరించాలని, మైనర్ పిల్లలకు నడపడానికి ఎలాంటి వాహనాలు ఇవ్వరాదని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంవీఐ లు కిశోర్ బాబు, కీర్తి ఉదయ్,శ్రావ్య,హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాస్, రోడ్డు రవాణా శాఖ అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

ఎన్ఐటిలో నానో తిరనోస్టిక్స్‌పై వర్క్‌షాప్ ప్రారంభం



నవతెలంగాణ-ఎన్జీవో కాలనీ

ఎన్ఐటి వరంగల్లో నానోతెరనోస్టిక్స్‌పై 8-రోజుల వర్క్‌షాప్ ప్రారంభం. మౌలిక సూత్రాల నుంచి వైద్య ప్రయోజనాల దిశగా జాతీయ సాంకేతిక సంస్థ వరంగల్ రసాయనశాస్త్ర విభాగం ఆధ్వర్యంలో నానోతెరనోస్టిక్స్ మౌలిక సూత్రాల నుంచి వైద్య ప్రయోజనాల దిశగా అనే అంశంపై మంగళవారం 8-రోజుల వర్క్‌షాప్‌ను ప్రారంభించారు. నానోమెడిసిన్ రంగంలో ప్రఖ్యాత నిపుణుడు, కెనడాలోని ఒటావా విశ్వవిద్యాలయం ప్రొఫెసర్ సురేశ్ గద్దె వర్క్‌షాప్‌కు ప్రత్యేక వక్తగా పాల్గొన్నారు. ఈ వర్క్‌షాప్‌లో దేశంలోని వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన పీహెచ్‌డీ విద్యార్థులు, అధ్యాపకుల సహా సుమారు 60 మంది పాల్గొన్నారు. నానోమెడిసిన్ మరియు డయాగ్నొస్టిక్స్ మధ్య అంతరంగిక సంబంధాలను ప్రాథమిక స్థాయి నుంచి ఆధునిక అంశాల వరకు అందించడం ఈ వర్క్‌షాప్ లక్ష్యంగా ఈ సందర్భంగా నిట్ వరంగల్ డైరెక్టర్ ప్రొఫెసర్ బిద్యాధర్ సుబుధి మాట్లాడుతూ, విదేశీ విద్యాసంస్థలతో సహకారాన్ని పెంపొందించడంలో ఎస్ పి ఎ ఆర్ సి (స్కీమ్ ఫర్ ప్రమోషన్ ఆఫ్ అకాడమిక్ అండ్ రీసెర్చ్ కొలాబరేషన్) కార్యక్రమం ప్రాధాన్యతను వివరించారు. నానోతెరనోస్టిక్స్ వ్యాధులను నివారించడంలో కీలకపాత్ర పోషించగలదని పేర్కొన్నారు. ఇంటర్నేషనల్ రిలేషన్ మరియు ఆలుమ్ని వ్యవహారాల డీన్ ప్రొఫెసర్ ఎస్. శ్రీనివాసరావు మాట్లాడుతూ, ఎన్ఐటి వరంగల్‌లో జరుగుతున్న ఎస్‌పిఏఆర్‌సి, జిఐఎఎన్ కార్యక్రమాల గురించి వివరించారు. రసాయనశాస్త్ర విభాగం విభాగాధిపతి ప్రొఫెసర్ సంతోష్ పి, విభాగంలో ఉన్న అంతరశాస్త్రీయ పరిశోధనా రంగాల గురించి వివరించారు. వర్క్‌షాప్ నిర్వాహకులు ప్రొఫెసర్ సిహెచ్.రఘు, ప్రొఫెసర్ పి.వి. శ్రీలక్ష్మి వర్క్‌షాప్ వివరణను అందించారు.నానోమెడిసిన్ రంగంలో ప్రొఫెసర్ సురేశ్ గద్దె ప్రత్యేక నైపుణ్యాన్ని , వర్క్‌షాప్ ద్వారా వారికి లభించే జ్ఞానాన్ని వివరిస్తూ మాట్లాడారు. ఈ వర్క్‌షాప్ విద్యార్థులు, పరిశోధకులు , అధ్యాపకుల కోసం విలువైన అధ్యయన వేదికగా నిలిచింది.

బీసీలు ఐక్యంగా ఉద్యమించాలి

నవతెలంగాణ-ఆత్మకూరు

బీసీ కులాలలో ఐక్యత లేకపోవడంతో అగ్రవర్ణాలు అదనగా భావించి అనిచివేస్తున్నాయి ఐక్యంగా ఉద్యమించి బీసీల సత్తా చాటాలని మత్స్యశాఖ చైర్మన్ బిక్షపతి అన్నారు. మంగళవారం ఆత్మకూరు మండలం కేంద్రంలోని మత్స్యశాఖ కార్యాలయంలో బీసీ గర్జన వాల్ పోస్టర్ ను ఆవిష్కరించారు. తెలంగాణ రాష్ట్రంలో అత్యధికంగా బీసీలు ఉన్నా కూడా ఐదు శాతం ఉన్న అగ్రవర్ణాలే ఉన్నత పదవుల్లో కొనసాగుతూ బీసీలను అణచివేస్తూ ఆర్థికంగా అనుగదొక్కుతున్నారన్నారు.

ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ బయ్య శ్రీనివాస్, కుక్కల రఘుపతి, గుండెబోయిన శ్యామ్ , గుండెబోయిన కుమార్, భయ్యా కుమారస్వామి, భయ్యా తిరుపతి బయ్య నరేష్ తదితరులు పాల్గొన్నారు.

సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం

నవతెలంగాణ-హసన్‌పర్తి

తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు నాలుగు పథకాలు ఈనెల 26 నుండి రాష్ట్రవ్యాప్తంగా అమలు జరిగిన నేపథ్యంలో హసన్ పర్తి మండల కాంగ్రెస్ అధ్యక్షులు పోరెడ్డి మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఎర్రగట్టుగుట్ట సెంటర్లో సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా మహేందర్ రెడ్డి మాట్లాడుతూ మండలం లోని పెంబర్తి గ్రామంలో రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పథకం ప్రారంభించిన విషయాన్ని గుర్తు చేస్తూ, అర్హులైన ప్రతి ఒక్క నిరు పేద కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూర్ మార్కెట్ వైస్ చైర్మన్ తంగెల్లపల్లి తిరుప తి, కాంగ్రెస్ నాయకులు కనపర్తి కిరణ్, చిర్ర విజయ్ కుమార్, మంద రాజు, దయాకర్, బస్కురి శ్రీనివాస్, స్వాతి,మదన్ గౌడ్,ఎర్ర ప్రకాష్, నేదునూరి సునీల్ పాల్గొన్నారు.

గౌడ జన హక్కుల పోరాట సమితి క్యాలెండర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-కొడకండ్ల

సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ఆశయ సాధన కోసం గౌడ్ అంత ఐక్యమత్యంతో కలిసి ఉండాలని గౌడ జన హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు తాళ్ల సోమనారాయణ గౌడ్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ నర్మెట శ్రీనివాస్ గౌడ్ లు అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని సర్దార్ సర్వాయి పాపన్న చౌరస్తాలోని కంఠమహేశ్వర స్వామి ఆలయంలో గౌడ జన హక్కుల పోరాట సమితి క్యాలెండర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ డైరెక్టర్ గిరగాని క్రాంతి గౌడ్, కమిటీ మండల అధ్యక్షుడు దండంపెల్లి సోమయ్య సొసైటీ అధ్యక్షుడు శ్రీశైలం గౌడ్ గౌడ ఐక్య సాధన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పోడిశెట్టి వెంకన్న గౌడ్ మండల ప్రధాన కార్యదర్శి ఎరుకల సైదులు ఉపాధ్యక్షుడు బాల్న మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

క్షతగాత్రులను పరామర్శించిన ఎమ్మెల్యే

నవతెలంగాణ-హసన్‌పర్తి

హసన్ పర్తి మండలం మునిపల్లి (కాశవాడ) కి చెందిన 23 మంది రైతు కూలీలు వంగాలపల్లి గ్రామంలో కూలీకి వెళ్లి వస్తుండగా కమలాపూర్ మండలం గూడూరు - అంబాల మార్గ మధ్యలో ఆటో ట్రాలీ ఆర్టీసీ బస్ ఢీకొట్టగా ఒకరు మరణించగా, ఇద్దరి పరిస్థితి విషమంగా, మిగతా వాళ్లకు చిన్న చిన్న గాయాలు అయ్యాయి. విషయం తెలిసిన వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగ రాజు హుటా హుటిన ఎంజీఎం ఆసుపత్రి కి వెళ్లి క్షతగాత్రులను పరామర్శించారు. మెరుగైన వైద్యం అందించాలని ఆస్పత్రి వైద్యులను కోరారు.ఇబ్బంది ఉంటే మెరుగైన వైద్యకోసం హైదరాబాద్ కి తరలించాలని, అవసరమైన సొంత డబ్బులతో వైద్యం చేయిస్తా అని తెలిపారు.క్షతగాత్రుల కుటుంబాలను పరామర్శించారు.అనంతరం రెవిన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, రవాణా, బీసీ సంక్షేమ శాఖల మంత్రి పొన్నం ప్రభాకర్ లతో ఫోన్ లో మాట్లాడి క్షతగాత్రులకు ప్రభుత్వం తరఫున ఆర్థిక సాయం అందించాలని ఎమ్మెల్యే కోరారు.

ఎమ్మెల్యే వెంట ఉన్న ఆత్మకూర్ ఏఎంసీ వైస్ చైర్మన్ తంగెళ్ళపల్లి తిరుపతి, మండల అధ్యక్షుడు పొరెడ్డి మహేందర్ రెడ్డి,మునిపల్లి కాంగ్రెస్ అధ్యక్షులు నద్దునూరి కిషన్, కాంగ్రెస్ నాయకులు బత్తుల స్వాతి, ఎరుకొండ శ్రీనివాస్, రామంచ ఐల్లయ్య క్షతగాత్రులను పరామర్శించారు.

ఓవర్ లోడ్ సమస్యను అధిగమించేందుకు చర్యలు

విద్యుత్‌శాఖ స్టేషన్ ఘన్‌పూర్ డి ఈ రాంబాబు

నవతెలంగాణ-పాలకుర్తి

వ్యవసాయ రంగానికి ఓవర్ లోడ్ విద్యుత్ సమస్యను అధిగమించేందుకు చర్యలు చేపడుతున్నామని విద్యుత్ శాఖ స్టేషన్ ఘన్పూర్ డిఈ వై రాంబాబు అన్నారు. మంగళవారం మండలంలోని వావిలాల సబ్ స్టేషన్ లో ఓవర్ లోడ్ సమస్యను పరిష్కరించేందుకు నూతనంగా అదనపు బ్రేకర్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా డి ఈ రాంబాబు మాట్లాడుతూ వావిలాల సబ్ స్టేషన్ పరిధిలోగల మల్లంపల్లి, కురుమ గూడెం గ్రామాలకు ఓకే బ్రేకర్ నుండి విద్యుత్ సరఫరా ఉండేదని తెలిపారు. ఓకే బ్రేకర్ వల్ల విద్యుత్ సమస్య అధికంగా ఉండేదని వివరించారు. సబ్ స్టేషన్ లో అదనంగా బ్రేకర్ ను ఏర్పాటు చేసి మల్లంపల్లి ఫీడర్ నుండి కురుమ గూడానికి ప్రత్యేక ఫీడర్ ను ఏర్పాటు చేశామని తెలిపారు. అదనపు బ్రేకర్ వల్ల మల్లంపల్లి, కురుమ గూడెం గ్రామాలకు వేరువేరుగా ఫీడర్లను ఏర్పాటు చేయడంతో వ్యవసాయ రంగానికి నాణ్యమైన విద్యుత్ అందుతుందని తెలిపారు. ఇలాంటి విద్యుత్ సమస్య ఉండబోదని అన్నారు. విద్యుత్ సమస్యను అధిగమించేందుకు మండలంలోని సబ్ స్టేషన్లలో అదనంగా బ్రేకర్లను ఏర్పాటు చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ పాలకుర్తి అర్బన్ ఏ ఈ ఆవిరినేని రణధీర్ రావు, ఏ ఎల్ ఎం నరేందర్ లతోపాటు సబ్ స్టేషన్ కాంట్రాక్టర్, విద్యుత్ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

లక్కమారి కాపు సంఘం మండల నూతన కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-సంగెం

మొండ్రాయి గ్రామంలో మంగళవారం మండలంలోని అన్ని గ్రామాల కమిటీ సభ్యుల సమక్షంలో మండల నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర కార్యదర్శి గూడ సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ కులస్తులందరూ ఐక్యంగా ఉంటూ గ్రామాల్లో మిగితా వారికి ఆదర్శంగా నిలవాలన్నారు. మండల లక్కమారి కాపు నూతన అధ్యక్షుడిగా కొట్టం రాజును ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ప్రకటించారు. గౌరవ అధ్యక్షుడుగా కడుదురి సంపత్, ముఖ్య సలహాదారుడుగా పొన్నాల నర్సిరెడ్డి, ఉపాధ్యక్షులుగా అనుముల కుమారస్వామి, ప్రధాన కార్యదర్శిగా గోనే కుమారస్వామి, కోశాధికారిగా పెంతల సంపత్, సహాయ కార్యదర్శిగా కూస కర్ణాకర్, పాలక వర్గ సభ్యులుగా సింగిరెడ్డి చంద్రశేఖర్, సింగిరెడ్డి శంకర్, కూస రాజు, అనుముల భిక్షపతి, పెంతల రాజు, ఉరటికొమురెల్లి, పెంతల అనిల్, అనుముల రవి, గోనె ప్రతాప్, అనుముల చంద్రమౌళిలు నూతనంగా ఎన్నుకోబడ్డారు. ఈకార్యక్రమంలో వరంగల్ జిల్లా అధ్యక్షుడు ఏడాకుల మల్లారెడ్డి, ప్రధాన కార్యదర్శి కూస రవీందర్, రాష్ట్ర యూత్ అధ్యక్షుడు పెండ్లి పురుషోత్తంరెడ్డి, కార్యవర్గ సభ్యులు కూస సంపత్, మొండ్రాయి అధ్యక్షుడు పెండ్లి రాజు కుమార్, మాజీ సర్పంచ్‌లు,ఎంపీటీసీలు, తదితరులు పాల్గొన్నారు.

సంబురాలు చేసుకోవడం సిగ్గుచేటు

బీఆర్ఎస్ మండల అధ్యక్షులు సూరయ్య

నవతెలంగాణ-నెక్కొండ



ప్రభుత్వ పథకాలను గొప్పగా పేరు చెప్పుయిఅంటూ జిల్లాలోని మండలానికో గ్రామాన్ని ఎంపిక చేసి కేవలం ఆగ్రామ రైతులకు మాత్రమే రైతు భరోసా చెల్లించడం మిగిలిన రైతులకు మొండిచేయి చూపి కాంగ్రెస్ నేతలు సంబురాలు జరుపుకోవడం సిగ్గుచేటని బీఆర్ఎస్ మండల అధ్యక్షులు సంగని సూరయ్య అన్నారు. నెక్కొండలో విలేకరులతో సంగని సూరయ్య మాట్లాడుతూ నెక్కొండ మండలంలోని 39 గ్రామాలకు చెందిన భూములున్న రైతులు 15235 మంది రైతులకు 24555 ఎకరాలకు రైతు భరోసా చెల్లించేది మరిచి కేవలం ఒకే గ్రామానికి భరోసా చెల్లిస్తూ చేతులు దులుపుకోవడం దారుణమన్నారు. నెక్కొండ మండలంలోని 15 వేలమంది రైతులకు 14.47 కోట్ల రూపాయలు చెల్లించాల్సి ఉండగా కేవలం రూ.41 లక్షలతో సరిపెట్టుకోవడంతో రైతన్నల ఆగ్రహాన్ని కాంగ్రెస్ ప్రభుత్వ చవిచూడక తప్పదన్నారు. తక్షణమే మండలంలోని అన్ని గ్రామాల రైతులకు రైతు భరోసా గడువుపెట్టకుండా, కాలయాపన లేకుండా రైతుల ఖాతాల్లో చెల్లించాలన్నారు.

బొల్లికొండలోగ్రామస్తుల సంబరాలు

సీఎం, మంత్రుల చిత్రపటాలకు పాలాభిషేకం

నవతెలంగాణ-నెక్కొండ

నెక్కొండ మండలం బొల్లికొండ గ్రామాన్ని ఇందిరమ్మ మోడల్ విలేజ్‌గా ఎంపిక చేసి నాలుగు పథకాలకు బొల్లికొండ నుంచే శ్రీకారం చుట్టడం సంతోషకరమని మాజీ సర్పంచ్ బానోతు శ్రీధర్‌నాయక్ హర్షం వ్యక్తం చేశారు. బొల్లికొండ గ్రామంలోని నాలుగు పథకాలకు ఎంపికైన లబ్దిదారులకు ప్రభుత్వం నుండి రైతు భరోసా ఇందిరమ్మ ఆత్మీయ బరోసా, కొత్త రేషన్‌కార్డులు అందుకోవడం, ఇందిరమ్మ ఇండ్ల పథకానికి ఎంపిక కావడంతో మాజీ సర్పంచ్ శ్రీధర్ గ్రామస్తులతో కలిసి ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి, సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం బట్టివిక్రమార్క, మండల నేతల చిత్రపటాలకు క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా శ్రీధర్, గ్రామపార్టీ అధ్యక్షులు చంద్రులు మాట్లాడుతూ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సహకారంతో గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పరిచేలా ముందుకు సాగుతున్నామని, అర్హులందరికి పథకాలు అందేలా కృషి చేస్తామన్నారు. బొల్లికొండ గ్రామంలో నాలుగు పథకాలకు శ్రీకారంతోపాటు నిధులు అందేలా కృషిచేసిన పీసీసీ సభ్యులు సొంటిరెడ్డి రంజిత్‌రెడ్డి, మార్కెట్‌చైర్మన్ రావుల హరీష్‌రెడ్డి, మండల, పట్టణ అధ్యక్షులు బక్కి అశోక్, పెండాల్య హరిప్రసాద్‌లకు గ్రామస్తుల తరుపున కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో మాజీ సర్పంచ్ బానోతు వెంకన్న, డప్పు వెంకన్న, కాసోజు భీష్మాచారి, నెహ్రు, గోపి, యాకు, హీరామన్, వెంకన్న, దివ్య, ఈరమ్మ, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

అప్పల్‌రావుపేటలో పశువైద్య శిభిరం

నవతెలంగాణ-నెక్కొండ

మండలంలోని అప్పల్‌రావుపేట గ్రామంలో జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ, పశుసంవర్ధకశాఖ ఆధ్వర్యంలో పశువులకు ఉచిత గర్భకోశ వ్యాధుల చికిత్స శిభిరాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా నెక్కొండ పశువైద్య కేంద్రం వైద్యాధికారి మమత గర్భకోశ వ్యాధుల చికత్స, ఆడ దూడల ప్రదర్శన నిర్వహించి, ఆడదూడలు పుట్టే లింగ నిర్ధారణ సెక్స్‌సార్టెడ్ అందుబాటులో ఉన్నాయని, రైతులు ఆడదూడల నిర్ధారణ కోసం వినియోగించుకోవాలన్నారు. వైద్య శిభిరంలో 38 పశువులు, 26 దూడలకు నట్టల నివారణ మందు, ఆరు పాడిపశువులకు గర్భకోశ వ్యాధులకు చికిత్సలు చేసినట్లు చెప్పారు. వన ప్రేమికుడు, గ్రీన్ ఇండియా చాలెంజ్ అవార్డు గ్రహీత నల్లగొండ సమ్మయ్యను వైద్యాధికారి మమత అభినందించారు. ఈకార్యక్రమంలో ఏరియా గోపాలమిత్ర సూపర్‌వైజర్ రఘువీర్, రావుల రాజు, చిన్ని, శారద, రైతులు పాల్గొన్నారు.

ఎంపీడీవో శంకర్‌నాయక్‌కు సన్మానం

నవతెలంగాణ-పర్వతగిరి

గణతంత్ర దినోత్సవ వేడుకలలో భాగంగా పర్వతగిరి మండలం ఎంపీడీవో శంకర్ నాయక్ ఉత్తమ అధికారిగా జిల్లా కలెక్టర్ సత్య శారదా దేవి చేతుల మీదుగా ప్రశంసా పత్రాన్ని, అవార్డును అందుకున్నారు. ఈనేపథ్యంలో మంగళవారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు జాటోతు శ్రీనివాస్‌నాయక్, నాయకులు ఎంపీడీవోను మర్యాద పూర్వకంగా కలిశారు. అనంతరం పుష్పగుచ్చం అందించి శాలువాతో సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు బానోతు భాస్కర్ నాయక్, నాయకులు వంగా సాయికృష్ణయాదవ్, జంగా సాంబయ్యయాదవ్, మంగ్యా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

నల్ల బ్యాడ్జీలతో ఉద్యోగుల నిరసన

నవతెలంగాణ-కాశిబుగ్గ

అచ్చంపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యదర్శి నరసింహులుపై జరిగిన దాడిని ఖండిస్తూ మంగళవారం వ్యవసాయ మార్కెట్ కమిటీ ఉద్యోగుల కేంద్ర సంఘం అధ్యక్ష, కార్యదర్శులు జన్ను భాస్కర్, జి.రాజేందర్‌ల ఆధ్వర్యంలో ఎనుమాముల వ్యవసాయ మార్కెట్ వద్ద నల్ల బ్యాడ్జీలు ధరించి ఉద్యోగులు నిరసన వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో డీడీఎం పద్మావతి, మార్కెట్ ఉన్నత శ్రేణి కార్యదర్శి పోలేపాక నిర్మల, జిల్లా మార్కెటింగ్ అధికారి సురేఖ, వివిధ మార్కెట్ కమిటీల కార్యదర్శులు, ఉద్యోగ కమిటీ సంఘం ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ భూములను గ్రామాభివృద్ధి కోసమే ఉపయోగించాలి

తహసీల్దార్‌ను కలిసిన ఎనుమాముల గ్రామస్తులు

నవతెలంగాణ-కాశిబుగ్గ



వరంగల్ తహసిల్దార్ ఇక్బాల్‌ను మంగళవారం 14వ డివిజన్ ఏనుమాముల గ్రామస్తులు కలిసి వినతి పత్రం సమర్పించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఏనుమాముల పరిధిలోని ప్రభుత్వ భూములను గ్రామ అభివృద్ధి కోసమే ఉపయోగించాలన్నారు. గత ప్రభుత్వాల హయాంలో తమ గ్రామానికి ఎలాంటి న్యాయం జరగలేదన్నారు. ఏనుమాముల గ్రామ రెవెన్యూ పరిధిలోని నాలుగు చెరువులలో గతంలో సీపీఐ, సీపీఐ(ఎం)పార్టీలు, గత కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో మంత్రి బస్వరాజు సారయ్య ఇందిరమ్మ కాలనీల పేరుతో ఇతరులకు స్థలాలు కేటాయించారని, అందులో స్థానికులకు ఎవ్వరికి లబ్ది చేకూరాలేదన్నారు. కాబట్టి ఇప్పటికైనా భూములను సర్వే చేయించి ఏనుమాముల గ్రామ ప్రజలకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు.

ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించాలి

అవగాహన ర్యాలీలో డీఎస్పీ కృష్ణ కిషోర్

నవతెలంగాణ-తొర్రూరు



ద్విచక్ర వాహనాలు నడిపే ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించి ప్రాణాలు కాపాడుకోవాలని తొర్రూర్ డీఎస్పీ కృష్ణ కిషోర్ పిలుపునిచ్చారు. మంగళవారం తొర్రూరు పట్టణంలో జిల్లా ఎస్పీ సుధర్ రామ్‌నాథ్ కేకన్ ఆదేశాల మేరకు భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా ప్రజలకు అవగాహన కల్పించారు. అనంతరం ర్యాలీ ని ఉద్దేశించి డీఎస్పీ మాట్లాడుతూ ప్రమాదాల నివారణకు, ప్రాణాల రక్షణకు ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించి ఇతరులకు ఆదర్శంగా నిలవాలని, ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత నియమాలు పాటించడం మనందరి బాధ్యత అన్నారు. ఈ కార్యక్రమంలో సీఐ టి.గణేష్, సబ్ డివిజన్ ఎస్ఐలు జి.ఉపేందర్, పి.రాజు, రమేష్‌బాబు, పోలీస్ సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

డీటీఎఫ్ మండల కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-నెల్లికుదురు

నెల్లికుదురు మండల డీటీఎఫ్ నూతన కమిటీ అధ్యక్షునిగా ఎం.రాజును ప్రధాన కార్యదర్శిగా ఎం.సుధాకర్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఎన్నికల పరిశీలకుడు బుధారపు శ్రీనివాస్ తెలిపారు. మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ నెల్లికుదురు పాఠశాలలో మంగళవారం రాష్ట్ర ఆదేశాల మేరకు సమావేశం నిర్వహించి ఎన్నిక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన



మాట్లాడుతూ డీటీఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్ ఆధ్వర్యంలో సమావేశాన్ని నిర్వహిస్తున్నామన్నారు. ఈసమావేశంలో డీటీఎఫ్ నెల్లికుదురు మండల నూతన కమిటీని ఎన్నిక చేశామన్నారు. నెల్లికుదురు మండల అధ్యక్షులుగా ఎం. రాజు, ప్రధాన కార్యద'ర్శిగా ఎం. సుధాకం, ఉపాధ్యక్షులుగా హరిసింగ్ పుష్పనీలా, కార్యదర్శులుగా కె.రామ స్వామి, ఆర్.దేవేందర్, ఎల్. సవిత, జిల్లా కౌన్సిలర్లుగా పి.యాదగిరి, డి.రాజశేఖర్ ఆడిట్ కమిటీ కన్వీనర్ బి.వినయ్ కుమార్, సభ్యులు అమర్, కె.వెంకన్నలు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

పూర్ణచందర్‌కు సన్మానం

నవతెలంగాణ-పర్వతగిరి



వరంగల్ జిల్లా ఆర్యవైశ్య మహాసభ ఆధ్వర్యంలో ఆసంఘం జిల్లా ఉపాధ్యక్షుడు, పర్వతగిరి మం డల కేంద్రానికి చెందిన దారం పూర్ణచందర్‌ను మంగళవారం ఐన వోలు మండల దేవస్థానం ధర్మ కర్తగా నియమించిన సందర్భంగా జిల్లా మహాసభ ఆధ్వర్యంలో ఆయనను ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో ఆసంఘం కమిటీ అధ్యక్షులు, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

చికిత్స పొందుతూ మహిళ మృతి

నవతెలంగాణ-వర్ధన్నపేట

వర్ధన్నపేట ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో మహిళ వైద్యం కోసం వచ్చి ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగా మృతి చెందినట్లు బాధితులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. బాధితుల వివరాల ప్రకారం వర్ధన్నపేట ఓ ప్రైవేటు ఆసుపత్రిలో గర్భ కోశ చికిత్సకు ఆసుపత్రికి రాగా ఆపరేషన్ చేసి నాలుగు రోజులు అయినప్పటికీ మహిళ ఆరోగ్యంగానే ఉండి మంగళవారం తెల్లవారుజామున మృతి చెందిడంపై పలు అనుమానాలతో వర్ధన్నపేట పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు మృతురాలి భర్త ఆరోగ్యం తెలిపారు. స్థానిక ఎస్సై చందర్‌ను వివరణ కోరగా బాధితుడు ఇచ్చిన ఫిర్యాదు వాస్తవమేనని కేసు నమోదు చేసినట్లు ఎస్సై చందర్ తెలిపారు. మృతురాలికి ముగ్గురు కుమారులు, భర్త ఉన్నారు..

బండి సంజయ్‌పై కేసు నమోదు చేయాలి

నవతెలంగాణ-నర్సంపేట

ప్రజాయుద్ధ నౌక, ప్రజా గాయకుడు గద్దర్‌ను అవమానించిన బండి సంజయ్‌ని కేంద్ర మంత్రి పదవీ నుంచి తొలగించి ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీచట్టం కింద కేసు నమోదు చేయాలని ఆర్‌పీఐ(బొజ్జతారకం) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జన్ను సాంబయ్య డిమాండ్ చేశారు. గద్దర్ తన జీవితాంతం ప్రజల హక్కుల కోసం నిరంతరం ప్రజల పక్షానా నిలిచి పోరాడినాడని తెలిపారు. వ తెలంగాణ ఉద్యమంలో అలుపెరగని పోరాటం చేసి ప్రాణాలను లెక్కచేయకుండా చివరికంటూ నిలిచిన గద్దర్ నేపథ్యాన్ని, త్యాగాలను తెలుసుకోకుండా బండి సంజయ్ వాఖ్యానించడం సిగ్గుచేటన్నారు. కేంద్ర మంత్రిగా బండి సంజయ్ కొనసాగే అర్హత లేదన్నారు. వెంటనే గద్దర్ కుటుంబానికి, అభిమానులకు క్షమాపణ చేప్పాలని డిమాండ్ చేశారు.

బండి సంజయ్ అనుచిత వాఖ్యలు వెనక్కి తీసుకోవాలి

యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో దిష్టి బొమ్మ దహనం

నవతెలంగాణ-నర్సంపేట

కేంద్ర మంత్రి బండి సంజయ్, ఇందిరా గాంధీ, గద్దర్‌పై అనుచిత వాఖ్యలను వెనక్కి తీసుకోవాలని యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు తుమ్మలపెల్లి సందీప్ డిమాండ్ చేశారు. మంగళవారం యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో పట్టణంలోని తెలంగాణ అమరవీరుల స్తూపం ఎదుట బండి సంజయ్ వాఖ్యలను నిరసిస్తూ దిష్టి బొమ్మ దహనం చేశారు. ఈకార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ రాష్ట్ర జాయింట్ సెక్రటరీ మోడెం ఎల్లగౌడ్, జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి పొదిల్ల నరేష్, పట్టణ అధ్యక్షులు ఎస్‌కే.షఫీక్, బొంత రంజిత్, ఎలగందుల రాజు, ములుకల మనీష్, కీసరి అజయ్, పల్స ప్రశాంత్, కోరె రాజేష్, మైదం రాకేష్, మంద నరేష్, చిట్టి ప్రశాంత్, అలీ, అనిల్, అఖిల్, మేడి రంజిత్, భూక్య జీవన్, మంద విజయ్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

వెలుగుతున్న వీధిలైట్లు..!

ఆన్‌ఆఫ్ సిస్టమ్ ఏర్పాటు చేయాలి

నవతెలంగాణ-ఖానాపురం



మండల కేంద్రంలోని దళిత వాడలో వీధిలైట్లకు ఆన్ ఆఫ్ సిస్టం లేక పగలే వెన్నెల రీతిలో వీధిలైట్లు 24 గంటలు వెలిగి దర్శనమిస్తున్నాయి. గతంలో పల్లె ప్రగతిలో భాగంగా వీధిలైట్లకు థర్డ్ వైర్ సౌకర్యం కలిగించినప్పటికీ ఆన్‌ఆఫ్ సిస్టమ్ ఏర్పాటు చేయకపోవడంతో వీధిలైట్లు ప్రతిరోజు వెలుగుతున్నాయని స్థానికులు తెలుపుతున్నారు. 24 గంటల విద్యుత్ సరఫరా కావడంతో వెలుగుతున్న వీధిలైట్లకు విద్యుత్ బిల్లు తడిసి మోపయ్యే అవకాశం ఉంది. వీధిలైట్ల బిల్లులు గ్రామపంచాయతీ చెల్లించాల్సి ఉంటుంది. ప్రజాధనం వృధా కాకుండా దళితవాడలో వీధిలైట్లకు ఆన్‌ఆఫ్ సిస్టం ఏర్పాటు చేసి, కేవలం రాత్రిపూట మాత్రమే వినియోగించే విధంగా చూడాలని పలువురు కోరుతున్నారు.

ఆలయ పునర్నిర్మాణానికి విరాళాల సేకరణ

నవతెలంగాణ-పర్వతగిరి

మండలంలోని శ్రీ దూడల మల్లికార్జున స్వామి ఆలయ అభివృధి పునర్నిర్మాణంలో భాగంగా శ్రీ దూడల మల్లికార్జున స్వామి ఆలయ అభివృద్ధి కమిటీకి గోపనపల్లి కి చెందిన రొడ్డ సతీష్-మౌనిక దంపతులు రూ.10,116లు అలాగే అదే గ్రామానికి చెందిన నాంపల్లి అన్నయ్య- వినోదలు విరాళంగా రూ.10,116, సంగెం మండలం లోని లోహిత్ గ్రామానికి చెందిన బుద్ధినేని జితేందర్‌రావు-శ్రీదేవి రూ.5,116, అదే గ్రామానికి చెందిన తక్కలపెల్లి సోమేశ్వర రావు - రేణుక దంపతులు రూ.5,116లు విరాళంగా ఆలయ కమిటీ చైర్మన్ బెల్లం రాధిక రాజుకు మంగళవారం అందజేశారు. ఈకార్యక్రమంలో ఆలయ కమిటీ డైరెక్టర్‌లు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలకు ఎన్‌ఆర్‌ఐ ఆర్థికసాయం

నవతెలంగాణ-నల్లబెల్లి



పాఠశాల ప్రధానోపాధ్యాయులు మిత్రుడు పసునూటి స్వాతి- కళ్యాణ్ ఎన్‌ఆర్‌ఐ దంపతులు మండలంలోని పంతులుపల్లి ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు మౌళిక సదుపాయాల కల్పన నిమిత్తం రూ.పదివేలు స్వాతి పుట్టినరోజు సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కర్ణకంటి రామ్మూర్తికి అందించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు మాట్లాడుతూ కరోనా సమయంలో లక్షల రూపాయలు వెచ్చించి శానిటైజర్స్ ఉచితంగా పంపిణీ చేశారని, వివిధ క్రీడా టోర్నమెంట్ల నిర్వహణకు ఆర్థిక సాయం అందజేశారని తెలిపారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు రాజన్ బాబు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఆసరా పెన్షన్లు విడుదల చేయాలి

ఎంసీపీఐయూ ఆధ్వర్యంలో నిరసన

నవతెలంగాణ-కేసముద్రంరూరల్:



కేసముద్రం మండలం లోని కేసముద్రం విలేజ్ పూర్వ గ్రామపంచాయతీ కార్యాలయం ముందు ఎంసీపీఐయూ పార్టీ ఆధ్వర్యంలో కొత్త పెన్షన్లు రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వక పోవడానికి నిరసిస్తూ ఫ్లకార్డులతో నిరసన వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో ఎంసీపీఐయూ పార్టీ మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి కంచ వెంకన్న, నాయకులు బొల్లోజు రామ్మోహనచారి, కందుకూరి రమేష్, బ్యాండ్ జానీ, మంగి శెట్టి కిష్టయ్య, మాదగాని వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

సీపీఎస్ రద్దుకై ఉపాధ్యాయుల నిరసన

నవతెలంగాణ-గూడూరు

సీపీఎస్‌రద్దు పై ఉపాధ్యాయులు భోజన విరమణ సమయంలో నిరసన వ్యక్తం చేశారు. మండలంలోని ఆయా పాఠశాలల్లో నిరసన వ్యక్తం చేశారు. ఉపాధ్యాయులు మధ్యాహ్న భోజన విరామ సమయంలో అన్ని పాఠశాలలలో యూపీఎస్ ప్రతులను దగ్ధం చేశారు. ఈకార్యక్రమంలో అన్ని ఉపాధ్యాయ సంఘాల నాయకులు ఆదినారాయణ, రమేష్, గజ్జి మల్లయ్య అశోక్, పూల్సింగ్, సురేష్, వెంకన్న, కోటి, బాలయ్య, కృష్ణారెడ్డిలు పాల్గొన్నారు.


మందకృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం

నవతెలంగాణ-గూడూరు

ఎమ్మార్పీఎస్ మండల కన్వీనర్ మందుల ప్రవీణ్ మాదిగ అధ్యక్షతన మండల కేంద్రంలో మంద కృష్ణ మాదిగ సుదీర్ఘమైన పోరాటాలతో పద్మశ్రీ అవార్డు రావడంతో మంద కృష్ణ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు అనంతరం ముఖ్యులు మాట్లాడుతూ ఫిబ్రవరి 7న చలో హైదరాబాద్ లక్ష డప్పులు వెయ్యి గొంతులు కళా సాంస్కృతిక కార్యక్రమానికి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ జాతీయ నాయకుడు గుగ్గిళ్ళ పీరయ్య మాదిగ, రాష్ట్ర నాయకులు పాశం సాంబయ్య మాదిగ, గూడూరు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కత్తి స్వామి మాదిగ, బోడ వెంకన్న మాదిగ, హెచ్.శివ, కందిగ కృష్ణ, కందిక శంకర్, పోలేపాక వెంకట్, మండల ఎమ్మార్పీఎస్ నాయకులు హెచ్.సునీల్, బొడ్డు రాములు, వంగూరు సంతోష్, జన్న సారయ్య జన్ను శీను, భాష్కాల వెంకన్న, పసునూరి రత్నం, పసునూరి రమేష్, తూల ముక్తిసర్, ఎల్లంకి రంజిత్, మహబూబాబాద్ జిల్లా కళా మండలి అధ్యక్షులు మల్లెపాక కిషోర్, పోలెపాక యాకయ్య, తాళ్ల ఉపేందర్‌లు తదితరులు పాల్గొన్నారు.

గిరిజనేతరులను లబ్దిదారులుగా ఎంపిక చేయడం చట్ట విరుద్ధం

నవతెలంగాణ-కొత్తగూడ



మండల కేంద్రంలో గ్రామపంచాయితీ ఆవరణలో తుడుం దెబ్బ సమావేశంలో జిల్లా అధ్యక్షులు కుంజ నరసింగా రావు మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతంలో ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, నూతన రేషన్ కార్డులు, రైతు భరోసా వంటి నాలుగు పథకాల లబ్దిదారుల ఎంపికలో గ్రామసభలకు పీసా యాక్ట్ - 1996 చట్టం, ఎల్‌టీఆర్ చట్టం, నిబంధనలు పాటించకుండా, గత నాలుగు రోజులుగా జనవరి 21 నుండి 24 వరకు ప్రజాపాలన పేరిట జరిగిన సాదరణ గ్రామసభలలో చదివి వినిపించిన, ప్రచురించిన అర్హుల జాబితాలలో భూబదాలయింపు నిరోధక చట్టం ఎల్‌టీఆర్-1/59, 1/70, 1359 ఫస్లీ చట్టాలకు విరుద్ధంగా ఉన్నటువంటి గిరిజనేతరుల పేర్లు కూడా జాభితాలో చేర్చారన్నారు. . ఇది ఏజెన్సీ ప్రాంత చట్టాలకు విరుద్ధమన్నారు. పాలక ప్రభుత్వాలు, స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికారులు ఏజెన్సీ ప్రాంతంలో పథకాల అమలు విషయంలో ఏజెన్సీ ప్రాంత చట్టాలకు అనుగుణంగా మాత్రమే కార్యాచరణ ఉండాలని, అలా కాని పక్షంలో తమ సంఘం అధ్వర్యంలో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపడుతామని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో మండల కో-కన్వీనర్‌లు వజ్జ రవి, సిద్ధబోయిన లక్ష్మీనారాయణ, పొడుగు విష్ణు, సుధారాణి తదితరులు పాల్గొన్నారు.

నంది అవార్డుకు కుంట శాంతి ఎంపిక

నవతెలంగాణ-కాశిబుగ్గ



14వ డివిజన్ ఎస్సార్ నగర్ కాలనీకి చెందిన ప్రజానాట్యమండలి జిల్లా నాయకురాలు కుంట శాంతి నంది అవార్డుకు ఎంపికయ్యారు. ఈసందర్భంగా ప్రిన్సెస్ ఉమెన్స్ బ్యూటీ సొసైటీ వారి ప్రిన్సెస్ బ్యూటీ మాషం స్టూడియో ప్రతినిధులు తాళ్ల సునీత రాజ్, ఊర్వశి పటేల్‌లు మాట్లాడుతూ కుంట శాంతి చిన్నతనం నుండి కలల పట్ల ఆసక్తి కనబరుస్తూ గ్రామీణ ప్రాంతాలలో జరిగే సాంస్కృతిక కార్యక్రమాలలో పాల్గొని ప్రజల మన్ననలను పొందిందని తెలిపారు. సమాజంలో జరుగుతున్న సామాజిక రుగ్మతలు, వరకట్న దురాచారం, మద్యపాన నిషేధం, నిరక్షరాస్యత బాల్యవివాహాలు మహిళలపై జరుగుతున్న అఘాయిత్యాలను ప్రశ్నిస్తూ తన ఆటపాటలతో ప్రజలలో చైతన్యం తెచ్చారన్నారు. ఈనెల 30న పోచమ్మ మైదాన్‌లో జరుగుతున్న కార్యక్రమంలో శాంతికి బంగారు నంది అవార్డు ప్రధానం చేస్తున్నట్లు వారు తెలిపారు.

బిజెపి ద్వితీయ శ్రేణి నాయకుల రహస్య భేటీ

నవతెలంగాణ-వర్ధన్నపేట

వర్ధన్నపేట నియోజకవర్గ బిజెపి పార్టీలో అసంతృప్తి లుకలుక ఆడుతున్నాయి. అగ్ర నాయకత్వంపై అసంతృప్తితో స్థానిక సంస్థల ఎన్నికల నాటికి పార్టీకి షాక్ ఇవ్వనున్నట్లు ద్వితీయ శ్రేణి నాయకులు గుసగుసలాడుతున్నారు. స్థానిక నాయకత్వంతో పాటు నియోజకవర్గంలో ఐక్యత లేకపోవడంతో పార్టీలో అంతర్గతంగా కుమ్ములాటలు ఐక్యత లోపించి విమర్శించుకునే స్థాయికి రావడం రహస్య భేటీకి కారణంగా తెలుస్తుంది. .వర్ధన్నపేట నియోజకవర్గంలో డివిజన్ మండలాల నాయకులు, కార్యకర్తలు అగ్రనాయకత్వంపై అసంతృప్తితో రహస్య భేటీ జరిగినట్లు తెలుస్తుంది.

ఎనర్జీస్ రీసోర్సెస్ పుస్తకావిష్కరణ

నవతెలంగాణ-గూడూరు

బాలాజీ ఇనిస్టిట్యూట్ అఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ కళాశాల నర్సంపేటలో ఈఈఈ డిపార్టుమెంట్ విభాగ అధ్యాపకులు మండలంలోని సీతా నాగారం గ్రామానికి చెందిన డాక్టర్ రాగిడి రణధీర్‌రెడ్డి, డాక్టర్ సింగిరెడ్డి మల్లికార్జున్‌రెడ్డి, డాక్టర్ ఆర్.శరవణన్, లక్ష్మి ప్రసన్న రాసిన "ఫండమెంటల్స్ అఫ్ రేణ్యువబుల్ ఎనర్జీ రిసోర్సెస్" అనే పుస్తకాన్ని బాలాజీ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్. ఎ. రాజేంద్రప్రసాద్ రెడ్డి ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎలక్ట్రికల్ మెకానికల్ ఇంజనీరింగ్ విద్యార్థులకు సులభంగా అర్ధమయ్యేరీతిలో ఉన్నాయని "ఫండమెంటల్స్ అఫ్ రేణ్యువబుల్ ఎనర్జీ రిసోర్సెస్" పుస్తకం ఎన్నో వ్యయ ప్రయాసాలకు నిలిచి రాయడం అభినందనీయమన్నారు. ఈకార్యక్రమంలో బిట్స్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వీఎస్.హరిహరన్ బాలాజీ విద్యాసంస్థల సెక్రెటరీ డాక్టర్ జి.రాజేశ్వర్‌రెడ్డి, ఏఓ ఎస్.సురేష్, అకాడమిక్ కో-ఆర్డినేటర్ డాక్టర్ వి.నారాయణ, వివిధ విభాగాధిపతులు, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

57 వాహనాల వేలం

.నవతెలంగాణ-తొర్రూరు

తొర్రూరు ప్రొహిబిషన్ ఎక్సైజ్ కార్యాలయంలో వివిధ కేసుల్లో పట్టుబడిన వాహనాలను మంగళవారం వేలం వేసినట్లు తోరూర్ ఎక్సైజ్ ఇన్‌ఛార్జ్ ఎస్‌హెచ్‌వో ఆర్.ప్రవీణ్ తెలిపారు. ప్రొహిబిషన్ ఎక్సైజ్ వరంగల్ డిప్యూటీ కమిషనర్ జి.అంజన్‌రావు ఆదేశాల మేరకు, జిల్లా ప్రొహిబిషన్ ఎక్సైజ్ అధికారి బి.కిరణ్ ఆధ్వర్యంలో వివిధ నేరాల కింద పట్టుబడిన వాహనాలకు వేలంపాటలు నిర్వహించామన్నారు. ఈ వేలం పాటల్లో వివిధ కేసుల్లో పట్టుబడిన 57 వాహనాలను వేలంవేయగా 22 లక్షల 47 వేల ఇరవై రూపాయలు ఆదాయం రావడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ వేలంలో ప్రొహిబిషన్ ఎక్సైజ్ తొర్రూరు ఎస్సైలు ఎం. రవళిరెడ్డి, ఎస్.శంకర్, సిబ్బంది పాల్గొన్నారు.

నాగేశ్వర్‌రెడ్డిని కలిసిన భరత్‌కుమార్‌రెడ్డి

నవతెలంగాణ-గూడూరు

పద్మ విభూషణ్ అవార్డు గ్రహీత డాక్టర్ నాగేశ్వర్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు బీరవెల్లి భరత్ కుమార్ రెడ్డి హైదరాబాద్‌లోలో మర్యాదపూర్వకంగా కలిసి బొకే ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు.

సీఎం చిత్రపటానికి పాలాభిషేకం..

నవతెలంగాణ-గార్ల:

ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ మేరకు సంక్షేమ పథకాల అమలుకు శ్రీకారం చుట్టిన సీఎం రేవంత్‌రెడ్డి క్యాబినెట్ టీం చిత్ర పటాలకు స్థానిక నెహ్రూ సెంటర్ లో కాంగ్రెస్ అధ్వర్యంలో మంగళవారం పాలాభిషేకం చేశారు. ఈకార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ వడ్లమూడి దుర్గాప్రసాద్, మండల అధ్యక్షుడు ధనియాకుల రామారావు నాయకులు గుండా వెంకటరెడ్డి, మాజీ జడ్పీటీసీ జాటోతు ఝాన్సీలక్ష్మీ, మాజీ సర్పంచ్ జాటోతు రమేష్, కాంగ్రెస్ నాయకులు భూక్య నాగేశ్వర్‌రావు, బానోతు హతీరాం, మండా రాముగౌడ్, ఎస్.ప్రవీణ్ కుమార్, జి.శ్రీను, బి.రాంసింగ్ తదితరులు ఉన్నారు.

కేంద్ర ప్రభుత్వ విధానాలను వ్యతిరేకించండి

నవతెలంగాణ-మహబూబాబాద్

కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ముస్లింలు వక్ఫ్ ఆస్తుల పట్ల అనుసరిస్తున్న విధానాలను ప్రజలు తీవ్రంగా వ్యతిరేకించాలని ముస్లిం జేఏసీ రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి అహ్మద్ ఖాన్ పిలుపునిచ్చారు. మంగళవారం మహబూబాబాద్ పట్టణంలోని ఈద్గా బజారులో ముస్లిం జేఏసీ సమావేశంలో ఆయన మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం వక్ఫ్ ఆస్తుల సంరక్షణ చట్ట సవరణ బిల్లును పార్లమెంటులో ప్రవేశ పెట్టుటకు నియమించిన జాయింట్ పార్లమెంటరీకమిటీ ఏకపక్షంగా పార్లమెంటులో బిల్లు ప్రవేశ పెట్టుటకు చేసిన తీర్మానం అ ప్రజాస్వామం అన్యాయమన్నారు. బిజెపి అరాచకాన్ని ఇలాగే వదిలేస్తే, రాబోయే రోజుల్లో ముస్లింలకు సొంత ఆస్తులు లేకుండా చేసే ప్రమాదం ఉందన్నారు. అందుకే జేఏసీ సమర్పించబోయే నివేదికను దేశంలోని ప్రతి ముస్లిం నిరోధించాలనివీలైతే ఎంతకైనా తెగించి పోరాడడానికి సిద్ధపడాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. ఈకార్యక్రమంలో ఎండీ.ఫజల్, ఎగ్బాల్, సయ్యద్ అజీజ్, నవీద్ ఖాన్, జుబేర్ ఖాన్, ఫిరోజ్ ఖాన్, అద్నాన్ తదితరులు పాల్గొన్నారు.

యూపీఎస్ గెజిట్ ప్రతుల దహనం

నవతెలంగాణ-బయ్యారం:

మండల కేంద్రంలోని స్థానిక జడ్పీహెచ్ఎస్ బయ్యారం బాలుర పాఠశాలతో పాటు, మండలంలోని వివిధ ప్రభుత్వ పాఠశాలలో, ప్రభుత్వ కార్యాలయంలో భోజన విరామ సమయంలో ప్రభుత్వ ఉద్యోగులకు ఏప్రిల్ ఒకటి 2025 నుంచి అమల్లోకి రానున్న యూపీఎస్‌కు సంబంధించిన గెజిట్ ప్రతులను ఉద్యోగ సంఘ నాయకులు మంగళవారం దహనం చేశారు. ఈకార్యక్రమంలో బి.రవీందర్, జి.దస్తగిరి, భిక్షం, రామేశ్వర్‌రావు, లక్ష్మీనారాయణ, వి.శ్రీనివాస్, బి.సుధాకర్, కొలిపాక శ్రీనివాస్, లక్ష్మయ్య, అరుణ, శోభకుమారి, విజయ, టీఎస్ సీపీఎస్‌ఈయూ నాయకులు శ్రీకాంత్‌నాయక్, వీరన్న, వెంకన్న లక్ష్మి, విజయ, శాంతి తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మార్పీఎస్ గ్రామ కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-నెల్లికుదురు

మండలంలోని బ్రాహ్మణ కొత్త పెల్లి గ్రామ ఎమ్మార్పీఎస్ గ్రామ కమిటీని ఎన్నిక చేసినట్లు ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు తుల్ల వెంకన్న తెలిపారు. మంగళవారం సమావేశాన్ని తూళ చిన్న వెంకన్న, జెల్లా మురళీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని బ్రాహ్మణ కొత్తపల్లి ఎమ్మార్పీఎస్ గ్రామ నూతన కమిటీ ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నామని తెలిపారు. ఈ సందర్భంగా నూతన కమిటీ అధ్యక్షుడు జెల్ల రవీందర్ ఉపాధ్యక్షునిగా గాదరి నాగేష్, ప్రధాన కార్యదర్శి గాదరి ప్రశాంత్, కోశాధికారి ఏర్పుల ఐలయ్య, అధికార ప్రతినిధి ఏడల్లి శ్రీను, జాయింట్ సెక్రెటరీ మధు, సలహాదారులు జెల్లా వెంకటేష్, జిల్లా సోమయ్య మాదిగ, కార్యవర్గ సభ్యులుగా జల్ల పరశురాములు, జల్ల ఉపేందర్, జల్ల క్రాంతి కుమార్, సీహెచ్.ప్రశాంత్, సీహెచ్.అనిల్, ఏర్పుల మనోజ్, ఏర్పుల సందీప్, జెల్ల యాకన్నలను ఎన్నుకున్నట్లు తెలిపారు.

సీఎం చిత్రపటానికి పాలాభిషేకం

నవతెలంగాణ-తొర్రూరు

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేసిన ఆత్మీయ భరోసా, రైతు భరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల పథకాల అమలు వలన పేద ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడతాయని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సుంచు సంతోష్ అన్నారు. మంగళవారం డివిజన్ కేంద్రంలోని గాంధీ సెంటర్‌లో రైతులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, వ్యవసాయ శాఖామంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు, పాలకుర్తి ఎమ్మెల్యే మామిదాల యశస్వినీరెడ్డిల చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సుంచు సంతోష్, పట్టణ అధ్యక్షుడు సోమ రాజశేఖర్, కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మేకల కుమార్, ఎఎంసీ డైరెక్టర్ కందాడి అచ్చిరెడ్డి, నాయకులు గుండాల నర్సయ్య, తాళ్లపల్లి భిక్షంగౌడ్, నల్లపు రాజు, నల్లమాస సమ్మయ్య, జలీల్, సుదర్శన్, బచ్చలి లక్ష్మణ్, ఇమ్మడి శ్రీనివాస్, వెంకన్న యాదవ్, మల్లారెడ్డి, హేమంత్, వెలుగు మహేశ్వరి, సాగర్, బంధు వెంకన్న, వై.శ్రీనివాస్, గిరిధర్, బానోతు నరేష్, మధు, అనిత, మేఘ్యనాయక్, రమేష్‌నాయక్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

బిజినెస్

క్యూ3లో రెట్టింపు లాభాలు



న్యూఢిల్లీ : ప్రభుత్వ రంగంలోని భారత్ హెవీ ఎలక్ట్రికల్స్ లిమిటెడ్ (భెల్) ఆకర్షణీయ ఆర్థిక ఫలితాలను ప్రకటించింది. ఈ భారీ విద్యుత్ పరికరాల తయారీ సంస్థ ప్రస్తుత ఆర్థిక సంవత్సరం (2024-25) డిసెంబర్‌తో ముగిసిన మూడో త్రైమాసికం (క్యూ3)లో 135 కోట్ల నికర లాభాలు సాధించింది. ఇంతక్రితం ఏడాది ఇదే క్యూ3లో రూ.60.3 కోట్ల లాభాలు నమోదు చేసింది. దీంతో పోల్చితే గడిచిన క్యూ3లో రెట్టింపు పైగా ప్రగతిని కనబర్చింది. సంస్థ రూ.121 కోట్ల లాభాలు ఆర్జించే అవకాశాలున్నాయని బ్లూమ్‌బర్గ్ వేసిన అంచనాలు మించి ప్రగతిని కనబర్చడం విశేషం. క్రితం క్యూ3లో భెల్ రెవెన్యూ 32.2 శాతం పెరిగి రూ.7,277 కోట్లకు చేరిందని ఆ కంపెనీ ఫైలింగ్‌లో తెలిపింది.

హ్యుందాయ్‌కి డిమాండ్ దెబ్బ

ప్రముఖ ఆటోమొబైల్ కంపెనీ హ్యుందాయ్ ఇండియా 2024-25 డిసెంబర్‌తో ముగిసిన మూడో త్రైమాసికం (క్యూ3)లో 19 శాతం పతనంతో రూ.1,161 కోట్ల నికర లాభాలు నమోదు చేసింది. అంతర్జాతీయ భౌగోళిక ప్రతికూలాంశాలు, డిమాండ్ లేమి ఫలితాలపై ప్రభావం చూశాయి. దిగ్గజ కార్ల తయారీ కంపెనీ 2023-24 ఇదే క్యూ3లో రూ.1,425 కోట్ల నికర లాభాలు సాధించింది. ఇదే సమయంలో రూ.16,875 కోట్లుగా ఉన్న రెవెన్యూ.. గడిచిన క్యూ3లో రూ.16,648 కోట్లకు తగ్గింది. ఇదే సమయంలో కంపెనీ అమ్మకాలు 2 శాతం తగ్గి 1,86,408 యూనిట్లకు పడిపోయాయి. మంగళవారం బీఎస్ఈలో హ్యుందాయ్ ఇండియా షేర్ 1.27 శాతం తగ్గి రూ.1,622.75 వద్ద ముగిసింది.

టీసీఐ లాభాల్లో 27 శాతం వృద్ధి

ప్రస్తుత ఆర్థిక సంవత్సరం డిసెంబర్‌తో ముగిసిన మూడో త్రైమాసికం (క్యూ3)లో ట్రాన్స్‌పోర్ట్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (టీసీఐ) నికర లాభాలు ఏడాదికేడాదితో పోల్చితే 27 శాతం పెరిగి రూ.102 కోట్లకు చేరాయి. అదే సమయంలో కంపెనీ రెవెన్యూ 14 శాతం వృద్ధితో రూ.1,154 కోట్లుగా నమోదయ్యింది. చమురు ధరలు కొంత దిగిరావడం ఫలితాలకు మద్దతను అందించాయని టిసిఐ మేనేజింగ్ డైరెక్టర్ వినీత్ అగర్వాల్ పేర్కొన్నారు. అదే విధంగా తమ భాగస్వామ్య కంపెనీల నుంచి వచ్చిన డివిడెండ్లు సహాయం చేశాయన్నారు. ఈ నేపథ్యంలో మెరుగైన ఫలితాలు సాధించగలిగామన్నారు.

బజాజ్ ఆటోకు రూ.2,109 కోట్ల లాభాలు

బజాజ్ ఆటో 2024-25 డిసెంబర్ త్రైమాసికంలో 3 శాతం వృద్ధితో రూ.2,109 కోట్ల నికర లాభాలు సాధించింది. అదే సమయంలో కంపెనీ రెవెన్యూ 6 శాతం పెరిగి రూ.12,807 కోట్లకు చేరింది. గడిచిన క్యూ3లో కంపెనీ అమ్మకాలు 2 శాతం పెరిగి 12.24 లక్షల యూనిట్లుగా చోటు చేసుకున్నాయని వెల్లడించింది. దేశీయ మార్కెట్లు నిరాశపర్చినప్పటికీ ఎగుమతులు మద్దతును అందించాయని ఆ కంపెనీ వెల్లడించింది.

ఐఎంటిఈఎక్స్ 2025 లో తైవాన్ ఎక్సెలెన్స్

హైదరాబాద్: ఆవిష్కరణ మరియు నాణ్యతలకు ప్రపంచవ్యాప్తంగా గుర్తించబడిన చిహ్నము అయిన తైవాన్ ఎక్సెలెన్స్ (టిఈ), యంత్రాల యంత్రాల పనిముట్లు మరియు తయారీ సాంకేతికత కొరకు దక్షిణ మరియు ఆగ్నేయాసియాల ప్రీమియర్ ప్రదర్శన అయి ఐఎంటిఈఎక్స్ 2025 వద్ద శాశ్వత ముద్రను వేయుటకు సిద్ధం అవుతోంది. జనవరి 23 నుండి 29, 2025 వరకు, బెంగళూరు ఇంటర్నేషనల్ ఎగ్జిబిషన్ సెంటర్ (బిఐ ఈసి) లో జరగేలా అనుసూచిక చేయబడిన ఈ ప్రదర్శనలో 13 ప్రముఖ తైవాన్ కంపెనీలు పాల్గొనడముతో, భారతదేశము యొక్క తయారీ రంగాన్ని మార్చటానికి సిద్ధం చేయబడిన 17 కట్టింగ్- ఎడ్జ్ సాంకేతికతలను ప్రదర్శిస్తూ తైవాన్ ఎక్సెలెన్స్ ప్రారంభానికి తయారుగా ఉంది. ఎప్పటినుంచో-ఎదురుచూడబడుతున్న ఈ ప్రారంభము వినూత్న పరిష్కారాలను ప్రదర్శించడం మాత్రమే కాకుండా, భారతదేశపు తయారీ రంగముతో శక్తివంతమైన భాగస్వామ్యాలను నిర్మించుట కొరకు తైవాన్ ఎక్సెలెన్స్ యొక్క నిబద్ధతకు ఒక ప్రమాణముగా నిలుస్తుంది. స్టేట్-ఆఫ్-ది-ఆర్ట్ లోహపు ప్రాసెసింగ్ పరిష్కారాలను ప్రవేశపెట్టడం ద్వారా, తైవాన్ ఎక్సెలెన్స్ భారతీయ తయారీదారులకు ఖచ్చితత్వము, సమర్థత మరియు స్థిరత్వములో రాణించుటకు అవసరమైన పనిముట్లను అందించడం లక్ష్యంగా కలిగి ఉంది. ఇది రెండు దేశాల ఒరకు ఆవిష్కరణ మరియు అభివృద్ధి యొక్క భవిష్యత్తు వైపుకు ఒక అడుగు. ప్రదర్శన మొదటి రోజున, షెమర్, క్వాసర్, పాల్మరి, సింటెక్ మరియు హివిన్ వంటి ఉత్తమ తైవాన్ బ్రాండ్స్ నుండి ఆధునిక లోహపు ప్రాసెసింగ్ సాంకేతికతలను ఆవిష్కరిస్తూ తైవాన్ ఎక్సెలెన్స్ యొక్క ఉత్పత్తి "ప్రగతిశీల రేపటి కోసం క్రాఫ్టిగ్ ఎక్సెలెన్స్" ప్రారంభ సెషన్ ఉంటుంది. కీలక ఉత్పత్తులలో ఇంటలిజెంట్ 4.0 గైడ్ వే, అండర్ వాటర్ డైరెక్ట్ డ్రైవ్ రోటరీ టేబుల్, మల్టి-ప్రోగ్రాం మిల్-టర్న్, సిఎన్?సి గ్రిండర్ మరియు సిఎన్‌సి మెషీనింగ్ సెంటర్ వంటివి ఉన్నాయి.

అనిశ్చితిలో అవకాశాలు: మోతీలాల్ ఓస్వాల్ ప్రైవేట్ వెల్త్


హైదరాబాద్: మోతీలాల్ ఓస్వాల్ ప్రైవేట్ వెల్త్ ప్రకారం, కొత్త ట్రంప్ పరిపాలన విధానాలు, వాణిజ్యాన్ని ఎదుర్కోవడానికి చైనా తీసుకున్న చర్యలతో సహా అనేక ప్రపంచ మరియు దేశీయ సంఘటనల కారణంగా 2025 ప్రథమార్థంలో భారతీయ మార్కెట్లు అస్థిరంగానే ఉంటాయని అంచనా. టారిఫ్లు మరియు ఈఎంకరెన్సీలకు దాని సాధ్యమైన చిక్కులు మరియు రాబోయే ఇండియన్ యూనియన్ బడ్జెట్. ఈ సంఘటనలు సమీప కాలంలో అనిశ్చితిని సృష్టించే అవకాశం ఉంది. ఏదేమైనప్పటికీ, ఈ సంఘటనలు వెల్లడి కావడం మరియు మరింత స్పష్టత రావడంతో, సంవత్సరం చివరి భాగంలో మార్కెట్ అస్థిరత తగ్గుతుందని భావిస్తున్నారు. జీడీపీలో ఇటీవలి మందగమనం ఉన్నప్పటికీ, మోతీలాల్ ఓస్వాల్ ప్రైవేట్ వెల్త్ దాని స్థూల ఆర్థిక స్థిరత్వం, గణనీయమైన విదేశీ మారక నిల్వలు మరియు నియంత్రిత జంట లోటు కారణంగా భారతదేశ వృద్ధిపై ఆశాజనకంగా ఉం ది. ఇది కూ2 ఎఫ్వై25లో నివేదించబడిన స్వల్ప వృద్ధితో పోలిస్తే జీడీపీ వృద్ధినిమెరుగుపరుస్తుందని అంచనా వేసింది. మోతీలాల్ ఓస్వాల్ ప్రైవేట్ వెల్త్ ఎండి - సిఈఓ ఆశిష్ శంకర్ మాట్లాడుతూ, "ఈక్విటీ ఇన్వెస్ట్మెంట్దారులకు ఆదాయాల పెరుగుదల, మాక్రోలను మెరుగుప రచడం మరియు ఈక్విటీల లోకి దేశీయ ఇన్ఫ్లోల ద్వారా నడిచే ఈక్విటీ అనంతర కాలం చాలా లాభదాయ కంగా ఉంది. 2024 సంవత్సరం కూడా భిన్నంగా లేదు. మిడ్ క్యాప్ మరియు స్మాల్ క్యాప్ సెగ్మెంట్ లార్జ్ క్యాప్ల కంటే మెరుగైన పనితీరును కనబరిచింది కొత్త ప్రెసిడెంట్ ప్రమాణ స్వీకారం చేయడంతో దాని వాటా అనిశ్చితి. సంవత్సరాల్లో మంచి పనితీరు కనబరిచిన యుఎస్ మార్కెట్లు కూడా అలసిపో యినట్లు కనిపిస్తున్నాయన్నారు. 25 ఆర్థిక ఏడాది రెండో తృతీయంలో లో స్వల్ప కార్పొరేట్ ఆదాయాలు మరి యు నెమ్మదిగా జిడిపి వృద్ధి తర్వాత, మోతీలాల్ ఓస్వాల్ ప్రైవేట్ వెల్త్ రాబోయే ఆదాయాల సీజన్ మరియు జిడిపి వృద్ధి పథాన్ని నిశితంగా పర్యవేక్షించాలని సిఫార్సు చేస్తోంది. ఈ ట్రెండ్ రివర్స్ అవుతుందని మేము ఆశిస్తున్నాము మరియు వాల్యుయేషన్ సౌలభ్యం కారణంగా ఈ సంవత్సరం లార్జ్ క్యాప్స్ మెరుగ్గా రాణిస్తాయని ఆశిస్తున్నాము. దీర్ఘకాలికంగా, ఆర్జన వృద్ధి, స్టాక్ రాబడులు కలుస్తా యి. దీనిని పరిగణనలోకి తీసుకుంటే, చాలా విభా గాలలో ఆదాయ వృద్ధి కంటే స్మాల్ క్యాప్ స్టాక్లు ముందుకు సాగినట్లు కనిపిస్తోంది. మోతీలాల్ ఓస్వాల్ ప్రైవేట్ వెల్త్ ఈ ట్రెండ్ రివర్స్ అవుతుందని మరియు వాల్యుయేషన్ సౌలభ్యం కారణంగా ఈ సంవత్సరం లార్జ్ క్యాప్స్ మెరుగ్గా రాణిస్తాయని అంచనా వేస్తోంది.

బీఎండబ్ల్యు ఎక్స్ 3 భారతదేశంలో విడుదల

హైదరాబాద్: ఆల్-న్యూ బీఎండబ్ల్యు ఎక్స్3 ఆటో ఎక్స్పో 2025 రెండవ రోజున భారత దేశంలో ప్రారంభించబడింది. స్థానికంగా బీఎండబ్ల్యు గ్రూప్ ప్లాంట్ చెన్నైలో ఉత్పత్తి చేయబడిన ఈ స్పోర్ట్స్ యాక్టివిటీ వెహికల్ దేశంలో పెట్రోల్, డీజిల్ పవర్ట్రెయిన్లలో అందుబాటులో ఉంటుంది. ఆల్-న్యూ బీఎండబ్ల్యు ఎక్స్ 3ని భారతదేశంలోని బీఎండబ్ల్యు డీలర్షిప్లో, బీఎండబ్ల్యు. ఇన్ లో బుక్ చేసుకోవచ్చు. ఏప్రిల్ 2025 నుంచి డెలివరీలు ప్రారంభ మవుతాయని బీఎండబ్ల్యు గ్రూప్ ఇండియా ప్రెసిడెంట్, సీఈఓ విక్రమ్ పవా తెలిపారు. వీటి ధర రూ.75,80,000, రూ. 77,80,000కు లభిస్తాయి.

మాజీమంత్రి హరీశ్‌రావుకు ఊరట

అరెస్టు చేయద్దన్న ఉత్తర్వులు పొడిగించిన హైకోర్టు



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

తన ఫోన్లను ట్యాపింగ్ చేయించారంటూ రియల్ ఎస్టేట్ వ్యాపారి చక్రధర్ గౌడ్ చేసిన ఫిర్యాదు ఆధారంగా పంజాగుట్ట పోలీసులు నమోదు చేసిన కేసును కొట్టేయాలని మాజీ మంత్రి హరీశ్‌రావు వేసిన పిటిషన్‌ను మంగళవారం హైకోర్టు విచారించింది. రాజకీయ లబ్ధి పొందడానికే రియల్ ఎస్టేట్ వ్యాపారి చక్రధర్‌గౌడ్ తనపై పోలీసులకు తప్పుడు ఫిర్యాదు చేశారంటూ హరీశ్ వేసిన అఫిడవిట్‌పై వాదనలు వినిపించేందుకు సమయం కావాలని పోలీసులు తరఫున పీపీ కోరారు. దీంతో విచారణ ఫిబ్రవరి 5కి వాయిదా పడింది. తదుపరి విచారణ వరకు పిటిషనర్ హరీశ్‌ను అరెస్టు చేయరాదని జస్టిస్ లక్ష్మణ్ మంగళవారం మధ్యంతర ఆదేశాలిచ్చారు.

తీర్పు రిజర్వు

హైదరాబాద్ ఇంటర్నేషనల్ ఆర్బిట్రేషన్ అండ్ మీడియేషన్ సెంటర్ (ఐఏఎంసీ)కి 3.7 ఎకరాల భూమిని కేటాయించడాన్ని సవాల్ చేసిన పిటిషన్‌పై హైకోర్టు తీర్పును వాయిదా వేసింది. రంగారెడ్డి జిల్లా శేరిలింగంపల్లి మండలం రాయదుర్గ్‌లోని సర్వే నంబర్ 83/1 ప్లాట్ నంబర్ 27లోని 3.7 ఎకరాల ప్రభుత్వ భూమిని ఐఏఎంసీకి కేటాయిస్తూ 2021లో వెలువడిన జీవో 126ను కొట్టివేయాలంటూ లాయర్ కె.రఘునాథ్ రావు పిటిషన్ వేశారు. దీనిపై వాదనలు పూర్తి కావడంతో తీర్పు తర్వాత చెబుతామని జస్టిస్ లక్ష్మణ్ ఆధ్వర్యంలోని డివిజన్ బెంచ్ ప్రకటించింది.

ఆభూమిని అన్యాక్రాంతం కానివొద్దు

రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మండలం కొంగరకలాన్‌లో కోట్లాది రూపాయల విలువైన 72 ఎకరాల అటవీ భూమిని అన్యాక్రాంతం కానివ్వరాదని హైకోర్టు ప్రభుత్వానికి ఆదేశాలు జారీ చేసింది. ఆ భూమిపై ఏవిధమైన లావాదేవీలు నిర్వహించరాదంది. వివాదస్పద అంశాలు ఉన్నందున తుది ఉత్తర్వులు వెలువడే వరకు భూమిలో మార్పులు చేయరాదని మధ్యంతర ఆదేశాలను జారీ చేసింది. అటవీ భూమిని డీనోటిఫై చేసి పట్టాలు మంజూరు చేసే అధికారం కలెక్టర్‌కు ఎలా వచ్చిందో చెప్పాలని ఆదేశించింది. నిషేధిత జాబితా నుంచి అటవీ భూమిని తొలగించి పట్టాలు జారీ చేయాలని కలెక్టర్ నిర్ణయం తీసుకునేందుకు అనుసరించిన చట్ట నిబంధనలను సమర్పించాలంది. విచారణను ఫిబ్రవరి 24కు వాయిదా వేస్తూ జస్టిస్ సీవీ భాస్కర్‌రెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు.

ఐఏఎస్‌లకు కోర్టు ధిక్కరణ నోటీసులు

కొమరం భీం కలెక్టర్ వెంకటేష్, సీసీఎల్‌ఏ ముఖ్య కార్యదర్శి నవీన్ మిట్టల్‌లకు హైకోర్టు కోర్టుధిక్కరణ నోటీసులు జారీ చేసింది. కాగజ్‌నగర్ మండలం కొసిని గ్రామంలో కొనుగోలు చేసిన భూముల విషయంలో గతేడాది ఇచ్చిన ఉత్తర్వులు అమలు కాలేదంటూ ఆ ప్రాంతానికి చెందిన వ్యక్తి కోర్టు ధిక్కరణ పిటిషన్ వేశారు. మంగళవారం విచారణ చేపట్టిన జస్టిస్ లక్ష్మన్, మీపై కోర్టు దిక్కరణ కింద ఎందుకు చర్యలు తీసుకోరాదో చెప్పాలంటూ నోటీసులు జారీ చేస్తూ విచారణను ఫిబ్రవరి 14కి వాయిదా వేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు

ఉస్మానియా ఆస్పత్రి తరలింపుపై స్టేకు నిరాకరణ

ఉస్మానియా ఆస్పత్రి తరలింపు ప్రక్రియను నిలుపుదల చేసేందుకు హైకోర్టు నిరాకరించింది. ఆస్పత్రి తరలింపును నిలిపివేస్తూ మధ్యంతర ఉత్తర్వుల జారీకి నిరాకరించింది. రోగులకు మెరుగైన వైద్యం అందించడానికి వీలుగా ఉస్మానియా ఆస్పత్రిని తరలించాలన్నది ప్రభుత్వ విధాన నిర్ణయమని చెప్పింది. ఈ వ్యవహారంపై సమగ్ర వివరాలను సమర్పించాలని ప్రభుత్వాన్ని ఆదేశించింది. ఉస్మానియా ఆస్పత్రి తరలింపు నిర్ణయాన్ని సవాల్ చేస్తూ గౌలిగూడకు చెందిన ఆనంద్‌గౌడ్ వేసిన పిటిషన్‌పై విచారణను ఫిబ్రవరి 18కి వాయిదా వేస్తూ జస్టిస్ బి.విజయ్‌సేన్‌రెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు

బండి సంజయ్‌వి దిగజారుడు మాటలు

టీపీసీసీ అధ్యక్షులు మహేశ్ కుమార్ గౌడ్



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

గద్దర్‌పై కేంద్ర మంత్రి బండి సంజయ్ తన ఉనికి కోసం దిగజారి వ్యాఖ్యలు చేశారని టీపీసీసీ అధ్యక్షులు మహేశ్ కుమార్ గౌడ్ ఖండించారు. ఈ మేరకు ఆయన బుధవారం మీడియాతో మాట్లాడారు. ఎంతో మంది కరసేవకులను కాల్చి చంపిన వారికి అవార్డులిచ్చారని గుర్తుచేశారు. గద్దర్ త్యాగం మరువొద్దని హితవు పలికారు. మావోయిస్టు భావజాలం ఉన్న వారిని బీజేపీలో చేర్చుకున్నారని గుర్తుచేశారు. బండి సంజయ్ మాటల వల్ల పద్మశ్రీ అవార్డుల విలువ తగ్గుతున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. పద్మశ్రీ అవార్డులకు పార్టీ రంగును పులుము తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. గద్దర్‌ను కించపరచడమంటే ప్రతి ఒక్క ఉద్యమకారున్ని కించపరిచినట్టేనన్నారు. గద్దర్ పాడిన పాటతో తెలంగాణ వచ్చిందని గతంలో బీజేపీ నాయకులు మాట్లాడారని గుర్తుచేశారు.

బండి క్షమాపణ చెప్పాలి : మెట్టు సాయికుమార్

గద్దర్ విలువ తెలియకుండా అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్ర మంత్రి బండి సంజయ్ క్షమాపణ చెప్పాలని ఫిషరీస్ ఛైర్మెన్ మెట్టు సాయికుమార్ డిమాండ్ చేశారు. బుధవారం హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడారు. తెలంగాణ ఉద్యమకారుల ప్రాణ త్యాగాల విలువ తెలియని బండి సంజయ్ వారిని అవమానించారని విమర్శించారు. పద్మశ్రీ అవార్డులు ఇచ్చేది బీజేపీనా? లేక కేంద్ర ప్రభుత్వమా? అని ఆయన ప్రశ్నించారు. మావోయిస్టులు అనే అర్హత బండి సంజయ్‌కు లేదనీ, బీజేపీలో ఉన్న ఈటల రాజేందర్ భావజాలం మావోయిస్టు భావజాలం కాదా? చెప్పాలన్నారు. ఇలాంటి వారిని ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు కిషన్‌రెడ్డి నోరు అదుపులో పెట్టించాలని సూచించారు. త్వరలోనే బీజేపీకి ప్రజలు బుద్ధి చెబుతారని హెచ్చరించారు.

బండి వ్యాఖ్యలు వ్యక్తిగతమా? బీజేపీ అభిప్రాయమా? : రవళిరెడ్డి

గద్దర్‌కు పద్మశ్రీ అవార్డు ఇవ్వకపోవడానికి మావోయిస్టు భావజాలమున్న వ్యక్తి కావడమే అన్నట్టు కేంద్ర మంత్రి బండి సంజయ్ చేసిన వ్యాఖ్యలు వ్యక్తిగతమా? లేక బీజేపీ అభిప్రాయమా? అని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి రవళి రెడ్డి ప్రశ్నించారు. బుధవారం హైదరాబాద్ గాంధీభవన్‌లో ఆమె మీడియాతో మాట్లాడారు.

మెడకాయ మీద తలకాయ ఉన్న వారెవరూ బండి సంజయ్‌లా మాట్లాడరని విమర్శించారు. కేంద్రమంత్రిగా ఉన్న బండి మతాల మధ్య చిచ్చు పెట్టాలని చూస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. బొడిగే శోభ, ఈటల రాజేందర్, కొండా విశ్వేశ్వర్ తదితరుల్లో ఏ భావజాలం ఉందని అధ్యక్షుని హోదాలో నాడు పార్టీలో చేర్చుకున్నారని బండిని ప్రశ్నించారు.

ఏమైనా నిబంధనలున్నాయా?: సరిత తిరుపతయ్య

బీజేపీ భావజాలమున్న వారికి, ఆ పార్టీ నేతలకు అవార్డులివ్వాలని ఏమైనా నిబంధనలున్నాయా? అని జెడ్పీ మాజీ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇన్‌చార్జి సరిత తిరుపతయ్య ప్రశ్నించారు. ఈ మేరకు బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. కేంద్ర మంత్రి బండి సంజయ్ వ్యాఖ్యలను తక్షణమే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. చరిత్రలో గద్దర్ పేరు చిరస్మరణీయమని తెలిపారు.

భారత జాలర్లపై శ్రీలంక నేవీ కాల్పులు

- ఇద్దరికి తీవ్ర గాయాలు
- నిరసన వ్యక్తం చేసిన భారత్



న్యూఢిల్లీ : సముద్ర జలాల్లో చేపల వేట చేపడుతున్న భారత జాలర్లపై శ్రీలంక నేవీ కాల్పులకు పాల్పడింది. ఈ కాల్పుల్లో ఇద్దరు భారత జాలర్లు తీవ్రంగా గాయపడ్డారు. మరో ముగ్గురికి స్వల్ప గాయలయ్యాయి. వీరు ప్రస్తుతం జాఫ్నా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. మంగళవారం తెల్లవారు జామున ఈ ఘటన జరిగింది. 13 మంది మత్స్యకారులతో ఉన్న ఫిషింగ్ నౌకపై శ్రీలంక కాల్పులకు దిగింది. నౌకను స్వాధీనం చేసుకుంది. ఈ ఘటనపై భారత్ తీవ్ర వ్యక్తం చేసింది. న్యూఢిల్లీలోని శ్రీలంక తాత్కాలిక హైకమిషనర్‌ను పిలిపించి ఘటనపై ప్రశ్నించినట్లు కేంద్ర విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ ఒక ప్రకటనలో తెలిపింది.

అలాగే కొలంబోలోని భారత హైకమిషన్ కూడా శ్రీలంక విదేశాంగ మంత్రిత్వ శాఖ వద్ద ఈ ఘటన విషయాన్ని లేవనెత్తినట్లు ప్రకటనలో వెల్లడించింది. భారత జాలర్లకు జాఫ్నాలోని భారత కాన్సులేట్ అధికారులు అన్ని విధాలుగా సహాయాన్ని అందిస్తున్నట్లు తెలిపింది. 'బలాన్ని ఉపయోగించడం ఎట్టి పరిస్థితుల్లోనూ ఆమోదయోగ్యం కాదు. ఈ విషయంలో రెండు ప్రభుత్వాల మధ్య ఉన్న అవగాహనలను ఖచ్చితంగా పాటించాలి' అని విదేశాంగ శాఖ ప్రకటనలో పేర్కొంది. మరోవైపు ఈ ఘటనపై శ్రీలంక నావికాదళం స్పందిస్తూ భారత జాలర్లు దూకుడుగా ప్రవర్తించారని అందుకే ఈ కాల్పుల ప్రక్రియ చోటు చేసుకుందని తెలిపింది.

ఆన్‌లైన్‌లో తప్పుడు సమాచారం వ్యాప్తి చేస్తే నేరమే

- కొత్త చట్టాన్ని ఆమోదించిన పాకిస్తాన్
- తప్పుబడుతున్న జర్నలిస్టు సంఘాలు



ఇస్లామాబాద్ : ఇకపై ఆన్‌లైన్‌లో తప్పుడు సమాచారాన్ని వ్యాప్తి చేస్తే దాన్ని పాకిస్తాన్ నేరంగా పరిగణించనుంది. ఈ మేరకు మంగళవారం ఒక చట్టాన్ని ఆమోదించింది. ఈ తప్పుడు చర్యకు పాల్పడిన వారికి మూడేళ్ల వరకు జైలు శిక్ష కూడా విధించనున్నారు. కాగా జర్నలిస్టు సంఘాలు ఈ చర్యను తప్పుబడుతున్నాయి. అసమ్మతిని అణచివేసేందుకే ఈ చర్యలు ఉద్దేశించబడాయని విమర్శిస్తున్నారు. తప్పుడు లేదా బూటకపు సమాచారమని నమ్మడానికి కారణం వున్నా లేదా భయాందోళనలు, అశాంతి సృష్టించే కారణంతో ఇలాంటి సమాచారాన్ని వ్యాప్తి చేస్తున్నారని భావించిన పక్షంలో అటువంటి సమాచారాన్ని ఉద్దేశ్యపూర్వకంగా వ్యాప్తి చేసే వారిని ఈ చట్టం లక్ష్యంగా చేసుకుంటుంది. గత వారం ఈ చట్టాన్ని నేషనల్ అసెంబ్లీ ఆమోదించగా మంగళవారం సెనెట్ ఆమోద ముద్ర వేసింది. కాగా గ్యాలరీలో కూర్చున్న జర్నలిస్టులు నిరసనగా బయటకు వాకౌట్ చేశారు. ఈ చట్టాన్ని ఆమోద ముద్ర వేసే ముందుగా విలేకర్లతో మాట్లాడతామని ప్రభుత్వం హామీ ఇచ్చిందని, కానీ ఇప్పుడు మోసం చేసిందని, వెన్నుపోటు పొడిచిందని సీనియర్ జర్నలిస్ట్, పాకిస్తాన్ జర్నలిస్టుల సమాఖ్య సభ్యుడు అసిఫ్ బషీర్ చౌదరి విమర్శించారు. తప్పుడు సమాచారంపై చట్టాన్ని తేవాలని తాము కూడా నిజాయితీగానే కోరుకున్నామన్నారు. అయితే బహిరంగ, పారదర్శక చర్చల ద్వారా అది జరగని పక్షంలో అందుబాటులో వున్న ప్రతి వేదికపైనా తాము దాన్ని సవాలు చేయాల్సి వుంటుందని చెప్పారు. ఇమ్రాన్ ఖాన్ తెహ్రీక్ ఇ ఇన్సాఫ్ పార్టీ సభ్యుడు, సెనెటర్ అయిన సయ్యద్ షిబ్లి ఫరాజ్ మాట్లాడుతూ, ఈ కొత్త చట్టం అత్యంత అప్రజాస్వామికమైనదని వ్యాఖ్యానించారు. తమకార్యకర్తలపై రాజకీయ ప్రతీకారం తీర్చుకోవడానికి ఇది ఉపయోగపడుతుందని విమర్శించారు.

యూసీసీ, వక్ఫ్ బిల్లుపై పార్లమెంట్‌దే తుది నిర్ణయం : ఒమర్ అబ్దుల్లా

జమ్ము : ఉమ్మడి పౌర స్మృతి (యూసీసీ), వక్ఫ్ (సవరణ)బిల్లుపై పార్లమెంటే తుది నిర్ణయం తీసుకుం టుందని జమ్ముకాశ్మీర్ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా తెలిపారు. బీజేపీ పాలిత రాష్ట్రం ఉత్తరాఖండ్‌లో సోమవారం నుంచి యూసీసీని అమలు చేయడం, వక్ఫ్ బిలుపై బీజేపీ నేతృత్వంలోని ఎన్‌డీఏ సభ్యు లు ప్రతిపాదించిన అన్ని సవరణలను జాయింట్ పార్లమెంటరీ కమిటీ ఆమోదించిన నేపథ్యంలో ఒమర్ అబ్దుల్లా ఈ వ్యాఖ్యలు చేశారు. 'దేశంలో అమలు చేయడం కోసం ఒక చట్టం వచ్చే వరకూ వారు చేయాలనుకున్నది చేయనివ్వండి. చివరికి పార్లమెంట్ దీనిపై నిర్ణయం తీసుకుంటుంది. వ్యక్తులు, రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలు కాదు' అని అబ్దుల్లా చెప్పారు. వక్ఫ్ బిల్లుపై పార్లమెంటరీ కమిటీ ఇంకా చర్చలు జరుపుతోందని, ప్రభుత్వం ఏ చట్టాన్ని అమలు చేయడం లేదని అన్నారు.

బ్లెండర్స్ ప్రైడ్ ఫ్యాషన్ పర్యటన షురూ

హైదరాబాద్: బ్లెండర్స్ ప్రైడ్ ఫ్యాషన్ టూర్ అత్యంత గొప్ప ఎడిషన్ 'ద వన్ అండ్ వోనీ'ని విడుదల చేసింది. ఈ ఫ్యాషన్ టూర్ 2025 ఎడిషన్ అసాధారణమైనదిగా ఉంటుంది. అంతర్జాతీయ ఫ్యాషన్, మ్యూజిక్, స్వచ్ఛమైన ఆశ్చర్యాన్ని ప్రేరేపించే వినోదంలో గొప్ప ప్రదర్శనలు తెస్తోంది. ఫ్యాషన్ డిజైన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా (ఎఫ్ సీఐ)తో మరోసారి చేతులు కలిపిన ఫ్యాషన్ టూర్ తమ అందమైన సారాంశాన్ని భారతదేశంలో అత్యంత ప్రసిద్ధి చెందిన, భారతదేశంలో అత్యంతగా కోరుకునే స్టైల్ దిగ్గజాలు కొంతమందితో కలిసి సంబరం చేస్తోంది. చండీఘర్, గౌహతి, వైజాగ్ వంటి పట్టణ నగరాలకు తమ ఆకర్షణీయమైన ప్రపంచాన్ని తీసుకువెళ్లనున్నది. ఛండీఘర్లో, జాక్విలిన్ ఫెర్నాండెజ్తో కనికా గోయల్ హాట్ ఫ్యాషన్ మెరుపులు ప్రదర్శించనున్నారు.

జేఎస్ డబ్ల్యూ ఎంజీ మోటార్ ఇండియా పెవిలియను సందర్శించిన ప్రధాని మోడీ

హైదరాబాద్: ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ జేఎస్ డబ్ల్యూ ఎంజీ మోటార్ ఇండియా పెవిలియన్ను సందర్శించారు. డ్రైవ్. ఫ్యూచర్, భారత్ మొబిలిటీ గ్లోబల్ ఎక్స్పో 2025లో, జేఎస్ డబ్ల్యూ ఎంజీ మోటార్ ఇండియా డైరెక్టర్ పార్థ్ జిందాల్, జేఎస్ డబ్ల్యూ ఎంజీ మోటార్ ఇండియా సీఈఓ ఎమెరిటస్ రాజీవ్ చాబా సగర్వంగా ఎంజీ కొత్త యుగం వాహనాలు, స్థిరమైన చలనశీలత, స్మార్ట్ అధునాతన ఆవిష్కరణలను ప్రదర్శించారు.

అవినీతి నిరసనల నేపథ్యంలో సెర్బియా ప్రధాని రాజీనామా



బెల్గ్రేడ్ : సెర్బియా ప్రధాని మిలోస్ వుసెవిక్ మంగళవారం తన పదవికి రాజీనామా చేశారు. నవంబరులో నిర్మాణంలో వున్న కాంక్రీట్ స్లాబ్ కూలిపోయి 15మంది మరణించిన ఘటనపై వారాల తరబడి కొనసాగుతున్న నిరసనల నేపథ్యంలో ఈ రాజీనామా వెలువడింది. నొవి శాడ్ నగరంలో చోటు చేసుకున్న ఈ సంఘటనతో ప్రజల్లో తీవ్ర ఆగ్రహావేశాలు పెల్లుబికాయి. పెద్ద ఎత్తున అవినీతి వ్యతిరేక నిరసనలు చోటు చేసుకున్నాయి. అధ్యక్షుడు అలెగ్జాండర్ వుసిక్ నియంత పాలన పట్ల ప్రజల్లో అసమ్మతి, అసంతృప్తిలు మరింత పెరిగాయి. సెర్బియాలో ప్రజాస్వామిక స్వేచ్ఛను అణగదొక్కుతున్నారనే ఆరోపణలు వచ్చాయి. సెర్బియాలో ఉద్రిక్తతలు తగ్గించడమే తన రాజీనామా ఉద్దేశమని వుసెవిక్ పత్రికా సమావేశంలో ప్రకటించారు. ఉద్రిక్తతలు, ఆగ్రహావేశాలను తగ్గించుకుని, తిరిగి చర్చలకు రావాలన్నదే తన విజ్ఞప్తి అని ఆయన వ్యాఖ్యానించారు. కాగా ప్రధాని రాజీనామాతో పార్లమెంటరీ ఎన్నికలు త్వరగా జరిగే అవకాశాలు కనిపిస్తున్నాయి. సెర్బియా పార్లమెంట్ ఈ రాజీనామాను ఆమోదించాల్సి వుంది. 30రోజుల్లోగా కొత్త ప్రభుత్వాన్ని ఎంపిక చేయాల్సి వుంది లేదా మధ్యంతర ఎన్నిలకు పిలుపివ్వాల్సి వుంటుంది. రాజధాని బెల్గ్రేడ్‌లో సోమవారం వేలాదిమంది యూనివర్శిటీ విద్యార్థులు 24గంటల పాటు రహదారుల దిగ్బంధనం నిర్వహించారు. స్లాబ్ కూలిన ఘటనకు జవాబుదారీ వహించాలని వారు డిమాండ్ చేస్తున్నారు. ప్రభుత్వంలో విశృంఖలంగా అవినీతి పెచ్చరిల్లడం వల్లనే ఈ ఘటన చోటు చేసుకుందని విమర్శకులు పేర్కొంటున్నారు. నవంబరులో స్లాబ్ కూలిపోయిన ఘటన జరిగినప్పటి నుండి అదే సమయానికి ప్రతి రోజూ 15నిముషాల పాటు విద్యార్థులు దేశవ్యాప్తంగా దిగ్బంధన పాటిస్తున్నారు.

యే కాన్ హై ప్రచారాన్ని ప్రారంభించిన మోతీలాల్ ఓస్వాల్ ఫైనాన్షియల్

హైదరాబాద్: భారతదేశం విశ్వసనీయ ఆర్థిక సేవల బ్రాండ్లలో ఒకటిగా, మోతీలాల్ ఓస్వాల్ గ్రూప్ చాలా కాలంగా దాని ఖ్యాతిని ఉపయోగించుకోవాలని చూస్తున్న స్కామర్లకు లక్ష్యంగా ఉంది. చురుకైన చర్యలు, మోసపూరిత కార్యకలాపాలను ఎదుర్కోవడానికి అవిశ్రాంతంగా పనిచేస్తున్న రెండు ప్రత్యేక ఏజెన్సీల విస్తరణ ద్వారా, గ్రూప్ 15,000 కంటే ఎక్కువ నకిలీ పోస్టు, వీడియోలు, యాప్లను విజయవంతంగా తొలగించింది. అయినప్పటికీ ముప్పు కొనసాగుతోంది. యే కాన్ హై ప్రచారంలో మూడు చలనచిత్రాలు ఉన్నాయి. ఇందులో స్కామర్లు గ్రూప్ ఛైర్మన్ రామియో అగర్వాల్తో సహామోతీలాల్ ఓస్వాల్ ఉద్యోగులను మోసగించే నిజ జీవిత దృశ్యాలను వర్ణించారు. ఈ నాటకీయ కథనాలు సాధారణ మోసపూరిత వ్యూహాలను వెలుగులోకి తెస్తాయి. అప్రమత్తత ప్రాముఖ్యతను బలపరుస్తాయి. ఈ సందర్భంగా ఎంఓఎఫ్ఎస్ఎల్ వద్ద గ్రూప్ చీఫ్ మార్కెటింగ్ ఆఫీసర్ సందీప్ వాలుంజ్ మాట్లాడుతూ... తాము నకిలీ/మోసం పోస్టను తొలగించడంలో గణనీయమైన పని చేస్తున్నప్పుడు భాగస్వామ్యం చేశారన్నారు. తమ ప్రయత్నాల్లో సంభావ్య బాధితులు కూడా ఎంపిక చేయబడాలని తాము భావించామన్నారు. విజువల్స్ వర్క్ పెట్టు బడిదారులకు స్కామర్ల కార్యనిర్వహణ పద్ధతిని అర్థం చేసుకోవడంలో సహాయపడుతుందన్నారు. అలాంటి ప్రయత్నాలను మరింత మెరుగ్గా ఎదుర్కోవడానికి వారిని సిద్ధం చేస్తుందన్నారు. ఈ ప్రయోజనం కోసం తాము అంతర్గతంగా రూపొందించిన సృజనాత్మక పరికరం స్టింగ్ ఆపరేషన్ అన్నారు.

యమునాలో 'విషం' ఆరోపణలు..

- ఆధారాలు చూపాలని కేజ్రీవాల్‌కు ఈసీ లేఖ



న్యూఢిల్లీ: హర్యానాలోని అధికార బీజేపీ యమునా నదిలోకి కావాలనే పారిశ్రామిక వ్యర్థాలను వదులుతోందని ఆమ్ ఆద్మీ పార్టీ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ చేసిన ఆరోపణలపై ఎన్నికల సంఘం (ఈసీ) స్పందించింది. ఈ ఆరోపణలకు సంబంధించిన ఆధారాలు చూపించాలని పేర్కొంటూ ఆప్‌కు లేఖ రాసింది. బుధవారం రాత్రి (జనవరి 29) 8 గంటల్లోపు వీటిని అందించాలని డెడ్‌లైన్ విధించింది.హర్యానా నుంచి ఢిల్లీకి ప్రవహిస్తున్న యమునా నదిలో అమోనియం స్థాయిలు ఆరు రెట్లు అధికంగా ఉన్నాయని ఢిల్లీలోని ఆప్ ప్రభుత్వం వాదిస్తోంది. వీటివల్ల నగరవాసులకు ఆరోగ్య సమస్యలు వస్తాయని, ఈ విషయాలన్నీ హర్యానా ప్రభుత్వానికి తెలిసినప్పటికీ ఉద్దేశపూర్వకంగానే పారిశ్రామిక వ్యర్థాలను డంప్ చేస్తున్నారని ఆరోపిస్తోంది. ఈ క్రమంలో నదిలో విషం కలపడం ద్వారా ప్రజలను హతమార్చాలని హర్యానా చూస్తోందని ఆప్ అధినేత కేజ్రీవాల్ఇటీవల సంచలన ఆరోపణలు చేశారు. మరోవైపు ఢిల్లీ ముఖ్యమంత్రి ఆతిశీ కూడా యమునను కలుషితం చేయడం 'జల ఉగ్రవాదం'గా పేర్కొన్నారు.యమునా వ్యర్థాల వివాదంపై హరియాణా ప్రభుత్వం నుంచి ఎన్నికల సంఘం ఇటీవల వివరణ కోరింది. అమోనియా స్థాయిలపై వాస్తవిక నివేదికను జనవరి 28లోగా అందజేయాలని ఆదేశించింది. తాజాగా ఆప్‌కు లేఖ రాసిన ఈసీ.. ఆరోపణలకు సంబంధించి ఆధారాలు అందించాలని పేర్కొంది. ఇదిలా ఉంటే, ఫిబ్రవరి 5న ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలు జరగనుండగా.. 8న ఓట్ల లెక్కింపు జరగనుంది.